


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 17 ఆగస్టు 2025 | విజయవాడ



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



☞ APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

☞ నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

☞ కరెంట్ అఫైర్స్

☞ నమూనా ప్రశ్నాపత్రాలు

☞ విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.



సంపుటి 18 | సంచిక 297


| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం నవమి రా.8.31 వరకు, కృత్తిక ఉ.6.45 వరకు వర్జ్యం రా.9.45 నుంచి 11.15 వరకు రాహుకాలం సా.4.30 నుంచి 6.00 వరకు దుర్ముహూర్తం సా.4.46 నుంచి 5.37 వరకు

## భారత్‌పై టారిఫ్‌లు.. మెత్తబడిన ట్రంప్



5 లో

- రష్యా నుంచి చమురు కొనుగోలుపై భారత్‌కు ఊరట
- భారత్ ఇప్పుడు రష్యాకు కీలక ఆయిల్ క్లయింట్ కాదన్న ట్రంప్
- సెకండరీ టారిఫ్‌లు విధించకపోవచ్చని సంకేతాలు
- అమెరికా నుంచి భారీగా చమురు, గ్యాస్ కొంటున్న భారత్

## డిజిటల్ అక్షరాస్యతలో కేరళ ఫస్ట్



6 లో

- దేశంలోనే తొలి పూర్తి స్థాయిలో విజయం అందుకున్న రాష్ట్రం
- ఇప్పటికే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా పేరు
- 21న అధికారికంగా ప్రకటించనున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్
- డిజి కేరళం- ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయి
- యూట్యూబ్, సోషల్ మీడియా వాడకం ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాంకింగ్ ఆపరేషన్స్‌పై శిక్షణ

### రాహుల్ ఆరోపణలపై

## ఈసీ రెడీ



6 లో

**ఓట్ల చోరీ, ఓటర్ల జాబితాలో నకిలీ ఓట్లు చేర్చారంటూ కాంగ్రెస్ ఎంపీ ఫైర్**

ఓట్లు చోరీ చేసిందంటూ భారత ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. అలాంటి వేళ.. భారత ఎన్నికల కమిషన్ (ఈసీఐ) స్పందించేందుకు రంగం సిద్ధం చేసుకుంటుంది. అందులోభాగంగా సోమవారం మధ్యాహ్నం 3.00 గంటలకు న్యూఢిల్లీలోని నేషనల్ మీడియా సెంటర్‌లో ప్రెస్ మీట్ పెట్టాలని ఈసీఐ నిర్ణయించింది.

### ఉద్యమాల నిప్పుకణిక

# డా.సర్ధార్ గౌతు లచ్చన్న

- లచ్చన్న వ్యక్తిత్వం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం
- రైతులకు, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు
- సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం
- సర్దార్ లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది
- లచ్చన్న జయంతి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

సమాజంలో అసమానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు.



2 లో

### న్యాయస్థానం జోక్యంతో రాజ్యాంగపరంగా

# గందరగోళం

**రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువుపై కేంద్రం స్పందన**

- సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు అందజేత
- సభలో ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి గడువు విధించొద్దు
- ఇప్పటికే గడువు నిర్దేశించిన జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం
- లోపాలుంటే రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలన్న కేంద్రం

శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది.



6 లో

## స్పిల్ వే నుండి విడుదలవుతున్న వరద జలాలు

అనూహ్యంగా పెరిగిన గోదావరి నీటిమట్టం వలన శనివారం సాయంత్రం పోలవరం నుండి 4,03,425 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### ఆర్ఎస్ఎస్‌పై

# ప్రశంసలా?

- స్వాతంత్ర్య స్ఫూర్తిని అవమానించడమే
- ఎర్రకోటలో ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంపై ప్రతిపక్షాలు ఫైర్



6 లో

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్సు ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్ఎస్సుకు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు.

### భావితరాలకు స్ఫూర్తి

# డా.గౌతు లచ్చన్న

- రాజమహేంద్రవరం వై జంక్షన్‌లో ఘనంగా ప్రజా బాంధవుడు గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు
- గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మంత్రి
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్



2 లో

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా బడుగు, బలహీన వర్గాలకు దిక్సూచిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తిదాయకమైన జీవిత చరిత్రను భావి తరాలకు తెలపాల్సిన అవసరముందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్వాతంత్ర్య సమరం, రాజకీయ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు.

### బంగాళాఖాతంలో


## మరో అల్పపీడనం



2 లో

- వాతావరణ శాఖ హెచ్చరిక
- మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచన
- పలు జిల్లాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం
- లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## అంతా ఇంతే!




కావాలంటే అప్పడాల కర్రతో కొట్టు డియర్ !

### భీతిల్లిన

# పట్టుకేంద్రం



- ధర్మవరంలో ఐఎస్ఐ ఉగ్రజాడ
- ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేదుకు పన్నాగం
- జైషె మహమ్మద్ వంటి 6 ఉగ్ర సంస్థలతో నిత్యం చాటింగ్
- కడప, రాజంపేటలో జరిగిన ఇస్తెమాతో రాయలసీమకు పాకిన ఉగ్రవాదులు ?
- నూరు మొహమ్మద్ ఇంటిలో సోదాలు

### ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు

# చర్చలే ఉత్తమ మార్గం


## అమెరికా అధ్యక్షుడు ట్రంప్



ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధినేత పుతిన్ లు అలాస్కా వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. చర్చలు సానుకూలంగా సాగినట్లు ఇరునేతలు ప్రకటించారు. ఈ క్రమంలోనే 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా పేర్కొన్నారు. కాల్పుల విరమణ నిలబడే అవకాశాలు తక్కువేనన్నారు. అదేవిధంగా జెలెన్స్కీ అమెరికా పర్యటనను ధ్రువీకరించారు.

### దేశ విభజనకు

# ఆ ముగ్గురే కారణం




**'విభజన గాయాల స్మారక దినం' గురించి పాఠం - ఎన్సీఆర్‌టి కొత్త పాఠంపై కాంగ్రెస్ విమర్శలు**

భారతదేశ విభజనను గుర్తుచేస్తూ ప్రత్యేక మాడ్యూల్ను విడుదల చేసిన ఎన్సిఆర్టి విభజనకు మహ్మద్ అలీ జిన్నా, అప్పటి వైస్రాయ్ మౌంట్బాటన్తో పాటు కాంగ్రెస్పార్టీని బాధ్యులుగా పేర్కొంది. 1940 లాహోర్ ముస్లిం లీగ్ సమావేశంలో హిందూ, ముస్లింలు భిన్న మత, సామాజిక ఆచారాలు కల్గి ఉన్నారంటూ జిన్నా రెచ్చగొట్టినట్లు మాడ్యూల్లో వివరించింది. విభజనకు జిన్నా డిమాండ్ చేయగా, కాంగ్రెస్ పార్టీ దాన్ని ఆమోదించిందని, బాటన్ అమలుచేశారని తెలిపింది.

ప్రశాంతత చిరునవ్వుతో ప్రారంభమవుతుంది.
- మదర్ థెరిస్సా.



మీ చిరునవ్వును ప్రపంచంతో పంచుకోండి. ఇది స్నేహం మరియు శాంతికి చిహ్నం.
- క్రిస్టీ బ్రింక్లీ. అమెరికన్ మోడల్, నటీ



నవ్వినప్పుడు భయం ఉంటుంది. నవ్వినప్పుడు ప్రేమ ఉంటుంది.
- మాక్సిమ్ లగేస్.
కెనడియన్ ప్రొఫెషనల్ ఐస్ హాకీ గోల్టెండర్,



# మరింత అప్రమత్తంగా ఉండాలి

● భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

● క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులు, సిబ్బందికి ఆదేశం...



తెలంగాణ బ్యూరో(ప్రతినిధి: భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటులో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం, పశు నష్టం చోటుచేసుకోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# పునరుద్ధరణ పనుల్లో వేగం పెంచాలి

● 124 ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారులు ● రూ.147.70 కోట్ల మేర వాటిల్లిన నష్టం ● భారీ వర్షాల నేపథ్యంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అప్రమత్తంగా ఉండాలి ● అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న మంత్రి సీతక్క



తెలంగాణ బ్యూరో(ప్రతినిధిః తెలంగాణలో అనేక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజల అవసరాలను గమనించి, ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశించారు. అధిక వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో పరిస్థితులను పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ డైరెక్టర్ సృజన, ఈఎన్సీలు కృపాకర్ రెడ్డి, ఎన్ అశోక్, ఇతర సంబంధిత అధికారులతో మంత్రి నిరంతరం సమీక్షిస్తున్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు, ముఖ్యంగా మంచినీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా, అధిక జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు. తాగు నీటి కలుషితం జరగకుండా, ఓవర్ హెడ్ ట్యాంకులను పరిశుభ్రంగా ఉంచడం, నీటిని డబుల్ క్లోరినేషన్ చేసి సరఫరా చేయడం వంటి చర్యలు కొనసాగించాలని సూచించారు. వర్షాల వల్ల తలెత్తే ఎమర్జెన్సీ పరిస్థితులపై తక్షణ స్పందన అవసరమని, ఏ సమస్య ఎదురైనా వెంటనే పునరుద్ధరణ పనులు ప్రారంభించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఇందుకోసం కలెక్టర్ల వద్ద ఇప్పటికే ప్రత్యేక నిధులు అందుబాటులో ఉన్నందున, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మిషన్ భగీరథ అధికారులు క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్లు, నీటి సరఫరా కేంద్రాలు, భద్రతా ప్రమాణాలను తనిఖీ చేస్తున్నారు. అదే విధంగా పంచాయతీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు గ్రామాల నుంచి రోడ్లు, కల్వర్లు దెబ్బతిన్న చోట్ల సమాచారం సేకరించి, తాత్కాలిక ప్రత్యామ్నాయ రహదారి సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇప్పటికి అందిన సమాచారం మేరకు భారీ వర్షాల వల్ల పంచాయతీ రాజ్ విభాగానికి చెందిన రహదారులకు వాటిల్లిన నష్టం పై అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తం 84.97 కిలోమీటర్ల మేర గ్రామీణ రహదారులు దెబ్బతిన్నట్లు అధికారులు మంత్రి సీతక్కకు నివేదించారు. ఇందులో 48 ప్రాంతాకల్లో ఉపరితర రోడ్లు దెబ్బతినగా...తాత్కాలిక వునరుద్ధరణ కోసం రూ. 3.32 కోట్లు, శాశ్వత వునరుద్ధరణ కోసం రూ.42.63 కోట్లు ఖర్చు కానున్నట్లు అధికారులు అంచనా వేశారు. కల్వర్టు, లోకాజ్ వేలు, క్రాస్ డ్రెయిన్ పనులు మొత్తం 77 ప్రాంతాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. వీటి కి తాత్కాలిక పనుల కోసం రూ. 1.55 కోట్లు, శాశ్వత వునరుద్ధరణ కోసం రూ. 57.60 కోట్లు వ్యయం కానుందని ఇంజనీర్లు అంచనా వేశారు. 30 ప్రాంతాల్లో గండ్లు పడగా, తాత్కాలిక వునరుద్ధరణ కోసం రూ. కోటి కి పైగా ఖర్చు అవుతాయని అధికారులు అంచనా వేస్తున్నారు. అదే శాశ్వత వునరుద్ధరణ కోసం రూ. 5.45 కోట్లు ఖర్చు అవుతాయని సమాచారం. మొత్తంగా పీఆర్ ఆర్డీ పరిధిలో మొత్తం 124 రోడ్లు దెబ్బతినగా..తాత్కాలిక వునరుద్ధరణ పనుల కోసం సుమారు రూ. 6 కోట్లు శాశ్వత వునరుద్ధరణ కోసం రూ. 141 కోట్ల వరకు ఖర్చు అవుతాయని అంచనా ఉంది. వర్షాల వల్ల దెబ్బతిన్న రోడ్లకు తాత్కాలిక, శాశ్వత అవసరాల కోసం రూ. 147.70 కోట్లు ఖర్చు అవుతాయని అధికారులు పేర్కొన్నారు. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో త్వరితగతిన వునరుద్ధరణ చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని అధికారులు స్పష్టం చేశారు. ఇక గ్రామాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. గ్రామాల్లో శిధిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి ప్రజలను అక్కడి తరలిస్తున్నారు. లోతట్టు ప్రాంత ప్రజలకు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. ఎక్కడైనా సమస్య తలెత్తినా, వెంటనే పై అధికారులకు సమాచారం అందించడంతోపాటు, వెంటనే పరిష్కారం చూపిస్తున్నారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో శాఖ ముందస్తు ఏర్పాట్ల కారణంగా ఇప్పటి వరకు ఎలాంటి ప్రధాన సమస్యలు తలెత్తకపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. భవిష్యత్తులో ఏవైనా కొత్త పరిస్థితులు తలెత్తినా ఎదుర్కొనేందుకు శాఖ పూర్తిగా సిద్ధంగా ఉందని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.

# భావితరాలకు స్ఫూర్తి గౌతు లచ్చన్న



● రాజమహేంద్రవరం వై జంక్షన్‌లో ఘనంగా ప్రజా బాంధవుడు గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు

● గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన మంత్రి ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఏపీస్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధ : ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేసి, తను నమ్మిన సిద్ధాంతం కోసం ఎక్కడా రాజీ పడకుండా బడుగు, బలహీన వర్గాలకు దిక్సూచిగా నిలిచిన సర్దార్ గౌతు లచ్చన్న స్ఫూర్తిదాయకమైన జీవిత చరిత్రను భావి తరాలకు తెలపాల్సిన అవసరముందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్వాతంత్ర్య సమరం, రాజకీయ ఉద్యమాల్లో కీలకంగా వ్యవహరించిన కీ.శే. సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలను పురస్కరించుకొని శనివారం రాజమహేంద్రవరం వై జంక్షన్ లోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి మంత్రి కందుల దుర్గేష్ ఘన నివాళులర్పించారు.తెలుగు జాతికి గర్వకారణమైన సర్దార్ గౌతు లచ్చన్న లాంటి గొప్ప వ్యక్తి జయంతిని ఏటా అధికారికంగా నిర్వహించాలని కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్నను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు.గౌతు లచ్చన్న ఆశయాలు ముందుకు తీసుకెళ్ల డానికి కృషి చేస్తున్న రాజమండ్ర గౌడ, శెట్టి బలిజ సంఘానికి అభినందనలు తెలిపారు. స్వాతంత్ర్యం ముందు, తర్వాత ప్రజలను ప్రభావితం చేసిన గొప్ప వ్యక్తి గౌతు లచ్చన్న జయంతిని జీవో నంబర్ 83 ద్వారా అధికారికంగా, రాష్ట్ర పండుగగా నిర్వహించుకునే అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ధన్య వాదాలు తెలిపారు. గౌతు లచ్చన్న పేరు వింటేనే ఉద్యమానికి నిలువెత్తు రూపంగా నిలుస్తారని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. భారతదేశ రాజకీయాల్లో సర్దార్ వల్లభాయ్ పటేల్ తర్వాత సర్దార్ బిరుదు పొందిన మహనీయులు గౌతు లచ్చన్న అని గుర్తుచేశారు.సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో 7 పర్యాయాలు ఎమ్మెల్యేగా, ఒక సారి ఎంపీగా నెగ్గారని, మంత్రిగా కూడా చేశారని వివరి ంచారు. ప్రజల తరవున పోరాడిన ఘటనలు కోకొల్లలు అని వెల్లడించారు. కల్లుగీత కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు. 96 సంవత్సరాల తన జీవిత కాలంలో రాష్ట్ర ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశారని నాడు పలాసలో ఒక్కడే అఖిల భారత కిసాన్ సభను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచారన్నారు. మెట్రిక్యులేషన్ చదువుతున్న సమయంలో మహాత్మా గాంధీజీ పిలుపుమేరకు ఉద్యమంలోకి అడుగుపెట్టారని, అనేక పర్యాయాలు ప్రజల కోసం జైలుకు వెళ్లారని, అలాంటి ఎందరో గొప్ప వ్యక్తుల త్యాగనిరతి వల్లే నేడు మనం స్వేచ్ఛావాయువులు పీల్చుకుంటున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. గౌతు లచ్చన్నను సముచితంగా గౌరవించుకునేలా సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయంతో రాబోయే రోజుల్లో జయంతి వేడుకలు మరింత అద్భుతంగా నిర్వహించుకుంటామని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. దేశ, రాష్ట్ర ప్రజలకు మార్గదర్శకుడైన లచ్చన్న లాంటి నాయకుడి గొప్పతనాన్ని తెలియజేసే అవకాశాన్ని పొందుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా జోహార్ గౌతు లచ్చన్న అని మంత్రి కందుల దుర్గేష్ నినదించారు.

# ఉద్యమాల నిప్పుకణిక డా.సర్ధార్ గౌతు లచ్చన్న



● లచ్చన్న వ్యక్తిత్వం యావత్ జాతికి స్ఫూర్తిదాయకం ● రైతులకు, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు ● సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం ● సర్దార్ లచ్చన్న జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది ● లచ్చన్న జయంతి వేడుకలో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సమాజంలో అసమానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలురోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, మత్స్యశాఖల మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరావు అచ్చెన్నాయుడు హజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే వునాది. సాదాసీదా కుటుంబంలో వుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన సర్ధార్ అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు.

**లచ్చన్న సేవలు యావత్ జాతికి స్ఫూర్తిదాయకం**

ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న, యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభావంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు.

**రైతు హక్కుల కోసం నిరంతర పోరాటం**

రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు. స్వాతంత్ర్యం వచ్చాక లచ్చన్న లక్ష్యం పేదల సంక్షేమం. రైతులు, కూలీలు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలు వీరందరికీ న్యాయం చేయడమే ఆయన జీవన ధ్యేయం. పదవుల కోసం ఆయన పోరాడలేదు, ప్రజల కోసం పోరాడారు. అసెంబ్లీలో, పార్లమెంటులో ఎన్ని సార్లు ఎన్నికైనప్పటికీ, ఆయన గళమెత్తింది ఎప్పుడూ బలహీన వర్గాల కోసం మాత్రమే. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన దృఢ సంకల్ప పోరాటానికి, ఆయనకు 'సర్దార్' బిరుదు లభించింది. జెంటిల్మెన్ అగ్రిమెంట్ సమయంలో తెలంగాణ ప్రాంతానికి హామీలు ఇవ్వడంలో ఆయన చూపిన కట్టుబాటు ఆయన దూరదృష్టిని తెలియజేస్తుంది. పదవులు కోల్పోయే పరిస్థితి వచ్చినా ఆయన వెనక్కి తగ్గలేదు. ఇది నిజమైన నాయకత్వానికి ఉదాహరణ. ఆయన జీవితం ఒక ప్రజాసేవా గాథ. తోటపల్లి జలాశయానికి ఆయన పేరు పెట్టడం చిన్న విషయం కాదు, ఆయన చేసిన కృషి ఎంత గొప్పదో రాష్ట్రం గుర్తించిన చిహ్నం.

**ఎన్జీ రంగా శిష్యుడుగా రాజకీయాల్లో కీలక పాత్రను పోషించారు**

ప్రజాస్వామ్యం అంటే ప్రజలే కేంద్రబిందువు అని ఆయన ఎప్పటికీ నమ్మారు. అధికారంలో ఉన్నా, లేకపోయినా, ఆయన జీవితం అంతా ప్రజల కోసం అంకితం అయింది. సుదీర్ఘ కాలం శాసనసభ్యులుగా పనిచేసి ప్రజల కష్టాలను తీర్చారని అన్నారు. 1978లోనే చట్టసభలో ప్రతిపక్ష నేతగా ఉన్నారని, పిఏసి ఛైర్మన్గా, మంత్రిగా, ప్రజా నాయకుడిగా విశేష సేవలను అందించారని తెలిపారు. ఆయన తరం నాయకులు ఎన్ని కష్టాలు పడినా ప్రజల కోసం వెనక్కి తగ్గలేదు. అందుకే ఆయన పేరు రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ప్రజల కోసం పదవులు కాకుండా, ప్రజల కోసం త్యాగం చేయడం ఎలా ఉండాలో గౌతు లచ్చన్న గారు చూపించారు. ఎన్జీ రంగా గారి కోసం పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేసి అదే స్థానంలో ఎన్జీ రంగా ను గెలిపించుకొని గురుభక్తిని చాటుకున్నాడని కొనియాడారు. ఆయన త్యాగస్ఫూర్తి, సేవాసంకల్పం, ప్రజానుకూల ఆలోచనలు మనందరికీ చిరస్మరణీయాలు. తన జీవితాంతం, ఆయన దేశానికి అంకితభావంతో సేవ చేశారని, యువతకు ప్రేరణగా నిలిచారని అటల్ బీహారి వాజ్పేయి కూడా పేర్కొన్నారని తెలిపారు. ప్రకాశం పంతులు, బెజవాడ గొపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులుతో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణభూతుడయ్యాడు.

**బీసీల అభివృద్ధికి తెలుగుదేశం కట్టుబడి ఉంది**

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ వస్తోంది. ముఖ్యంగా బీసీ వర్గాల అభ్యున్నతికి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వారిని రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బలోపేతం చేసే దిశగా కట్టుబడి ఉంది.

## విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి గ్రీన్ సిగ్నల్!

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల భర్తీకి సీఎం చంద్రబాబు నాయుడు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఏటా భర్తీ చేయడానికి ఇటీవల సీఎం ఆమోదం తెలిపారు. 1,711 జూనియర్ లైన్‌మెన్, 800 ఏఈఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఏపీఎస్పీడీసీఎల్‌లో 2,850, ఏపీసీపీడీసీఎల్‌లో 1,708, ఏపీఈపీడీసీఎల్‌లో 2,584.. మొత్తంగా వివిధ కేడర్లలో 7,142 పోస్టులు ఖాళీగా ఉండగా ఒకేసారి కాకుండా ఏటా క్రమం తప్పకుండా భర్తీ చేస్తే సంస్థలపై ఆర్థిక భారం పడదని అధికారులు సీఎం చంద్రబాబుకు వివరించారు. చివరిసారి 2018లో విద్యుత్ పంపిణీ సంస్థల్లో ఖాళీల భర్తీ జరిగింది. అయితే ఇప్పుడు సాధ్యమైనంత త్వరగా 2,511 ఉద్యోగాలు భర్తీ చేయాలని అధికారులు నిర్ణయించారు. త్వరలోనే పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ రానుంది. పోస్టులన్నింటినీ ఒకే విడతలో కాకుండా ఏడాదికోసారి భర్తీ చేయడం వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలపై ఆర్థిక భారం పడబోదని మంత్రి గొట్టిపాటి రవికుమార్, సీఎస్ విజయానంద్ వివరించారు. వారి అభిప్రాయంతో సీఎం చంద్రబాబు ఏకీభవించారు. ముందస్తుగా ఏఈఈ, జేఎల్ఎం పోస్టులను అవసరమైన మేరకు భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

## భీతిల్లిన పట్టుకేంద్రం



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ : ఒకప్పుడు ఫ్యాక్షన్ కు ప్రతిరూపమైన ధర్మవరం గత కొన్నేళ్లుగా వాటికి దూరంగా శాంతియుత ప్రశాంతమైన జీవితాన్ని గడుపుతున్నారు. ఒక్కసారిగా ధర్మవరంలో ఉగ్రజాడ బయటపడడంతో సత్య సాయి జిల్లా నే కాదు రాష్ట్రవ్యాప్తంగా ఉలిక్కి పడే పరిస్థితి ఏర్పడింది. శ్రీ సత్యసాయిజిల్లా ధర్మవరం పట్టణం లోనికోటకు చెందిన నూర్ మహమ్మద్ ను పోలీసులు మంగళవారం అదువులోకి తీసుకోవడంతో తీవ్ర సంచలనంగా మారింది. అయితే ఐదు రోజులు ముందుగానే అదువులోకి తీసుకున్నప్పటికీ నేటికీ బయటకు తెలియకపోవడం విశేషం. ఉగ్రవాదిని ప్రేరేపితం చేయడంలో భాగంగా ఐ ఎస్ ఐ ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపినట్లు పోలీసుల విచారణలో తేలింది. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న ఆందోళన దేశవ్యాప్తంగా నెలకొంది. పట్టణంలోని కాయగూరల మార్కెట్ సమీపంలో ఉన్న సల్మాన్ హోటల్లో వంట మనిషిగా పనిచేస్తూ ఐ ఎస్ ఐ తీవ్రవాద సంస్థలతో నిత్యం చాటింగ్ చేస్తూ ముస్లిం యువతను ఉగ్రవాదం వైపు మళ్లించేందుకు తమ వంతు పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వీటితోపాటు ఉగ్రవాద సంస్థలతో కలిపి దాడులకు ప్రణాళికలు సిద్ధం చేశారన్న వాటిపై కూడా పోలీసులు తమదైన శైలిలో కూపీ లాగుతున్నట్లు సమాచారం. దీంతో శనివారం వేకువ జామునే అదువులోకి తీసుకున్న నూర్మహమ్మద్ తో ఆయన స్వగృహానికి చేరుకున్న పోలీస్ యంత్రాంగం ఇంటిలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల సందర్భంగా సాటిలైట్ సెల్ ఫోన్ పలుసిమ్ లతో పాటు పలు కీలక ఆధారాలు లభ్యమైనట్లు విశ్వసనీయ సమాచారం. నూర్ మహమ్మద్ వివాహేతర సంబంధాన్ని కొనసాగిస్తున్న తాడిపత్రి కి చెందిన ఓ మహిళను అదువులోకి తీసుకొని వచ్చారిస్తే మరిన్ని ఆధారాలు లభించే అవకాశం ఉందని పోలీసు వర్గాలు పేర్కొంటున్నట్లు సమాచారం.

**పలు ఉగ్రవాద సంస్థలతో నిత్యం చాటింగ్....**

జైషే మహమ్మద్ వంటి ఐదు నుంచి ఆరు ఉగ్రవాద సంస్థలతో అదువులో ఉన్న నూర్ మహమ్మద్ నిత్యం చాటింగ్ ల ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ప్రధానంగా ముస్లిం యువతను ఉగ్రవాద సంస్థల వైపు ప్రేరేపించే విధంగా పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే పలు ముస్లిం యువతను ఉగ్రవాద సంస్థలపై ఆకర్షించేలా చేయడంలో కీలక పాత్ర పోషించినట్లు సమాచారం. ఉగ్రవాద సంస్థలతో ఆర్థిక కార్యకలాపాలు పోషిస్తున్నట్లు ప్రస్తుత పరిస్థితులన బట్టి చూస్తే అవుననే సమాధానం స్థానికుల ద్వారా తెలుస్తోంది. గతంలో కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉన్న నూర్ మహమ్మద్ ఇంటి నిర్మాణాన్ని చూస్తే అనుమానం కలుగక మానదు.

**భార్యతో నిత్యం తగవులు....**


ఉగ్రవాద సంస్థలతో చేతులు కలిపిన నూర్ మహమ్మద్ భార్యాబిడ్డలతో నిత్యం ఘర్షణ పడేవాడని కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు. నూర్ మహమ్మద్ కు భార్య సుమీయా, నలుగురు కుమారులు ఉన్నారు. హోటల్లో పనిచేస్తున్నప్పటికీ సెల్ ఫోన్ లో మాట్లాడుతూనే విధులు నిర్వహించే వారిని తెలిసింది. గత మూడేళ్లుగా భార్యతో నిత్యం ఘర్షణ పడటం తీవ్రంగా కొట్టడంతో ఇటీవల ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆయనలో మార్పు రాకపోవడంతో భర్తను వదిలేసి అక్కడే సమీపంలో పిల్లలతో కలిసి ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. నిత్యం ఫోన్లో మాట్లాడుతుంటే అక్రమ సంబంధం కొనసాగిస్తున్న తాడిపత్రి కి చెందిన మహిళకే అనుకున్నాము. నేరుగా ఆమెకే ఫోన్ చేసి మందలిస్తే దాడి చేస్తానని నీ భర్తను నీ దగ్గరకు రాకుండా చేస్తానని తననే దుర్భాసలాడడంతో ఆమె భర్తకు కూడా ఫిర్యాదు చేయగా ఆయన కూడా పట్టించుకోలేదని భార్య సుమియా మీడియా ముందు వాపోయింది. అయితే ఉగ్రవాదులతో సంబంధాలు కొనసాగిస్తున్నారని విషయం తనకు తెలియదని ఆమె పేర్కొన్నారు. రాత్ర 12 గంటలకు వస్తే ఉదయం 5 గంటలకు లేచి బయటకు వెళ్లిపోతారని ఆ సమయంలో ఏం చేస్తారో తనకేం తెలియదంటూ భార్య సుమియా పేర్కొన్నారు.

## స్పిల్ వే నుండి విడుదలవుతున్న వరద



ఏలూరు, సూర్య బ్యూరో : అనూహ్యంగా పెరిగిన గోదావరి నీటిమట్టం వలన శనివారం సాయంత్రం పోలవరం నుండి 4,03,425 క్యూసెక్కులు దిగువకు విడుదల చేశారు. భద్రాచలం వద్ద 29.40 అడుగులకు చేరుకున్న నీటిమట్టం అల్పపీడన ప్రభావంతో రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరుగుతూ వస్తుంది. శనివారం నాటికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 29.40 అడుగులకు చేరుకుంది. వర్షాల ప్రభావంతో గోదావరి ఉపనదులు కడెం మంజీర హరిద్ర ఇంద్రావతి మానేరు ప్రాణహిత కిన్నెరసాని శబరి సీలేరు నదుల నుండి మార్గమధ్యంలో కొం డవాగుల నుండి గోదావరిలోకి వస్తున్న జలాలతో గోదావరి నీటిమట్టం గత రెండు రోజులుగా క్రమక్రమంగా పెరుగుతుంది. పోలవరం ప్రాజెక్టులోకి వస్తున్న 4,03,425 క్యూసెక్కుల వరద జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్వే ఎగువన 29.500మీటర్లు దిగువన 20.120 మీటర్లు నమోదయినట్లు ఇఇ శ్రీనివాసరావు తెలిపారు. ధవళేశ్వరం వద్ద 13.99 మీటర్లు నీటిమట్టం నమోదయినట్లు ఇఇ వై కాశీ విశ్వేశ్వరరావు తెలిపారు.

## బంగాళాఖాతంలో మరో అల్పపీడనం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : దక్షిణ ఛత్తీస్‌గఢ్,దాని పరిసర ప్రాంతాలలో అల్పపీడనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ శనివారంతెలిపారు. అలాగే సోమవారం నాటికి వాయువ్య బంగాళాఖాతం, దానిని ఆనుకుని ఉన్న పశ్చిమమధ్య బంగాళాఖాతంలో మరోక అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావం వల్ల రానున్న మూడు రోజులపాటు కోస్తాలో చెదురుమదురుగా భారీ నుంచి అతిభారీ వర్షాలు, రాయలసీమలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈదురుగాలులు వీచే అవకాశం ఉందన్నారు. వచ్చే మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్ళరాదని ఆయన సూచించారు. భారీవర్షాల నేపథ్యంలో ప్రజలు చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు,హోర్డింగ్స్ వద్ద ఉండరాదని హెచ్చరించారు. అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టిపరిస్థితుల్లోను పొంగిపొర్లే వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదన్నారు. ఇప్పటికే వర్ష ప్రభావిత జిల్లాల అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు ప్రఖర్ జైన్ వెల్లడించారు.



ఇబ్బందులలో నవ్వగల వారిని నేను ప్రేమిస్తాను

- లియోనార్డో డా విన్సీ.



ఈ రోజు కోసం, కొంచెం నవ్వండి

- జేమ్స్ ఎ. మర్ఫీ



మీరు పెద్ద చిరునవ్వు ధరిస్తే ప్రజలు పాత దుస్తులను చాలా అరుదుగా గమనిస్తారు

- మిల్టన్ సి. లీ

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనకపోవడం

## జగన్ అహంకారానికి నిదర్శనం : ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సూపర్ సిక్స్ లోని హామీలు అద్భుతంగా అమలౌతున్నాయి. ఆగస్టు 15వ తేది నుండి స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఆగస్టు 15 రోజున చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేష్ గార్లు బస్సులో ప్రయాణించి ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దీంతో మహిళలోకం హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తోంది. ఎక్కడ చూసినా జనం జేజేలు పలుకుతున్నారు. చంద్రబాబు గారితో సెల్ఫీలు దిగి తమ ఆనందాన్ని పంచుకుంటున్నారు. ఇది జీవితంలో మరచిపోలేని రోజని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. మంగళగిరిలోని టీడీపీ ఆఫీసులో ఆయన మాట్లాడారు. మహిళలు, రైతులు ప్రతి ఒక్కరికి ఈ ప్రభుత్వం అందుబాటులో ఉండి వారికి తోడ్పాటునందిస్తోంది. రాష్ట్రాభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం. గతంలో మేని ఫెస్టోలో ప్రకటించినట్టుగానే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. గతంలో చెప్పినదానికి కట్టుబడి అమలు చేశాం. ఆగస్టు 15వ తేదిన ప్రతి గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. చంద్ర బాబు ఇచ్చిన ప్రకారం ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం అమలు చేశారు. దీంతో మహిళల ఆనందానికి అవధులు లేవు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి ముఖ్యమంత్రి మహిళలకు ఈ సదుపాయం కల్పించారు. చంద్రబాబు విజనరి లీడర్, మంచి అనుభవం కలిగిన రాజకీయ నాయకుడు, రాష్ట్రాభివృద్ధికి పూర్తి సహాయ సహకరాలు అందించే వ్యక్తి. కూటమి ప్రభుత్వం అద్భుతమైన పరిపాలన సాగిస్తోంది.కడప 'మా అడ్డా' అని చెప్పుకునే జగన్ కు ఎదురు దెబ్బ తిగిలింది. పులివెందుల వారి జాగీరనుకున్నారు.. జడ్పీటీసీ ఎన్నికల్లో పులివెందుల ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పారు. పులివెందుల ప్రజానీకం వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కకుండా చేశారు. కడప జిల్లా పులివెందుల ఎన్నికలు మ్యాండెడ్ గా నిలుస్తాయి. దేశంలోని ప్రతి ఒక్కరు జెండా పండుగ అద్భుతంగా చేసుకుంటారు. అనారోగ్యంతో ఉన్నవారు సైతం మనసులోనైనా జెండాకు సెల్యూట్ చేస్తారు. ఎంతటి పనుల్లో ఉన్నా ఆగస్టు 15 నాడు ఎవరైనా సరే సమయం కేటాయించుకొని జెండా పండుగ చేసుకుంటారు. ఇలా దేశ భక్తిని చాటుకుంటారు. జగన్ ఆగస్టు 15వ తేదిన జండాను ఆవిష్కరించలేదు. జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా బారతీయులను అవమానపరిచారు. జగన్ కు ప్రజలపట్ల ఏమాత్రం గౌరవం లేదు, దేశం పట్ల భక్తి భావాలు లేవు. ఆయనకు ఎప్పుడు చూసినా స్వార్థం, కుట్రలు-కుతంత్రాలు, విధ్వంసకాండ మాత్రమే కావాలి. కల్మశ రాజకీయాలు కావాలి. భారత దేశాన్ని పాకిస్తాన్ లా చూసే వ్యక్తి జగన్ అందరూ ఆగస్టు 15న యాక్టివిటీస్ చేసుకుంటే.. ఆయన మాత్రం బయటికే రాలేదు.అంతేకాక.. కేంద్రం, రాష్ట్రం నిరసన తెలుపుతూ భారత్ బంద్ లాంటివి నిర్వహిస్తే పాలివెందులలో మాత్రం భారత్ బంద్ కనపడదు. ఇన్నాళ్లూ ఇలా రాజ్యమేలుతూ వచ్చారు. దేశ సమైక్యత, సాధికారతను జగన్ మరిచారు. దేశం పట్ల చూపాల్సిన గౌరవాన్ని విస్మరించారు. రాష్ట్ర బాగోగులు ఆలోచించకుండా.. రాష్ట్రం గురించి పట్టించుకోకుండా ఫుల్ గా బెంగళూరు లోను, పార్ట్ టైమ్ గా తాడేపల్లి లోను ఏ పబ్జీనో ఆడుతూ కాలం గడపడమే ఆయన పని. రాష్ట్రంలో ఏ విధంగా విధ్వంసం సృష్టించాలా అని ఆలోచిస్తుంటాడు. జగన్ ఆగస్టు 15న జెండా వందనం చేయకుండా జాతీయదినాన్ని అవమానపరచారని ప్రజాస్వామ్య వాదులు చర్చించుకుంటున్నారు. జగన్ కు జెండా వందనం చేయడానికి పది నిమిషాల సమయం దొరకలేదా? అని విమర్శిస్తున్నారు. జగన్ కు జెండా వందనం చేసే ఆలోచన లేకపోవడం బాధాకరం. దేశ భక్తి పట్ల ఆయన నిజస్వరూపాన్ని బయట పెట్టుకున్నారు. శాశ్వతంగా సీఎంగా ఉండాలంటే ఏం చేయాలి అన్నదే జగన్ ఆలోచన. ఎప్పుడూ ప్రజలను ఇబ్బంది పెడుతుండాలనేదే ఆయన ఉద్దేశం. జగన్ అసెంబ్లీకి పోడు అతనికి గుణపాఠం చెప్పాలనే పులివెందుల ప్రజలు కసితోటి గుణపాఠం చెప్పారు. స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొన్నామని, తమకు స్వేచ్ఛ వచ్చిందని పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా చెబుతున్నారు. చంద్రబాబును అవమానపరిచారనేది కూడా పులివెందుల ప్రజల్లో ఉంది. అందుకే తిగిన శాస్తి చేశారు. డిపాజిట్ కూడా రాకుండా చేశారంటే జగన్ ఒకసారి ఆలోచించాలి. జగన్ తప్పుల మీద తప్పులు చేస్తున్నాడు. చంద్రబాబు విషయంలో అనేక దుర్భాషలాడాడు. ప్రజల్ని ఇబ్బందులు పెట్టారు. జగన్ అండ్ టీం వారి విధానాలను మార్చుకోవాలి. ఎక్కడో నార్త్ ఇండియాలో జరిగిన ఎన్నికలకు సంబంధించిన ఒక పోస్ట్ పెట్టి పోలీసు యంత్రాంగాన్ని అవమానపరిచారు. నిస్వార్థంగా పనిచేస్తున్న పోలీసు యంత్రాంగాన్ని, పోలీసు ఆఫీసర్లను ఇబ్బంది కలిగించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే దాన్ని వక్రీకరించి ప్రెస్ మీట్ లో మాట్లాడారు. ప్రజలు అద్భుతమైన తీర్పునిస్తే దాన్ని స్వాగతించలేదు. ప్రజల్ని మభ్యపెట్టడమే జగన్ పని. వైసీపీ నాయకులంతా కలిసి వైసీపీ అధినాయకుడికి జ్ఞానోదయం కలిగించాలి. జగన్ మానసిక స్థితి సరిగా లేదు. ఏదైనా మానసిక వైద్యుల వద్దకు తీసుకెళ్లి చూపించాలి. ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి రాష్ట్రం, దేశం పట్ల ఏ విధంగా ఉండాలో వైసీపీ మూకలు జగన్ కు తెలియజేయాలి. చంద్రబాబునాయుడును ప్రజలు గౌరవిస్తున్నారు. చంద్రబాబు చేస్తున్న మంచి పనులను చూసి మంచి మనసుతో ఆశీర్వదిస్తున్నారు. మమ్మల్ని, ప్రజానీకాన్ని మంచి దారిలో నడిపిస్తున్నాడు. రాజశేఖర్ రెడ్డి బిడ్డ అనో, తలపై ముద్దులు పెడుతున్నాడనో జగన్ కు 5 సంవత్సరాలు అవకాశమిస్తే ప్రజలకు న్యాయం చేయలేదు. న్యాయం చేయలేదనే పశ్చాత్తపం కూడా జగన్ లో లేదు. పులివెందుల ప్రజలు ప్రస్తుతం టీడీపీకి మద్దతిచ్చినట్లుగానే భవిష్యత్తులో కూడా మద్దతివ్వాలి. ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, ఇతర మంత్రులను కలిశాం. దేశ విదేశాల్లో ఉన్నవారు కూడా ఎన్డీయే, కూటమి ప్రభుత్వం పట్ల నమ్మకం, విశ్వాసం ప్రదర్శిస్తున్నారు. పారిశ్రామికవేత్తలను మీరు రావద్దు, మేం భవిష్యత్తులో వస్తున్నామని వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారు. ఇలా కుట్రలు, కుతంత్రాలకు తెరలేపారు. ఈ రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడులు వస్తే ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. జగన్ లో పాశ్చాత్తాపం కలగాలి. జ్ఞానోదయం కలగాలని ఎంపీ అప్పలనాయుడు తెలిపారు.

## ధర్మానికి అండగా నిలిచింది శ్రీకృష్ణుడు

- తెదేపా కేంద్ర కార్యాలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు
- పాల్గొన్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని గోపాలకృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, శ్రీకృష్ణుడు ధర్మానికి అండగా నిలిచి సమాజానికి న్యాయం చేశాడు. శ్రీకృష్ణుడి గీతా సూత్రాలు యుగయుగాలపాటు మనకు మార్గదర్శకాలుగా నిలుస్తాయి. తెలుగుదేశం పార్టీ కూడా అదే మార్గాన్ని అనుసరిస్తోందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయకత్వంలో సుపారిపాలన అందిస్తున్నామని, 40 రోజుల్లో సుపారిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా కోట్లాది ప్రజల ఇళ్లను సందర్శించి వారి అభిప్రాయాలను సేకరించామని పేర్కొన్నారు. ప్రజల్లో చంద్రబాబు గారి పాలనపై అపార విశ్వాసం నెలకొందని ఆయన వివరించారు. సూపర్ సిక్స్ హామీలలో 90% అమలు చేయడం ద్వారా ప్రభుత్వ నిబద్ధతను చూపించామన్నారు. ముఖ్యంగా మహిళల కోసం ప్రారంభించిన స్త్రీశక్తి ఉచిత బస్సు సేవ లక్షలాది కుటుంబాలకు ఊరటనిస్తోందని, ఇది మహిళల గౌరవానికి, భద్రతకు ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని పల్లా స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో అణచివేత, అరాచకాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు రాష్ట్రంలో స్వేచ్ఛా వాతావరణం నెలకొని, సంక్షేమం-అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అశోక్ బాబు, నేతలు పరుచూరి కృష్ణ, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. చిన్నారులకు మిఠాయిలు, పుస్తకాలు పంపిణీ చేశారు.

**IN THE COURT OF THE PRINCIPAL JUDGE, FAMILY COURT AT DUMKA JHARKHAND**
**ORIGINAL MAINTENANCE CASE NO. - 22/2025**
**PRATIBHA KUMARI...PETITIONER**
**VRS**
**VIVEK PAWAN AGARWAL ...RESPONDENT**
**SUMMONS/NOTICE FOR SERVICE BY ADVERTISEMENT IN A NEWSPAPER**

TO,
Vivek Pawan Agarwal S/o Pawan Agarwal, Assistant (In Union Bank, Auto Nagar Branch) Permanent Address Door no. 04-219, Post office Road FF-5, 1st Sai Krishna Residency, Gollapudi, Vijayawada (Rural), Krishna District, Andhra Pradesh 521225.
Whereas Pratibha Kumari W/o Vivek Pawan Agarwal D/o Mahendra Kumar Ghiria of village Nonihat, P.O. - Nonihat, Police Station Hansdiha, District Dumka Jharkhand 814145 has giled an application against you for grant of maintenance as provided under section 144 BNSS in which notice through registered post dated 19.06.2025 and..... already been issued but you failed to appear before court. By this notice, you are hereby again summoned to appear in this court in person or by a Pleader on the 10 day of September 2025 at 10:30 o' clock, to answer the same, failing which the application for maintenance will be heard and disposed of ex parte. Given under my hand and the seal of the Court, this 07 day of August 2025.
**Principal Judge, Family Court Dumka, Jharkhand**

# AU SMALL FINANCE BANK LIMITED (A Scheduled Commercial Bank)

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

**నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)**

**అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి**

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 23660000470323, మంతెన రాజేష్ కుమార్ ఆకివీడు, మంతెన పద్మకుమారి | 15-మే-24 Rs. 9,05,587/- 02-మే-24 నాటికి తొమ్మిది లక్షల ఐదు వేల ఐదు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** డో.నం.2-50లోని R.S.No.124/2లోని Ac.0-10 సెంట్లు అంటే చ.గజాలు 484, నాగేంద్రపురం గ్రామం H/o. లోసరిగూట్లపాడు, తోకతిప్ప గ్రామపంచాయతీ పరిధి H/o. లోసరిగూట్లపాడు, భీమవరం సబ్-డివిజన్, భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా.-534239 కింది హద్దులు మరియు కొలతలలోపు Ac.- 0-10 సెంట్లు అంటే, చ.గజాలు 484 R.S>లో సైట్ యొక్క 484 చదరపు గజాలు: సైట్ నం.124/2 పశ్చిమగోదావరి జిల్లా: సైట్ నం.124/2 సౌండ్: తూర్పు, సామాలా బొమ్మిడి రామమూర్తి స్థలం, ఉత్తరం: బొమ్మిడి రామమూర్తి స్థలం, దక్షిణం: పుంత | | |
| (Loan A/C No.) 22660000357669, బాలె పవన్, గోగులమంద అజిత | 21-ఆగస్టు-24 Rs. 7,22,946/- 13-ఆగస్టు-24 నాటికి ఏడు లక్షల ఇరవై రెండు వేల తొమ్మిదివందల నలభై ఆరు రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 177.33 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆస్తి, అంటే చదరపు మీటర్లు 148.27 విస్తీర్ణంలో ఉన్న స్థలం మరియు ఆర్‌సిసి భవనం, చదరపు మీటర్లు 302.99 నుండి ఉత్తరం వైపున ఉన్న D.No-1-45, కల్లా గ్రామ పంచాయతీ ప్రాంతం, అకివీడు స్రో, అకివీడు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు: ఎడా సుందర్‌రావు గోడ మరియు భవనం, 42'00", పశ్చిమం: పంచాయతీ సిమెంట్ రోడ్డు, 42'00", ఉత్తరం: పంచాయతీ సిమెంట్ రోడ్డు, 42'00", దక్షిణం: బాలే పృధ్వీ స్థలం, 38'00". | | |
| (Loan A/C No.) 23660000594080, బద్ద ప్రభాకర రావు, బద్ద సావిత్రమ్మ | 24-సెప్టెంబర్-24 Rs. 9,91,729/- 13-సెప్టెంబర్-24 నాటికి తొమ్మిది లక్షల తొంభై ఒక్క వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి సంఖ్య 245 చదరపు గజాల విస్తీర్ణం, అంటే 204.84 చదరపు మీటర్ల విస్తీర్ణం, స్థలం మరియు భవనంలో డి.నెం. 5-22, ఆర్.ఎస్.నెం. 117/13లో డి.నెం. 5-22 సాగిపాడు గ్రామం, ఉనుదుర్రు గ్రామ పంచాయతీ ప్రాంతం, గుణుపూడి సబ్ డివిజన్, ఉండి మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, 534186. ప్రస్తుతం శ్రీ బద్ద ప్రభాకరరావుకు చెందినది. S/O లేట్. కర్నేలు N R.S. నెం. 117/13, డి.నెం. 5-22, సాగిపాడు గ్రామం ఉనుదుర్రు గ్రామ పంచాయతీ ప్రాంతం, గునుపూడి సబ్ డివిజన్, ఉండి మండలం పశ్చిమ గోదావరి 534186 తూర్పు: పంచాయిత్ రోడ్, పశ్చిమం: బద్ద ఆశీర్వాదం, ఉత్తరం: బద్ద ఆశీర్వాదం భాగం, దక్షిణం: మండ్రుమక ప్రకాశం ప్రదేశం | | |
| (Loan A/C No.) 23660000354543, గొట్టుముక్కల లక్ష్మీపతిరాజు, గొట్టుముక్కల గోవిందమ్మ | 13-నవంబర్-24 Rs. 10,34,479/- 14-అక్టోబర్-24 నాటికి పది లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చదరపు గజాల విస్తీర్ణం 145.2 అంటే, స్క్వేర్ మీటర్లు 127.41 సైట్ మరియు Rcc భవనం దానిలో కొత్త డో. నెం. 2-32 కింద రూ. 89/6 బేరింగ్ డోర్ నెం. 2-32 లోకముడి గ్రామం లోకముడి గ్రామ పంచాయితీ నం. 2-32 లోకముడి గ్రామం లోకముడి గ్రామ పంచాయితీ 3 జిల్లా 5 మాన్‌డల్ 3 జిల్లా 5 మణివళ్లూరు సబ్ డివిజన్3 శ్రీ గొట్టుముక్కల లక్ష్మీపతి రాజు సన్ ఆఫ్ సుబ్బరాజు డో నెం 2-32 లోకముడి గ్రామం లోకముడి గ్రామపంచాయతీ ఏరియా కైకల్లూర్ సబ్ డివిజన్ మండవల్లి మండలం ఏలూరు జిల్లా 521333 తూర్పు: రోడ్డు , పశ్చిమం: డ్రైనేజీ బోడి , ఉత్తరం: దారి మార్గం , దక్షిణం: బి రావుల నాగీత ప్రాంతం. | | |
| (Loan A/C No.) 23660000361469, పెట్చెట్టి శ్రీనివాస రావు, పెట్చెట్టి వెంకట విజయ లక్ష్మీ | 13-నవంబర్-24 Rs. 6,20,759/- 14-అక్టోబర్-24 నాటికి ఆరు లక్షల ఇరవై వేల ఏడు వందల యాభై తొమ్మిది రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 91.66 చదరపు గజాల విస్తీర్ణం అంటే, స్క్వేర్ మీటర్లు 76.64 సైట్ మరియు Rcc బిల్డింగ్ దానిలో బేరింగ్ D No 2-53 రూ. 812లో L V N పురం గ్రామం r-1/0 అనకోడేరు LVN పురం గ్రామపంచాయతీ ప్రాంతం LVN సబ్ డివిజన్ భీమవరం మండలం పశ్చిమగోదావరి జిల్లా 534208 ప్రస్తుతం శ్రీమతి పెట్టెట్టి వెంకట విజయ లక్ష్మి W/O శ్రీనివాసరావు D No 2-53 రూ. 812లో L V N పురం గ్రామం H/0 అనకోడేరు LV N పురం గ్రామపంచాయతీ ప్రాంతం LV N పురం 2 జిల్లా పశ్చిమ 4 భీమవరం జిల్లా పశ్చిమ 4 జిల్లా పశ్చిమ 4 జిల్లా పశ్చిమ 4 సబ్ డివిజన్ 5 పెచ్చెట్టి వెంకన్న స్థలం, పశ్చిమం: పెచ్చెట్టి కృష్ణ స్థలం, ఉత్తరం: R&B రోడ్, దక్షిణం: వీరవల్లి సాయిబాబు స్థలం | | |
| (Loan A/C No.) 22660001214462, తమ్మిరెడ్డి వెంకట సింహాచలం, తిమ్మారెడ్డి తౌడమ్మ | 13-నవంబర్-24 Rs. 5,08,328/- 14-అక్టోబర్-24 నాటికి ఐదు లక్షల ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఎనిమిది రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145.2 చదరపు గజాల విస్తీర్ణం 121.96 చదరపు మీటర్లు స్థలం మరియు AAC షెడ్ ఇంటి త్రెయిన్ బేరింగ్ డోర్ నంబర్ 5-70 మరియు పూర్తి AAC 1-84 సెంట్లు రూ. 53 లోపు లోకముడి గ్రామ పంచాయతీ ప్రాంతం కైకలూర్ స్రో మండవలి మండలం కృష్ణ జిల్లా 521333 ప్రస్తుతం శ్రీమతి తమిరెడ్డి తౌడమ్మకు చెందినది వెంకట సింహచలం D నంబర్ 5-70 లోకముడి గ్రామ పంచాయతీ ప్రాంతం కైకలూర్ స్రో మండవలి మండలం కృష్ణ జిల్లా 521333 కింది సరిహద్దులు తూర్పు: ముప్వ రంగారావు స్థలం, పశ్చిమం: తమ్మరెడ్డి నారాయణ స్థలం మరియు ఇల్లు 5 వెడల్పు దాటి, ఉత్తరం: అర్&బి ప్రధాన రహదారి, దక్షిణం: ముప్వ రంగారావు స్థలం మరియు ఇల్లు | | |
| (Loan A/C No.) 22660001278500, డిడ్డె పేతురు, డిడ్డె గ్లోరి | 13-నవంబర్-24 Rs. 10,66,672/- 14-అక్టోబర్-24 నాటికి పది లక్షల అరవై ఆరు వేల ఆరు వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** చదరపు గజాల విస్తీర్ణం 49 చదరపు మీటర్లు 41 స్థలం మరియు ఆర్‌సిసి భవనం డో. నం 11-148 రూ. నెం. 248/1 కింద మధివాడ గ్రామం అకివీడు నగర పంచాయతీ ప్రాంతం అకివీడు మండలం అకివీడు సరో పశ్చిమ గోదావరి జిల్లా 534235 కింది సరిహద్దులు మరియు కొలతలలో చదరపు గజాల విస్తీర్ణం 49 చదరపు మీటర్లు 41 స్థలం మరియు ఆర్‌సిసి భవనం డో. నం 11-148 రూ. నెం. 248/1 కింద తూర్పున సరిహద్దుగా ఉంది: పంచాయతీ రోడ్డు, పశ్చిమం: షేక్ ఖాదర్ స్థలం 11.6, ఉత్తరం: అకుమర్తి వెంకన్న స్థలం 38'2, దక్షిణం: పుప్పల భాస్కరరావు భవనం గోడ 38 | | |
| (Loan A/C No.) 22660000817224, నంది జోసఫ్, నంది జ్యోతి | 21-జనవరి-25 Rs. 9,20,333/- 16-జనవరి-25 నాటికి తొమ్మిది లక్షల ఇరవై వేల మూడు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S.No.542/3 కింద చదరపు మీటర్లు అంటే చదరపు మీటర్లు 328 విస్తీర్ణంలో ఉన్న స్థలం-మరియు సమీపంలోని D.No.6311/1 దీని సరిహద్దులో ఉంది: నానాడి సెలుకాస్ స్థలం కొంత విస్తీర్ణంలో మరియు అతని ఎడమవైపు 2 గజాల వెడల్పు, దక్షిణం: కుక్కల ప్రభాకర రావు స్థలం. పశ్చిమం: బొక్క దుర్గారావు స్థలం. ఉత్తరం: గుబ్బల గోవిందు, గుబ్బల ఆంజనేయులు స్థలం. మోడీ గ్రామం 'H/O. కలవపూడి, మోడీ గ్రామ పంచాయతీ ప్రాంతం H/O. కలవపూడి, అకివీడు సబ్-డివిజన్, కైలా మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. తూర్పు: కొంతవరకు నానాది సెలుకల స్థలం మరియు కొంతవరకు అతని ఎడమవైపు 2 గజాల వెడల్పు, పశ్చిమం: బొక్క దుర్గారావు స్థలం., ఉత్తరం: గుబ్బల గోవిందు, గుబ్బల ఆంజనేయులు స్థలం, దక్షిణం: కుక్కల ప్రభాకరరావు స్థలం. | | |
| (Loan A/C No.) 22660001279288, జల్లా విజయ బాబు, జల్లా దుర్గా | 04-ఏప్రియల్-25 Rs. 6,57,416/- 26-మార్చి-25 నాటికి ఆరు లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల పదహారు రూపాయలు మాత్రమే | 11-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ మొత్తం భాగం మరియు స్థిరాస్తి పార్శిల్ చదరపు మీటర్లు అంటే 121.38 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉంది. R.S.No.442లో కొత్త D.No.1-84/Bని కలిగి ఉన్న స్థలం మరియు R.C.C. భవనం L.V.N.పురం గ్రామం, H/0 అనకోడేరు, L.V.N.పురం గ్రామ పంచాయతీ ప్రాంతం, H/O. అనకోడేరు భీమవరం S.R.O., భీమవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా. 534208 ప్రస్తుతం 1) శ్రీమతి జల్లా దుర్గ W/O. విజయ బాబా., # D.No. 1-84/B, L.V.N.పురం గ్రామం, H/O. అనకోడేరు, L.V.N.పురం గ్రామ పంచాయతీ ప్రాంతంబీ H/O.ఆనకోడేరు భీమవరం S.R.O., భీమవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా. 534208. R.S.No.442లో కొత్త D.No.1-84/B బేరింగ్‌లో ఉన్న Sq.Y.145.2 I.E Sq.M.121.38 సైట్ మరియు R.C.0 భవనం సరిహద్దులను అనుసరిస్తోంది. తూర్పు: సిమెంట్ రోడ్డు, పశ్చిమం: కొయ్యలగడ్డ పోతు రాజు స్థలం., ఉత్తరం: కొయ్యలగడ్డ బాలరాజు స్థలం., దక్షిణం: మోకా వెంకటేశ్వర్లు స్థలం. | | |
| (Loan A/C No.) 22660000304790, రాయల రంజిత్ కుమార్, రాయల లక్ష్మీవర ప్రసాద్ | 18-జూలై-24 Rs. 9,02,243/- 17-జూలై-24 నాటికి తొమ్మిది లక్షల రెండు వేల రెండు వందల నలభై మూడు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** (ప్రాపర్టీ బేరింగ్ నం.336-) R.S.No 187/1,లో చ. గజాలు D.No.3-44 వద్ద ఉంది, ముండూరు గ్రామం , పెదవేగి మండలం, కమవరపు కోట సబ్-డి, పశ్చిమ గోదావరి జిల్లా కింది సరిహద్దులలో తూర్పు: పంచాయిత్ రోడ్, పశ్చిమం: ఆలపాటి గంగయ్య చౌదరి స్థలం, ఉత్తరం: ఆలపాటి మురళీ కృష్ణ ఇల్లు, దక్షిణం: ఆలపాటి పురుషోత్తం ఇల్లు. | | |
| (Loan A/C No.) 23660000920208, బొడ్డు గిరి బాబు, బొడ్డు వర ప్రసాద రావు, బొడ్డు స్వరూప రాణి | 18-జూలై-24 Rs. 14,58,925/- 17-జూలై-24 నాటికి పద్నాలుగు లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఇరవై ఐదు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S నెం. 103లో 336-0 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నంబర్ 1-126 వద్ద ఉంది ముప్పారు గ్రామం కొత్త ముప్పారు పంచాయతీ పెదపాడు మండలం వట్లూరు సబ్-డి ఏలూరు జిల్లా. ఎగువ సరిహద్దులలో 336 చ.మీ. యార్డ్‌లు మరియు ఆర్‌సిసి దాబా బిల్డింగ్‌లో అన్ని సౌలభ్యం హక్కులు ఉన్నాయి. తూర్పు: బడుగు జ్ఞానేసు స్థలం, పడమర: బొడ్డ విన్సెంట్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: బొడ్డు జోజి స్థలం కొంత విస్తీర్ణం మరియు ముక్కెల్లి పేతురు ఇంటి స్థలం కొంత వరకు | | |

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 21660000839654, మొహమ్మద్ సిద్దిఖ్ అబుబకర్, మొహమ్మద్ సర్వర్ బేగం | 18-జూలై-24 Rs. 11,01,871/- 17-జూలై-24 నాటికి పదకొండు వేల ఒక వెయ్యి ఎనిమిది వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** A-స్కెడ్యుల్ ఆస్తి-ఆస్తి సంఖ్య T.Sno-672-3లో 116-20 చదరపు గజాల విస్తీర్ణంలో ఉంది, డోర్ నెం-16A-7-2, తంగెల్లముడి, ఏలూరు, W.G.జిల్లా సమీపంలో ఉంది మరియు B-షెడ్యూల్ ఆస్తి-201A1/2 చదరపు గజాల విస్తీర్ణం T S No-672లో డోర్ నెం-16A-14-22, తంగెల్లముడి, ఏలూరు, W.G జిల్లా తూర్పున ఉంది: వెండీ షెడ్యూల్ సైట్ కోసం మరియు యెండమూరి కాసిరత్నం యొక్క B షెడ్యూల్-ఇంటి గోడ కోసం, పశ్చిమాన: షెడ్యూల్-మిన్ రోడ్ కోసం మరియు B షెడ్యూల్-రోడ్ కోసం, ఉత్తరాన: చిట్టా రాజకోటయ్య, రోఖియా బేబి యొక్క షెడ్యూల్-ఇంటి స్థలం కోసం మరియు కాసింబీగ్ యొక్క B షెడ్యూల్-హెూగ్ సైట్ కోసం, దక్షిణాన: వెండీ షెడ్యూల్ సైట్ కోసం మరియు B షెడ్యూలర్ మరియు B రోడ్ కోసం | | |
| (Loan A/C No.) 21660000848357, వంటాకుల సుబ్బారావు, వంటాకుల చిన్నవెంకట్రావు, వంటాకుల రంగమ్మ, వంటాకుల అభిరాం | 18-జూలై-24 Rs. 24,38,477/- 17-జూలై-24 నాటికి ఇరవై నాలుగు లక్షల ముప్పై ఎనిమిది వేల నాలుగు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 242-0 చదరపు గజాల విస్తీర్ణంలో R.S. నెం.513/2, ప్లాట్ నెం.52, పాత డోర్ నెం.9-72, కొత్త డోర్ నెం.7-28/1 వద్ద ఉంది, (పత్రం ప్రకారం) డోర్ నెం. 9-38 (ఆస్తి పన్ను ప్రకారం) కైలలూరు గ్రామ పంచాయతీ మరియు గ్రామం, కైలలూరు మండలం, కైలలూరు, ఉప జిల్లా, కృష్ణ జిల్లా. తూర్పు: 21 1/2 వెడల్పు, పడమర: ప్లాట్ నెం.42లోని స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం.51లోని స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.53లోని స్థలం | | |
| (Loan A/C No.) 22630000049809, గురిందల రాంబాబు, గురిందల సుధ | 18-జూలై-24 Rs. 8,44,398/- 17-జూలై-24 నాటికి ఎనిమిది లక్షల నలభై నాలుగు వేల మూడు వందల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 145-2 చ.కి. R S. నెం. 32-1లోని యార్డులు సమీపంలోని డోర్ నంబర్ 5-204A వద్ద వేగవరం రెవెన్యూ గ్రామం గోపన్నపాలెం పంచాయతీ దెందులూరు మండలం ఏలూరు జిల్లా కింది సరిహద్దుల్లో ఉంది. తూర్పు: తాడేపల్లి శ్రీదేవి ఇల్లు, పశ్చిమం: గురిందాల చల్లలు స్థలం, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: మోర్ల రాంబాబు స్థలం | | |
| (Loan A/C No.) 22660000980535 & 23660001584482, బండి ఉదయ్ కుమార్, బండి కృష్ణ కుమారి | 26-ఆగస్టు-24 Rs. 18,60,952/- 19-ఆగస్టు-24 నాటికి పద్దెనిమిది లక్షల అరవై వేల తొమ్మిది వందల యాభై రెండు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R S నెం 325/1, డోర్ నెం.1-103లో చల్లా చింతలపూడి గ్రామం మరియు పంచాయితీ దెందులూరు మండలం భీమడోలు సు బి-డి ఏలూరు జిల్లా వద్ద ఉన్న R S నెం 325/1లో ఒక విస్తారమైన 362-0 చదరపు గజాలు నెక్కలపూడి పంచాయితీ తూర్పు ప్రాపర్టీ వెంకటేశ్వర రావు ప్రాపర్టీ సౌత్ ప్రాపర్టీ ఆఫ్ నెక్కలపూడి పంచాయితీ తూర్పు ప్రాంతము ఎగువ సరిహద్దుల లోపల మరియు 362-0 చ.క. యార్డ్‌లు మరియు Rcc రూఫ్డ్ హౌస్‌లో అన్ని సౌలభ్య హక్కులతో. తూర్పు: నెక్కలపూడి వెంకటేశ్వరరావు ఆస్తి , పడమర: సుంకవల్లి పుల్లారావు యొక్క పశ్చిమ ఆస్తి, ఉత్తరం: ఉత్తర పంచాయితీ రోడ్డు, దక్షిణం: దక్షిణ పంచాయతీ రోడ్డు | | |
| (Loan A/C No.) 22660000464497, దేవరపల్లి లక్ష్మీ ప్రియ, దేవరపల్లి నాగభూషణం | 30-సెప్టెంబర్-24 Rs. 4,81,612/- 13-సెప్టెంబర్-24 నాటికి నాలుగు లక్షల ఎనభై ఒక్క వేల ఆరు వందల పన్నెండు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆస్తి విస్తీర్ణం లేదు 96-8 చదరపు గజాల Acc రూఫ్ చదరపు అడుగులు-(476) R S నెం-522/4, అమ్మపాలెం పంచాయితీలో ఉంది, కొప్పాక గ్రామం, పెదవేగి మండలం, వట్లూరు SRO, వట్లూరు సబ్-డివిజన్, పశ్చిమ గోదావరి జిల్లా తూర్పు: కాట్రగడ్డ యేసురత్నం ఆస్తి, పశ్చిమం: ఆర్&బి రోడ్, ఉత్తరం: ఈ నంబర్‌లో మిగిలిన ఆస్తి, దక్షిణం: కీసరపల్లి ఆంజనేయుడి చట్టపరమైన వారసుల ఆస్తి | | |
| (Loan A/C No.) 23660000295563, దాసె ప్రవీణ్ కుమార్, దాసె అశ్విని | 30-సెప్టెంబర్-24 Rs. 8,97,655/- 13-సెప్టెంబర్-24 నాటికి ఎనిమిది లక్షల తొంభై ఏడు వేల ఆరు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** 125.0.0 చదరపు గజాల విస్తీర్ణం, R.S.No.548/10A లో, డోర్ నెం.12-106, అలుగుల గూడెం గ్రామం, దెందులూరు గ్రామ పంచాయతీ, భీమడోలు సబ్-రిజిస్ట్రీ ప్రాంతం, ఏలూరు జిల్లా వద్ద ఉంది. ఈ క్రింది సరిహద్దుల లోపల: పైన పేర్కొన్న సరిహద్దుల లోపల 125-0-0 చదరపు గజాల విస్తీర్ణం, అన్ని సౌలభ్య హక్కులతో. తూర్పు: R & B రోడ్డు, పడమర: కర్‌ంద్రు భాస్కర్ రావు ఆస్తి, ఉత్తరం: దాసే ప్రదీప్ ఆస్తి, దక్షిణం: కాంద్రు భాస్కరరావు ఆస్తి | | |
| (Loan A/C No.) 22630000004264, వల్లూరి బాబీ, వల్లూరి శైలజ | 28-11-2024 Rs. 9,69,819/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల అరవై తొమ్మిది వేల ఎనిమిది వందల పంతొనిమిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** శ్రీపర్రు గ్రామం ఏలూరు మండలం ఏలూరు సబ్ రిజిస్ట్రీ ఏలూరులో ఉన్న R S నెం 82/2 డోర్ నెం 6-37లో 150-33 చదరపు గజాల స్థలం. Sro పశ్చిమ గోదావరి జిల్లా ఆంధ్ర ప్రదేశ్ తూర్పు: వల్లూరి పాండు యొక్క సైట్ ఐరన్ షీట్ షెడ్, పశ్చిమం: పంచాయతీ రోడ్, ఉత్తరం: మొండం యేసుపాదం యొక్క సైట్ భవనం, దక్షిణం: పంచాయతీ రోడ్ | | |
| (Loan A/C No.) 23660001786832, జొన్నకూటి చిన్న నాగమణి, జొన్నకూటి గోటియ్య | 28-నవంబర్-24 Rs. 9,76,536/- 13-నవంబర్-24 నాటికి తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఐదు వంల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R.S. నం. 192/3 లో 193-6 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం. 4-151 వద్ద ఉంది మెదీనారావు పాలెం రెవెన్యూ గ్రామం మెదీనారావు పాలెం పంచాయతీ దెందులూరు మండలం భీమడోలు సబ్-డి ఏలూరు జిల్లా కింది సరిహద్దుల లోపల. పై సరిహద్దుల లోపల అన్ని సౌలభ్య హక్కులతో 193-6 చదరపు గజాల విస్తీర్ణం. తూర్పు: 4-0 చదరపు గజాల వెడల్పు ఉమ్మడి మార్గం, పశ్చిమం: జోన్నకుటి గోతియ్య భూమి, ఉత్తరం: జోనుపూడి గంగరాజు ఇంటి స్థలం, దక్షిణం: జోన్నకుటి శాంతా కుమారి ఇల్లు | | |
| (Loan A/C No.) 21630000020055, గుర్రం రాంబాబు, గుర్రం గౌరి | 24-డిసెంబర్-24 Rs. 15,17,900/- 12-డిసెంబర్-24 నాటికి పదిహేను లక్షల పదిహేడు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** స్థిరాస్తి సంఖ్య 425 7/9 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం. R.S.No. 10/2, పశ్చిమ గోదావరి జిల్లా, భీమడోలు సబ్ రిజిస్ట్రీ, దేదులూరు మండలం, పంగిడిగూడెం గ్రామంలో ఉంది. తూర్పున: గుర్రం రాంబాబు స్థలం కొంత విస్తీర్ణం మరియు నల్లమేలి సత్యనారాయణ స్థలం మరియు ఇతరుల స్థలం కొంత విస్తీర్ణం, పశ్చిమం: దెందులూరు నుండి ద్వారక తిరుమల రోడ్డు, ఉత్తరం: మోర్ల నరసింహారావు ఇల్లు, దక్షిణం: గురాం వెంకటేశ్వరరావు ఇల్లు కొంత విస్తీర్ణం మరియు ఆస్తి గుర్రం నరసింహారావు స్థలం కొంత విస్తీర్ణం | | |
| (Loan A/C No.) 23630000018996, పెనుమల మోహన్ రావు, పెనుమల కృపావతి | 31-జనవరి-25 Rs. 14,65,338/- 16-జనవరి-25 నాటికి పద్నాలుగు లక్షల అరవై ఐదు వేల మూడు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** ఆ స్థిరాస్తి మొత్తం మరియు పార్శిల్ 247-37 చదరపు గజాల విస్తీర్ణంలో, R.S.No.10-2లో, RCC బిల్డింగ్ డోర్ నెం.5-95, పంగిడిగూడెం గ్రామం, పంగిడిగూడెం పంచాయతీ, ద్వారక తిరుమల మండలం, ఏలూరు సబ్-డివిజన్ వద్ద ఉంది. ఈ క్రింది సరిహద్దుల లోపల: పై సరిహద్దుల లోపల 247-3-7 చదరపు గజాల విస్తీర్ణంలో అన్ని సౌలభ్య హక్కులతో. తూర్పు: తైదల పవన్ కుమార్ స్థలం, పశ్చిమం: పిన్నెలి వీరమ్మ ఇల్లు, ఉత్తరం: పంగిడిగూడెం నుండి వేంపాడు రోడ్డు, దక్షిణం: విక్రేతల ఉమ్మడి స్థలం. | | |
| (Loan A/C No.) 23630000017888, కంద్రు రవి, కంద్రు జ్యోతి కుమారి | 04-ఏప్రియల్-25 Rs. 7,90,348/- 26-మార్చి-25 నాటికి ఏడు లక్షల తొంభై వేల మూడు వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే | 12-ఆగస్టు-25 |
| **తనఖా పెట్టిన ఆస్తి వివరణ** R S నం. 548-10A లో 182-0-0 చదరపు గజాల విస్తీర్ణం డోర్ నెం. 13-10 అలుగులగూడెం గ్రామం దెందులూరు శివారు దెందులూరు పంచాయతీ దెందులూరు మండలం భీమడోలు సబ్ రిజిస్ట్రీ ఏలూరు జిల్లా పైన పేర్కొన్న సరిహద్దులలోని కింది సరిహద్దులలో 182-00 చదరపు గజాల విస్తీర్ణం అన్ని సౌలభ్య హక్కులతో తూర్పున: మిగిలిన స్థిరనివాసుల స్థలం కొంత విస్తీర్ణం మరియు 3-0 చదరపు గజాల ఉమ్మడి మార్గం కొంత విస్తీర్ణం, పశ్చిమాన: మచ్చా ముత్యాలు స్థలం, ఉత్తరం: కాంద్రు యేసుపాదం ఇల్లు, దక్షిణం: మిగిలిన స్థిరనివాసుల స్థలం | | |

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న తేదీలో పేర్కొన్న నియమంలోని సెక్షన్ 13(4)తో పాటు [చట్టం 2002] సెక్షన్ 13(4) కింద అతనికి/ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి, పైన పేర్కొన్న పట్టికలో వివరించిన ఆస్తిని క్రింద సంతకం చేసిన వ్యక్తి స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది. "సెక్యూర్డ్ ఆస్తులను రీడీమ్ చేయడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, అంటే ఈ సమాచారం నుండి 30 రోజులలోపు, నియమం 8 (6)తో పాటు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టిని ఆహ్వానించబడ్డాడు."

ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు పైన పేర్కొన్న పట్టికలో పేర్కొన్న మొత్తం మరియు దానిపై వడ్డీకి AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఒక షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** ఛార్జీకి లోబడి ఉంటాయి.

సం/-

**తేది : 14/08/2025** **స్థలం : ఆంధ్రప్రదేశ్** **అధీకృత అధికారి AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

## బలమైన కుటుంబ వ్యవస్థ దిశగా అడుగులు!

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిక్కిం ప్రభుత్వం ప్రకటించిన "శ్రవణ కుమార్ అవార్డు" ఒక మంచి ఆలోచన. మన సంస్కృతిలో తల్లిదండ్రులను చూసుకోవడం ఒక పవిత్ర కర్తవ్యం. కానీ నేటి కాలంలో ఆ విలువలు క్రమంగా తగ్గిపోతున్నాయి. కాబట్టి ప్రభుత్వమే ముందుకు వచ్చి ఇలాంటి ప్రోత్సాహకాలు ఇవ్వడం సమాజానికి ఒక కొత్త దిశ చూపుతుంది. ఈ అవార్డు వెనుక ఉన్న భావన చాలా లోతైనది. మన జీవితంలో తల్లిదండ్రులు అన్నది ఒక పెద్ద భరోసా. వారిని చూసుకోవడం అంటే కేవలం బాధ్యత కాదు, అది మనిషితత్వానికి ప్రతీకగా ఉండే మహత్తరమైన గుణం. భారతీయ సంస్కృతిలో కుటుంబం ఎప్పుడూ ఒక మూలస్తంభంలా నిలిచింది. పాశ్చాత్య దేశాలలో వ్యక్తిగత స్వేచ్ఛకు, వ్యక్తిగత స్వాతంత్ర్యానికి అధిక ప్రాముఖ్యత ఇచ్చినా, మన సంప్రదాయంలో "కుటుంబం అన్నది సమాజానికి బలం"అనే ఆలోచన బలపడి ఉంది. తల్లిదండ్రులను గౌరవించడం, వారి వృద్ధాప్యంలో వారిని చూసుకోవడం, వారికి సౌకర్యాలు కల్పించడం ఇవన్నీ మన సమాజం ఎప్పటినుంచో బలంగా నమ్మిన విలువలు. ఈ సందర్భంలో శ్రవణ కుమార్ కథ ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిందే. తల్లిదండ్రులను భుజాలపై మోసుకుని తీర్థయాత్ర చేయించిన ఆయన కథ శతాబ్దాలుగా పిల్లల మనసుల్లో దయ, భక్తి, సేవా భావాలను నింపుతోంది. ఆ ఆలోచననే ఈరోజు సిక్కిం ప్రభుత్వం ఒక అవార్డు రూపంలో తిరిగి ప్రాణం పోసింది. ఇలాంటి అవార్డులు కేవలం ఒక గుర్తింపు మాత్రమే కాదు, సమాజానికి ఒక సందేశం కూడా. "తల్లిదండ్రులను చూసుకోవడం వలన మీరు గౌరవించబడతారు" అని ప్రభుత్వం చెప్పడం అనేది విలువల పునరుద్ధరణకు ఒక అద్భుతమైన అడుగు. నేటి తరం ఈ ఆలోచనను మరిచిపోతున్న సమయం లో ఇలాంటి చర్యలు తప్పనిసరి. నేటి జీవితంలో ఉద్యోగం కోసం వలసలు, పాశ్చాత్య జీవనశైలి ప్రభావం, అణు కుటుంబాల పెరుగుదల వలన ఈ విలువలు బలహీనమవుతున్నాయి. పెద్దలతో ఉండడాన్ని చాలామంది బాధ్యతగా కాకుండా భారంగా భావిస్తున్నారు. ఫలితంగా కుటుంబ బంధాలు విరిగిపోతున్నాయి .ఇలాంటి సమయంలో ప్రభుత్వం స్వయంగా ముందుకొచ్చి తల్లిదండ్రులను చూసుకునే పిల్లలకు పురస్కారం ఇవ్వడం చాలా ప్రాముఖ్యం ఉన్న విషయం. ఇది కేవలం ఒక వ్యక్తిని గౌరవించడం కాదుబీ మొత్తం సమాజానికి ఒక ఉదాహరణ చూపించడం. ఇలాంటి ప్రోత్సాహాలు వల్ల సమాజంలో ఒక కొత్త వాతావరణం ఏర్పడుతుంది. ఒక అవార్డు కోసం కాకపోయినా, తల్లిదండ్రులను చూసుకో వడం వల్ల గౌరవం లభిస్తుందని భావన వస్తుంది. ఆ భావన సమాజాన్ని తిరిగి కుటుంబ వ్యవస్థ వైపు నడిపిస్తుంది. భారతదేశం వంటి విస్తారమైన దేశంలో ఒకవైపు అంతరిక్ష పరిశోధనలు, సాంకేతిక విజ్ఞానంలో పురోగతి జరుగుతుంటే, మరోవైపు సాధారణ మనుషుల జీవితాలు మాత్రం అనేక సమస్యలతో నిండి ఉంటున్నాయి. ఈ విరుద్ధ దృశ్యం మన సమాజం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సంక్లిష్టతను బలంగా చూపుతుంది. సమాజంలో ఇంకా లక్షలాది మంది తమ జీవనాధారం కోసం బిక్షాటన చేస్తున్నారు. వీరిలో చాలా మంది వృద్ధులు. వారిని చూసుకునే పిల్లలు లేరు, లేదా ఉన్నా వారిని విస్మరించారు. ఇలాంటి పరిస్థితుల్లో వారు వీధులపైకి వస్తారు. ఇది కేవలం పేదరికానికి గుర్తు కాదు, కుటుంబ బంధాలు వీగిపోయిన దుస్థితికి ప్రతీక. ఇంకోవైపు ఇప్పటి పరిస్థితుల్లో యువత నిరుద్యోగ సమస్య వల్ల , పెరగని జీవన ప్రమాణాల వల్ల వీర్య దాతలుగా మారుతున్నారు . ఇంకోపక్కా చైనా,రష్యా,జపాన్ లాంటి దేశాలు పిల్లలు కనమని పౌరుల్ని ప్రోత్సహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో బలమైన కుటుంబాలు ఏ దేశానికైనా ఎంత అవసరమో స్పష్టమవుతుంది. ఒక దేశం బలపడటానికి కేవలం సైనిక శక్తి, పరిశ్రమల వృద్ధి, ఆర్థిక శక్తి మాత్రమే సరిపోదు. నిజమైన బలం కుటుంబ వ్యవస్థ బలంగా ఉన్నప్పుడే వస్తుంది. తల్లిదండ్రులను గౌరవించడం, వారిని వృద్ధాప్యంలో చూసుకోవడం, పిల్లలకు విలువలు నేర్పడం బీ ఇవన్నీ సమాజానికి పునాది లాంటివి. కానీ ఈ విలువలు కాలక్రమేణా బలహీనపడుతున్నాయి. అలాంటి సమయంలో ప్రభుత్వం, సమాజం రెండూ కలసి ప్రజలకు ప్రోత్సాహాలు ఇవ్వాలి. మానవ వనరులు దేశానికి అతిపెద్ద సంపద. జనాభా ఎక్కువగా ఉండటం కొన్నిసార్లు భారంలా అనిపించినా, సరైన విధంగా ఉపయోగిస్తే అది గొప్ప బలంగా మారుతుంది. ప్రతి వ్యక్తికి ఉద్యోగం, స్థిరమైన ఆదాయం ఉంటే, అతను తన కుటుంబాన్ని సంతోషంగా పోషించగలడు. అలాంటి పరిస్థితిలో సహజంగానే ప్రజలు పిల్లలను కనడానికి, తల్లిదండ్రులను చూసుకోవడానికి ముందడుగు వేస్తారు. జీవన ప్రమాణాలు కూడా ముఖ్యమైనవి. ప్రజలు పిల్లలను కనడానికి ముందుకు రావాలంటే ముందు వారికి భరోసా ఉండాలి. "నా పిల్లకు భవిష్యత్తు ఉందా? నేను అతన్ని చదివించగలనా? నేను అతనికి ఆహారం, ఆరోగ్యం కల్పించగలనా?" అనే ప్రశ్నలకు అవును అనే సమాధానం రావాలి. ఇది సాధ్యమయ్యేది అప్పుడే, ప్రభుత్వం ఆరోగ్యం, విద్య, గృహం, ఆహారం వంటి ప్రాథమిక సౌకర్యాలు అందించినప్పుడు మాత్రమే. జీవన ప్రమాణాలు మెరుగుపడితే జనన రేటు కూడా సహజంగానే పెరుగుతుంది. ఇక తల్లిదండ్రుల సంరక్షణ అంశం కూడా ప్రోత్సాహం అవసరమైన రంగం. నేటి యువతలో చాలా మంది వృద్ధ తల్లిదండ్రులను చూసుకోవడాన్ని ఒక భారంగా భావిస్తున్నారు. అలాంటి ఆలోచనను మార్చి, వారిని చూసుకోవడం గౌరవం అని భావించేలా సమాజం నడిపించాలి. "శ్రవణ కుమార్ అవార్డు" వంటి కార్యక్రమాలు ఈ దిశలో సరైన అడుగులు. ప్రజలు కేవలం డబ్బు కోసం మాత్రమే కాకుండా, గౌరవం కోసం కూడా ఎన్నో పనులు చేస్తారు. ఒకవేళ సమాజంలో తల్లిదండ్రులను చూసుకునే పిల్లలకు ప్రత్యేక గౌరవం వస్తే, అది మరికొందరికి ప్రేరణ అవుతుంది. అందుకే ప్రోత్సాహం అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, గౌరవం మరియు గుర్తింపు కూడా కావాలి. కుటుంబ వ్యవస్థను పునరుద్ధరించడానికి ప్రోత్సాహాలు అత్యవసరం. పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకుంటే, వారి మనవళ్లు కూడా అదే విలువలు నేర్చుకుంటారు. ఈ విధంగా తరతరాలుగా కుటుంబ బలం కొనసాగుతుంది. ఇది చివరికి సమాజాన్ని, ఆ సమాజం ద్వారా దేశాన్ని బలపరుస్తుంది. ప్రభుత్వం ఏ దేశానికైనా ఒక మార్గదర్శక శక్తి. సమాజంలో ఏ విలువలు పెరగాలి, ప్రజల జీవన ప్రమాణాలు ఎలా ఉండాలి, కుటుంబ వ్యవస్థ ఎంత బలంగా నిలవాలి బీవీటన్నింటిని ప్రభావితం చేయగల శక్తి ప్రభుత్వానిది. తల్లిదండ్రుల సంరక్షణ, పిల్లల పెంపకం, జనన ప్రోత్సాహం వంటి విషయాల్లో ప్రభుత్వం సరైన విధానాలు రూపొందిస్తే, సమాజం సహజంగానే సానుకూల దిశగా పయనిస్తుంది. మొదటగా, ఉద్యోగ అవకాశాలు పెరగడం అత్యంత ముఖ్యం. యువతకు చదువుకున్న తర్వాత స్థిరమైన, గౌరవప్రదమైన ఉద్యోగం దొరకకపోతే, వారు నిరాశలో పడతారు. నిరుద్యోగం పెరిగితే కుటుంబాలు బలహీనపడతాయి. ఉద్యోగ భద్రత కల్పించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆ ఆత్మవిశ్వాసం వారిని పిల్లలను కనడానికి, తల్లిదండ్రులను చూసుకోవడానికి ప్రేరేపిస్తుంది. ఇక జీవనశైలి సౌకర్యాలు కూడా సమానంగా అవసరం. ఒకవైపు ఆరోగ్య సదుపాయాలు, మరోవైపు విద్యా అవకాశాలు, గృహ నిర్మాణ పథకాలు, ఆహార భద్రత బీ ఇవన్నీ కలిసి ఒక వ్యక్తికి స్థిరమైన జీవితం ఇస్తాయి. ఒక కుటుంబం బలపడాలంటే, వారికి ఈ సౌకర్యాలు అందుబాటులో ఉండాలి. ప్రభుత్వం వీటిని అందించగలిగితే ప్రజలు సహజంగానే కుటుంబ బంధాలను బలపరుస్తారు. మూడవది, వృద్ధాప్య సంరక్షణకు మద్దతు ఇవ్వాలి. చాలా కుటుంబాల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను చూసుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి సందర్భాల్లో ప్రభుత్వం ప్రత్యేక పథకాలు రూపొందించి, పిల్లలకు భారం తగ్గించేలా చేయాలి. ఉదాహరణకు, ఆరోగ్య బీమా, వృద్ధుల కోసం పింఛన్లు, ఉచిత ఆరోగ్య సేవలు లాంటి పథకాలు ఉంటే, పిల్లలు తల్లిదండ్రులను చూసుకోవడంలో ఇబ్బంది పడరు. పిల్లల పెంపకానికి ప్రోత్సాహాలు ఇవ్వడం కూడా ముఖ్యం. రష్యా, చైనా లాంటి దేశాల్లో ఒక పిల్లవాడు పుడితే తల్లిదండ్రులకు ప్రత్యేక బోనస్లు, సబ్సిడీలు ఇస్తున్నారు. మన దేశంలోనూ ఇలాంటి పథకాలు అవసరం. ఒకవేళ పిల్లల పెంపకం కోసం ప్రభుత్వ మద్దతు ఉంటే, ప్రజలు మరింత నమ్మకంగా పిల్లలను కనడానికి సిద్ధపడతారు.

ఇక చివరగా, గౌరవం అనే అంశాన్ని కూడా ప్రభుత్వం ముందుకు తేవాలి. కేవలం డబ్బుతోనే విలువలు నిలవవు. సమాజంలో ఒక వ్యక్తి తల్లిదండ్రులను చూసుకున్నా, పిల్లలను బాగా పెంచినా, అతనికి ప్రత్యేక గుర్తింపు వస్తే, అది ఇతరులకు కూడా ప్రేరణ అవుతుంది. శ్రవణ కుమార్ అవార్డు ఈ దిశలో ఒక అద్భుతమైన ఉదాహరణ. తల్లిదండ్రుల పట్ల గౌరవం ,బాధ్యతను గుర్తించి గౌరవించడం ఎందఱో యువతను అదే మార్గంలో నడిచేలా చేస్తుంది. అటువంటి పిల్లల వల్ల తర్వాతి యువత కూడా ఇదే మార్గంలో నడిచి కుటుంబ వ్యవస్థను బలపరిచే అవకాశం ఉంటుంది.

### 79వ స్వాతంత్ర్య దినోత్సవంలో

# దద్దరిల్లిన మోడీ ప్రసంగం!

- దేశ భవిష్యత్తు, అభివృద్ధి, ఐక్యత, ఆత్మనిర్భరతపై దృష్టి
- స్వాతంత్ర్య పోరాట యోధుల , జాతీయ నాయకుల త్యాగాలను గుర్తు చేసేలా ప్రసంగం
- ప్రతి భారతీయుడిని దేశాభివృద్ధిలో భాగస్వామ్యాన్ని గుర్తు చేసే స్ఫూర్తి
- దేశం మరింత బలంగా, శక్తివంతంగా, ప్రగతిశీలంగా మారగలదని ప్రధాని స్ఫురణాత్మకం
- ఆర్థికంగా,సాంకేతికంగా,రక్షణ వ్యవస్థతో దేశం మారడానికి కావాల్సిన కార్యాచరణ

తేజస్విని
హైదరాబాద్

**15 ఆగస్టు 2025న భారతదేశం తన 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనం గా జరుపుకుంది. ఈ రోజు కేవలం స్వాతంత్ర్యాన్ని గుర్తు చేసుకునే వేళ మాత్రమే కాక, దేశ భవిష్యత్తు, అభివృద్ధి, ఐక్యత, ఆత్మనిర్భరతపై మన దృష్టిని పునరుద్ధరించే సందర్భంగా కూడా భావించవచ్చు. భారతదేశం 15 ఆగస్టు 2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంలో, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ దేశాన్ని ఎదుర్కొం టున్న సవాళ్లను, సాధించిన విజయాలను, భవిష్యత్తు లక్ష్యాలను పౌరులకు వివరించారు. ఆయన ప్రసంగం స్వాతంత్ర్య పోరాట యోధుల , జాతీయ నాయకుల త్యాగాలను గుర్తు చేయడమే కాక, ప్రతి భారతీయుడిని దేశాభి వృద్ధిలో భాగస్వామ్యాన్ని గుర్తు చేసే స్ఫూర్తిని ఇచ్చింది.**

ప్రధాని మోడి ప్రసంగంలో ప్రధానంగా ఆత్మనిర్భర భారత్, సాంకేతిక, పరిశ్రమ, శక్తి, అంతరిక్ష రంగాల్లో దేశం సాధించిన పురోగతులు, యువతకు, మహిళలకు, రైతులు, పరిశ్రమల గురించి చెప్పారు. ఆయన ప్రసంగం కేవలం నివేదిక కాదు, దేశ ప్రజలకు భవిష్యత్తుకు దిశ చూపే దృక్పథం, ప్రతి పౌరుడికి బాధ్యతను, మరియు దేశాభిమానాన్ని స్ఫురణాత్మకంగా అందించే మార్గదర్శకం.

ఈ ప్రసంగం ద్వారా ప్రధాన మంత్రి మోడి, భారతదేశం భవిష్యత్తులో స్వావలంబన, సమగ్ర అభివృద్ధి, మరియు ప్రపంచ స్థాయిలో గౌరవప్రదమైన దేశంగా ఎదగడానికి తీసుకుంటున్న చర్యలను స్పష్టంగా ప్రతిపాదించారు. ప్రతి పౌరుడు, పరిశ్రమ, యువకులు, మహిళలు కలిసినప్పుడు, దేశం మరింత బలంగా, శక్తివంతంగా, ప్రగతిశీలంగా మారగలదని ఆయన స్ఫురణాత్మకంగా తెలిపారు. అలాగే భవిష్యత్తులో భారత్ గొప్ప దేశంగా ఆర్థికంగా,సాంకేతికంగా,రక్షణ వ్యవస్థతో మారడానికి కావాల్సిన కార్యాచరణను కూడా స్పష్టం చేసారు.

**1)స్వాతంత్ర్య సమరయోధులకు, జాతీయ నాయకులకు నివాళి :**

భారతదేశం 15 ఆగస్టు 2025న 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంలో ప్రధాని నరేంద్ర మోడి స్వాతంత్ర్య సమర యోధులకు మరియు డా. శ్యామప్రసాద్ ముఖర్జీ వంటి జాతీయ నాయకులకు ప్రత్యేక నివాళి అర్పించారు. మన స్వాతంత్ర్య సమరంలో వీరి త్యాగాలు, కష్టాలు, ధైర్యం మన భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయనిబీ డా. ముఖర్జీ దేశ ఐక్యతను, సామాజిక సమగ్రతను బలపర్చడానికి చేసిన కృషి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ స్మరణ భారతీయులకు ఒక సందేశాన్ని ఇస్తుంది,గత నాయకుల స్ఫూర్తి ఆధారంగా నేటి సవాళ్లను అధిగమించాలి. జాతీయభక్తి, ఐక్యత, సామరస్యాన్ని ప్రతిదినం మన జీవితాల్లో అమలు చేయడం ప్రతి భారతీయుని బాధ్యత.

ఈ త్యాగాలను గుర్తు చేసుకోవడం ద్వారా యువతలో దేశభక్తి, జాతీయత, సామాజిక బాధ్యత పెరుగుతుంది. వీరి స్ఫూర్తి ఆధారంగా దేశం నూతన సవాళ్లను అధిగమించడంలో ముందుంటుంది. ప్రతి పౌరుడు తన జీవితంలో చిన్నచిన్న విధానాలతో దేశ అభివృద్ధికి తన భాగస్వామ్యాన్ని చూపితే, స్వాతంత్ర్య పోరాటంలో వీరు సాధించిన విలువలు మరింత మెరుగ్గా ప్రతిబింబిస్తాయి.

**2. ఆపరేషన్ సింధూర్ :**

ఆపరేషన్ సింధూర్, ఇటీవల జరిగిన భారత సైనిక విజయం , దేశ రక్షణ సామర్థ్యాన్ని ప్రపంచానికి చూపించింది. ప్రధాని ఈ విజయాన్ని ప్రస్తావించడం ద్వారా భవిష్యత్తులో దేశ భద్రతను మరింత బలపర్చడానికి ప్రభుత్వ దృష్టిని వివరించారు. ఆధునిక ఆయుధ వ్యవస్థల అభివృద్ధి, సైనిక శిక్షణ, వ్యూహాత్మక సిద్ధతలు ఈ విజయానికి కారణం. ఆపరేషన్ సింధూర్ విజయం భద్రతా రంగంలో భారతదేశానికి గుర్తింపు, భరోసా, మరియు సైనికుల సామర్థ్యాన్ని బలపరుస్తుంది. ఈ ఘట్టం భారత ప్రజలకు జాతీయ గర్వం, భద్రత పట్ల అవగాహన, మరియు దేశ సేవలో ప్రేరణనిస్తుంది.

ఈ మిషన్ ద్వారా దేశం రక్షణలో స్వావలంబనను, సైనిక శక్తి ప్రాముఖ్యతను మరింత బలపరచింది. ఆధునిక ఆయుధాలు, వ్యూహాత్మక శిక్షణలు, సైనికుల ప్రతిభ ఈ విజయానికి ప్రధాన కారణాలు. భద్రతా రంగంలో ఈ విజయం భరోసా కలిగిస్తుంది, దేశీయ ప్రజలకు గర్వాన్ని అందిస్తుంది, మరియు భవిష్యత్తులో ఉన్న సవాళ్లను ఎదుర్కోవడానికి నమ్మకాన్ని ఇస్తుంది. ప్రజలలో రక్షణ పట్ల అవగాహన పెరగడం, దేశ సేవలో ప్రేరణ పొందడం కూడా ఈ విజయంతో ప్రత్యక్షంగా జరుగుతుంది.

**3)సింధు జలాల ఒప్పందం :**

ప్రధాని ప్రసంగంలో, సింధు జలాల నీటి ఒప్పందంపై భారత్ తీసుకున్న దృఢమైన విధానం ప్రధానంగా హైలైట్ అయ్యింది. దేశీయ నీటి వనరుల సమతౌల్యం, సుస్థిర నిర్వహణ, భవిష్యత్తులో నీటి సంక్షేమ విధానాల రూపకల్పనకు ప్రభుత్వం దృష్టి పెట్టింది. అంతర్జాతీయ ఒప్పందాలతో దేశ స్వార్థాలను రక్షించడం, రైతులు, పరిశ్రమలు మరియు సామాన్య ప్రజల అవసరాలను తీర్చడం ముఖ్యంగా గుర్తించబడింది. ఈ విధానం దేశాభివృద్ధి, పర్యావరణ సుస్థిరత, మరియు సమగ్ర జాతీయ విధాన రూపకల్పనలో కీలకంగా ఉంటుంది.

ప్రకృతిని, పర్యావరణాన్ని రక్షించడం, సామాజిక మరియు ఆర్థిక అవసరాలను సమతౌల్యంగా నిర్వహించడం ద్వారా దేశాభివృద్ధికి దోహదం జరుగుతుంది. అంతర్జాతీయ ఒప్పందాల పరంగా సరియైన దృక్పథం పాటించడం దేశానికి గౌరవాన్ని, రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని అందిస్తుంది.

**4)దేశీయ చిప్ పరిశ్రమ:**

భారత సాంకేతిక రంగంలో ముఖ్యంగా చిప్ పరిశ్రమ, కృత్రిమ మేధస్సు, యంత్రాంగం మరియు సమాచార సంబంధ రంగాలలో దేశం గణనీయమైన పురోగతి సాధిస్తోంది. దేశీయ చిప్ పరిశ్రమలో పెట్టుబడులు, యువతకు సాంకేతిక నైపుణ్యాలను అందించడం, పరిశ్రమలకు కొత్త అవకాశాలను సృష్టించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. ఇది దేశాన్ని దిగుమతులపై ఆధారపడకుండా, స్వయం సమర్థతను పెంచుతుంది. భవిష్యత్తులో భారతదేశాన్ని ప్రపంచ సాంకేతిక రంగంలో ముఖ్య స్థానంలో నిలపడానికి ఈ ప్రయత్నం దోహదం చేస్తుంది.

భవిష్యత్తులో, దేశీయ పరిశ్రమలు నూతన ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలను రూపొందించడానికి సులభతరం అవుతాయి. యువతకు సృజనాత్మకత పెంపొందించడం, పరిశ్రమలకు కొత్త అవకాశాలను సృష్టించడం దేశ ఆర్థిక వ్యవస్థను బలపరుస్తుంది.

**5)సుదర్శన్ చక్రా :**

ప్రధాని మోడి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో 'సుదర్శన్ చక్రా' మిషన్ ప్రారంభం చేయనున్నట్లు ప్రకటించారు. 2035 వరకు, దేశం తన భద్రతా వ్యవస్థను విస్తరించి, బలపరిచి, ఆధునికీకరించడం లక్ష్యంగా పెట్టుకుంది. శ్రీకృష్ణ సుదర్శన్ చక్ర నుండి ప్రేరణ పొందిన ఈ మిషన్, యువ ప్రతిభను ఉపయోగించి పూర్తిగా భారతదేశంలో పరిశోధన, అభివృద్ధి మరియు తయారీ చేయబడుతుంది.

ఈ శక్తివంతమైన వ్యవస్థ కేవలం దాడులను నిరోధించడం మాత్రమే కాక, దాడికి ప్రతిఘటననూ కల్పిస్తుంది. ప్రధానమైన ప్రాంతాలు, పౌర ప్రాంతాలను రక్షించడానికి, దేశీయంగా రూపొందించిన ఐరన్ డోమ్ తరహా భద్రతా వ్యవస్థ ఇది.

**6)జీఎస్టీ సవరణలు – దీపావళి బహుమతి**

ప్రధాని మోడి ఈసారి పెద్ద పరిధిలో జీఎస్టీ (సామాన్య, సేవల పన్ను) సవరణలను ప్రకటించారు. దీపావళి సమయంలో ముఖ్య వస్తువుల పన్ను తగ్గింపు, ఎం ఎస్ ఎం ఈ లకు , స్థానిక వ్యాపారులు, వినియోగదారులకు సహాయమవ్వడం ప్రధాన లక్ష్యం. అలాగే, రిఫార్మ్ టాస్క్ ఫోర్స్ను ఏర్పాటు చేసి, ఆర్థిక వృద్ధిని వేగవంతం చేయడం, నిబంధనల భారం తగ్గించడం, పాలనను ఆధునికీకరించడం, 2047 వరకు 10 ట్రిలియన్ యు ఎస్ డి ఆర్థిక వ్యవస్థ కోసం భారత్ను సిద్ధం చేయడం ఉద్దేశ్యం.

**7)క్లీన్ ఎనర్జీ :**

భారతదేశం 2025లో క్లీన్ ఎనర్జీ రంగంలో 50 శాతం లక్ష్యాన్ని చేరడం గర్వప్రదమైన ఘట్టం. న్యూక్లియర్, సౌర, వాయు మరియు ఇతర పునరుత్పత్తి శక్తి వనరులపై ప్రభుత్వం పెట్టుబడులు పెంచింది. దేశం ఈ దిశలో కొనసాగించడం ద్వారా పరిశ్రమల అభివృద్ధి, పర్యావరణ రక్షణ, మరియు భవిష్యత్తు శక్తి భద్రతకు ముందంజలో ఉంది. ప్రజలు, పరిశ్రమలు మరియు ప్రభుత్వం కలిసి నూతన శక్తి పరిష్కారాలను అభివృద్ధి చేయడం దేశ భవిష్యత్తుకు ప్రేరణగా నిలుస్తుంది. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి ఈ శక్తి వనరులను సమర్థవంతంగా ఉపయోగించడం దేశ భవిష్యత్తుకు దోహదం చేస్తుంది. పర్యావరణ పరిరక్షణ, వనరుల సుస్థిర వినియోగం ద్వారా దేశం మరింత స్వావలంబనతో, స్థిర అభివృద్ధితో ముందుకు వెళ్తుంది.



**8 )సముద్రమంథన్:**

భారతదేశం సముద్రమంథన్ కార్యక్రమం ద్వారా సముద్రంలోని లోతైన ప్రాంతాలలో గ్యాస్ మరియు పెట్రోలియం వనరులను పరిశీలిస్తోంది. దీని ప్రధాన లక్ష్యం దేశానికి అత్యంత అవసరమైన ఇంధన వనరులను స్వయం సమర్థంగా అందించడం. లోతైన జల వనరుల అన్వేషణ ద్వారా దేశం భవిష్యత్తులో ఇంధన కొరతను ఎదుర్కోవడంలో సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంతో మాత్రమే కాకుండా, దేశంలోని ముఖ్యమైన ఖనిజ వనరులపై పరిశోధనలు కూడా జరుపుతున్నారు, తద్వారా పరిశ్రమలకు అవసరమైన మౌలిక వనరులు అందుబాటులోకి వస్తాయి. సముద్ర వనరుల సక్రమ వినియోగం, భద్రత మరియు పరిశ్రమల అభివృద్ధి కోసం కీలకంగా ఉంటుంది. ఈ ప్రాజెక్ట్ దేశ ఆర్థికాభివృద్ధి, పరిశ్రమల విస్తరణ, మరియు ఉద్యోగావకాశాల సృష్టికి దోహదం చేస్తుంది.

ఈ కార్యక్రమం ద్వారా యువత, పరిశోధకులు, సాంకేతిక నిపుణులు సమన్వయంగా పని చేయడం, పరిశ్రమలకు అవసరమైన మౌలిక వనరులను సమకూర్చడం జరుగుతుంది. దీని ఫలితంగా దేశం స్వీయ ఆధారితంగా, భవిష్యత్తులో ఇంధన పరంగా బలంగా నిలుస్తుంది.

**9)యువతకు ఉద్యోగాలు**

ప్రధాని మోడి 'పీఎం వికసిత్ భారత్ రోజ్గార్ యోజన' ప్రారంభమవుతుందని ప్రకటించారు. వచ్చే రెండు సంవత్సరాల్లో ఈ యోజన ద్వారా 3.5 కోట్ల ఉద్యోగాలు సృష్టించబడతాయి. కొత్తగా ఉద్యోగం పొందిన యువకులు నెలకు ?15,000 ఆర్థిక సహాయం పొందగలుగుతారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 3 కోట్ల యువ భారతీయులు లబ్ధి పొందతారు. స్వతంత్ర భారత్ నుండి సంపన్న భారత్ దిశగా వేగవంతమైన మార్గంలో, యువతకు ఆర్థిక భద్రత, ఉద్యోగ అవకాశాలు అందించడం ముఖ్యంగా భావించబడుతుంది.

**10) హై పవర్డ్ డెమోగ్రఫీ మిషన్**

ప్రధాని మోడి సరిహద్దు ప్రాంతాల్లో అక్రమ వలసల వల్ల ఏర్పడుతున్న జనాభా అసమతుల్యతకు ప్రత్యేకంగా ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని పరిష్కరించడానికి హై పవర్డ్ డెమోగ్రఫీ మిషన్ ప్రారంభించబడుతుందని చెప్పారు. ఈ మిషన్ ద్వారా దేశ భద్రత, ఐక్యత, భారత పౌరుల హక్కులను రక్షించడం లక్ష్యం. ఇలాగే దేశీయ సరిహద్దుల నిబంధనలు, పౌరుల సమగ్ర హక్కులు రక్షించబడతాయి.

**11)అణుశక్తి సామర్థ్యం**

భారతదేశం తన అణు శక్తి సామర్థ్యాన్ని 2047 వరకు పదిరెట్లు పెంచే లక్ష్యంతో 10 కొత్త అణు రియాక్టర్ల నిర్మాణం ప్రారంభించింది. ఈ చర్య దేశం శక్తి అవసరాలను తీర్చడంలో, పరిశ్రమల పెరుగుదలను సమర్థవంతంగా నిర్వహించడంలో, భవిష్యత్తులో స్వావలంబన సాధించడంలో కీలకంగా ఉంటుంది.

**12 ) అంతరిక్ష పరిశోధన**

భారతదేశం అంతరిక్ష రంగంలో గణనీయమైన విజయాలను సాధిస్తోంది. మంగళయాన్ వంటి అంతరిక్ష ప్రాజెక్టులు, 300కుపైగా అంతరిక్ష పరిశ్రమలు దేశ సాంకేతిక ప్రతిభను ప్రపంచానికి చూపిస్తున్నాయి. ఉపగ్రహాల రూపకల్పన, అంతరిక్ష పరిశోధన, వాణిజ్య సేవల విస్తరణ ద్వారా భారత్ అంతరిక్ష రంగంలో ప్రధాన దేశంగా నిలవడానికి ప్రయత్నిస్తోంది. ఈ విజయాలు యువతకు కొత్త అవకాశాలను, పరిశోధకులకు ప్రేరణను కలిగిస్తాయి. అంతరిక్ష రంగంలో ప్రాప్తించిన అనుభవాలు ఇతర సాంకేతిక రంగాల అభివృద్ధికి కూడా దోహదం చేస్తాయి.

ఈ విధంగా, దేశం అంతరిక్ష సాంకేతికతలో స్వావలంబన సాధించడం, కొత్త పరిశోధన కేంద్రాల ద్వారా పరిశోధనలు కొనసాగించడం, భవిష్యత్తులో వాణిజ్య అంతరిక్ష సేవల్లో ప్రాతినిధ్యం ఉంచడంలో కీలకంగా ఉంటుంది. అంతరిక్ష రంగంలో సాధించిన విజయం ఇతర సాంకేతిక రంగాల అభివృద్ధికి కూడా దోహదం చేస్తుంది.

**13 ఆధునిక పరిశ్రమలు–సాంకేతిక పరిజ్ఞానం:**

ప్రధాని మోడి ప్రసంగంలో దేశంలో ఆధునిక పరిశ్రమలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని బలోపేతం చేయడంపై దృష్టి పెట్టారు. పరిశోధన, ఆవిష్కరణ, నూతన సాంకేతికతల అభివృద్ధి కోసం పెట్టుబడులు పెంచడం, యువతలో సృజనాత్మకతను ప్రేరేపించడం ప్రధాన లక్ష్యం. కొత్త పరిశ్రమలు, పరిశోధనా కేంద్రాలు, విద్యా సంస్థల సహకారంతో దేశంలో విజ్ఞాన, పరిశోధన, ఆవిష్కరణల నూతన యుగాన్ని నిర్మించడం జరుగుతుంది. ఈ విధంగా, దేశం ప్రగతిలో ముందంజలో నిలిచే అవకాశాలను సృష్టిస్తుంది.

**14)డిజిటల్ ఆర్థిక వ్యవస్థ**

ప్రధాని ప్రసంగంలో డిజిటల్ ఆర్థిక వ్యవస్థను బలపరచడం, ఆర్థిక సమగ్రతను అందించడం పై కూడా ప్రాధాన్యం ఇచ్చారు. యూనిఫైడ్ పేమెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ (యుపిఐ)వంటి వ్యవస్థల ద్వారా నేరుగా ఆర్థిక లావాదేవీలు సులభం అయ్యాయి. దేశవ్యాప్తంగా ప్రజలు డిజిటల్ రూపంలో లావాదేవీలు చేయడం, చిన్న వ్యాపారులు కూడా ఆర్థిక వ్యవస్థలో చేరడం ద్వారా సమగ్ర ఆర్థిక వ్యవస్థకు దోహదం కలుగుతుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలోనూ ఆర్థిక చురుకుదనం పెంపొందిస్తుంది, ప్రజలకు సమాన అవకాశాలను అందిస్తుంది.

**15)వ్యవసాయం, వ్యాపారం,మహిళా స్వీయ సహాయ సమూహాలు**

ప్రధాని ప్రసంగంలో, వ్యవసాయ రంగంలో నూతన పద్ధతులు, ఫెర్టిలైజర్ లో సంస్కరణలు, మరియు వ్యవసాయ ఉత్పత్తి పెంపు పై చర్చించారు. దీనివల్ల రైతులు మరింత ఉత్పాదకత, సామర్థ్యాన్ని పొందుతారు. అదనంగా, యువతకు స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించడం, వ్యాపారాల్లో ప్రోత్సాహం ఇవ్వడం, మరియు మహిళా స్వీయ సహాయ సమూహాల ద్వారా ఆర్థిక, సామాజిక స్థిరత్వం పెంపొందించడం ప్రధానంగా గుర్తించబడింది. ఈ చర్యల ద్వారా దేశం సమగ్ర అభివృద్ధికి, ప్రతి వ్యక్తికి స్వావలంబన సాధనకు దోహదం చేస్తుంది.

**16 ఆత్మనిర్భర భారత దేశం :**

ప్రధాని ప్రసంగంలో ప్రధానంగా ఆత్మనిర్భర భారత్ భావనను ప్రతిపాదించారు. స్వాతంత్ర్య పోరాట సైనికుల త్యాగాలను, దేశం సాధించిన సాంకేతిక, శక్తి, పరిశ్రమ, అంతరిక్ష రంగాల్లో విజయాలను సమన్వయం చేసి, భవిష్యత్తు లక్ష్యాలను ప్రజల ముందుకు ఉంచారు. ఈ దృక్పథం సమగ్ర అభివృద్ధి, సామాజిక సమగ్రత, పర్యావరణ పరిరక్షణ మరియు గ్లోబల్ స్థాయిలో భారత ప్రభావం పెంపొందించడంపై ఆధారపడి ఉంది. ప్రతి భారతీయుడు దేశాభివృద్ధిలో తన భాగస్వామ్యాన్ని గ్రహించి, వృద్ధిలో సజీవ పాత్ర పోషించాలి.

**17)జాతీయ పరిశ్రమల విస్తరణ**

ప్రధాని ప్రసంగంలో, దేశంలోని ప్రధాన పరిశ్రమల విస్తరణకు ప్రాధాన్యం ఇచ్చారు. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం, మౌలిక వనరులను సమర్థవంతంగా వినియోగించడం, పరిశ్రమలకు ఆధునిక సాంకేతికతను అందించడం లక్ష్యంగా ఉంది. పరిశ్రమలు విస్తరించడం ద్వారా దేశ ఆర్థిక స్థిరత్వం, జాతీయ స్వావలంబన, మరియు అంతర్జాతీయ మార్కెట్లలో భారత్ ప్రతిష్ట పెరుగుతుంది.

పరిశ్రమల విస్తరణ ద్వారా ఉద్యోగావకాశాలు పెరుగుతాయి, యువతకు అవకాశాలు సృష్టించబడతాయి, దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది. ఇది స్వావలంబన భారత్ లక్ష్యానికి ప్రధాన ఆధారం అవుతుంది.

**18)మౌలిక వనరుల ఉత్పత్తి పెంపు** భారతదేశం ఖనిజ వనరుల, ముఖ్యమైన ధాతువుల, మరియు ఇతర మౌలిక వనరుల ఉత్పత్తిని పెంపొందించడం ద్వారా ఆర్థిక స్వావలంబన సాధిస్తోంది. దేశీయ ఉత్పత్తి పెరిగినప్పుడు దిగుమతులపై ఆధారపడకుండానే దేశం వృద్ధి సాధిస్తుంది. మౌలిక వనరుల సక్రమ వినియోగం పరిశ్రమల స్థిరత, ఉత్పాదకత, మరియు భవిష్యత్తు పునరావృత వినియోగానికి దోహదం చేస్తుంది. ఇది ప్రత్యేకించి పరిశ్రమలలో పెట్టుబడులను పెంచడం, ఉద్యోగావకాశాలను సృష్టించడం, మరియు ఆర్థిక వ్యవస్థను బలపరచడం కోసం ఉపయోగపడుతుంది.

భవిష్యత్తులో ఈ మౌలిక వనరుల సమర్థ వినియోగం, పరిశ్రమల అభివృద్ధి, మరియు దేశ స్వావలంబనలో కీలక పాత్ర పోషిస్తుంది. ప్రజలు మరియు పరిశ్రమలు కలిసి వనరులను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా దేశం స్థిరంగా ఎదుగుతుంది.

**19)ఉత్పత్తిలో యువత :**

భారతదేశంలో యువత ఆధారిత ఉత్పత్తి కార్యక్రమాలు దేశ ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన ప్రేరణగా నిలుస్తున్నాయి. యువత సృజనాత్మకతను, నైపుణ్యాలను ఉపయోగించి పరిశ్రమల్లో నూతన పద్ధతులు, ఉత్పత్తులు, సాంకేతిక పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ ప్రయత్నం ఉద్యోగావకాశాలను సృష్టించడం, దేశ పరిశ్రమలను విస్తరించడం, మరియు స్వయం సమర్థత పెంపొందించడంలో కీలకంగా ఉంది. యువతకు ఇలాంటి అవకాశాలు భవిష్యత్తులో దేశం స్వయం ఆధారితంగా ఉండడానికి శక్తివంతమైన ఆధారం ఇస్తాయి.

యువతకు ఇలాంటి అవకాశాలు భవిష్యత్తులో దేశ పరిశ్రమలను గ్లోబల్ స్థాయిలో నిలిపే సామర్థ్యాన్ని ఇస్తాయి. యువకులు తమ సృజనాత్మకతను వినియోగించి, దేశ అభివృద్ధిలో ప్రత్యక్ష భాగస్వామ్యాన్ని పొందవచ్చు. దేశం ఆర్థికంగా బలంగా నిలవడానికి యువత యొక్క కృషి అత్యంత కీలకం.

**20)భవిష్యత్తు దిశ :**

ప్రధాని ప్రసంగంలో భవిష్యత్తులో దేశం ఏ దిశలో నడవాలో వివరించారు. సాంకేతికత, పరిశ్రమ, శక్తి రంగాలలో నిరంతర అభివృద్ధి, యువతకు అవకాశాలు, మహిళా సాధన, మరియు సామాజిక సమూహాల బలోపేతం ముఖ్యంగా చెప్పబడ్డాయి. ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధి సాధించడం ద్వారా దేశం సామాజిక మరియు ఆర్థిక పరంగా మరింత బలంగా, స్వావలంబనతో, అంతర్జాతీయ స్థాయిలో గౌరవప్రదమైన దేశంగా నిలుస్తుంది. ప్రజలు, పరిశ్రమలు, ప్రభుత్వం కలిసి కలిసిన విధంగా ముందడుగు వేస్తే భవిష్యత్తులో భారత్ మరింత శక్తివంతమైన దేశంగా మారుతుంది.

భారతదేశం 79వ స్వాతంత్ర్య దినోత్సవం ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రసంగం ద్వారా దేశం సాధించిన పురోగతులు, సవాళ్లు, భవిష్యత్తు లక్ష్యాలను ప్రతి భారతీయుడికి స్పష్టంగా తెలియజేశారు. స్వాతంత్ర్య త్యాగాలను గుర్తుచేసి, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామ్యమవ్వాలని ప్రధాన మంత్రి సూచించారు.

ఆత్మనిర్భర భారత్ దృష్టి కేవలం ఒక విధానమే కాక, ప్రతి రంగంలో సమగ్ర అభివృద్ధికి, యువత, మహిళలు, పరిశ్రమలు, రైతులు కలసి పనిచేయడానికి మార్గదర్శకం. ఇది ప్రతి పౌరుడిలో బాధ్యత, దేశభక్తి, సృజనాత్మకతను ప్రేరేపిస్తుంది.


భారతదేశం గతం నుండి శక్తివంతమైన దేశంగా ఎదుగుతూ, భవిష్యత్తులో సాంకేతికత, పరిశ్రమ, శక్తి, అంతరిక్ష రంగాల్లో స్వావలంబన సాధించడం, ప్రపంచంలో గౌరవప్రదమైన స్థానం పొందడం సాధ్యమని ఈ ప్రసంగం మనకు చెబుతోంది. ప్రతి ఒక్కరు కలిసినప్పుడు, దేశం మరింత శక్తివంతం, సుస్థిరం, సమగ్ర అభివృద్ధితో ఎదుగుతుంది.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎటిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి**
**మెయిల్ : suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, AyyappaSociety Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## క్రేజీ క్యాష్.. పెరుగుతున్న చలామణీ నగదు



రిజర్వు బ్యాంకు లెక్కల ప్రకారం... 5 ఏళ్ల కిందటితో పోలిస్తే ప్రస్తుతం నకిలీ నోట్ల సంఖ్య పెరిగింది. 2020%-%21లో 2.08 లక్షల నకిలీ నోట్లను గుర్తిస్తే... 2024%-%25లో వాటి సంఖ్య 2.17 లక్షలకు పెరిగింది. ముఖ్యంగా రూ.500 (ఎమ్‌జీ కొత్త సిరీస్) అప్పట్లో 39 వేలకుపైగా ఉంటే... 5 ఏళ్ల తరవాత 1.17 లక్షలకు పైగా పెరగడం గమనార్హం.

మరోపక్క డిజిటల్ లావాదేవీలు రోజురోజుకీ కొత్త రికార్డులు సృష్టిస్తున్నా... దేశంలో చలామణీలో ఉన్న నగదు ఏటా పెరుగుతోంది. 2018తో పోలిస్తే 2024లో ఇది దాదాపు రెండు రెట్లు పెరగడం విశేషం. 2018లో రూ.18.29 లక్షల కోట్లు చలామణీలో ఉండగా, 2024 నాటికి ఇది రూ.35.11 లక్షల కోట్లకు చేరింది

2018 నాటికి భారతదేశంలో చలామణీలో ఉన్న నగదు మొత్తం రూ.18.29 లక్షల కోట్లుగా నమోదైంది. ఆ తర్వాతి సంవత్సరాల్లో ఇది స్థిరంగా పెరుగుతూ వచ్చింది. 2019లో రూ.21.36 లక్షల కోట్లకు, 2020లో రూ.24.47 లక్షల కోట్లకు చేరింది. 2021 నాటికి ఈ మొత్తం రూ.28.53 లక్షల కోట్లకు పెరిగింది. 2022లో ఇది రూ.31.33 లక్షల కోట్లకు, 2023లో రూ.33.78 లక్షల కోట్లకు పెరిగింది. చివరకు 2024 నాటికి చలామణీలో ఉన్న నగదు రూ.35.11 లక్షల కోట్లకు చేరింది. అంటే 2018తో పోలిస్తే 2024లో దాదాపు రెట్టింపు వృద్ధి నమోదైంది. ఇంతటి డిజిటల్ పురోగతికి మధ్య నగదు వినియోగం తగ్గకపోవడాన్ని పరిశీలకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. యూపీఐ, మొబైల్ వాలెట్లు, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటివి విస్తృతంగా ఉపయోగంలో ఉన్నా, నగదు లావాదేవీలపై ఆధారపడే వర్గాలు ఇంకా పెద్ద సంఖ్యలో ఉన్నాయని వారు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, చిన్న ముమ్మర వ్యాపారాలు నగదు ఆధారిత వ్యవస్థను కొనసాగిస్తున్నాయి.

## 1 రూపాయికే రోజు 2 జిబి డేటా..

**అన్‌లిమిటెడ్ కాల్స్‌తో బిఎస్ ఎన్ ఎల్ అదిరిపోయే ఆఫర్-భారత టెలికాం చరిత్రలో అతి తక్కువ ధర గల ప్రీపెయిడ్ ప్లాన్- 4జి నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను విస్తరించడానికి వేగవంతమైన చర్యలు**




ప్రభుత్వ యాజమాన్యంలోని టెలికాం ప్రొవైడర్ బిఎస్ ఎన్ ఎల్ ఢిల్లీలో తన 4 జి నెట్‌వర్క్‌ను సాఫ్ట్ లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. 4 జి సేవలు భాగస్వామి నెట్‌వర్క్ ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి. ఇది అవసరమైన కవరేజీని అందిస్తుంది. బిఎస్ ఎన్ ఎల్ ప్రకారం, "ఢిల్లీ సాఫ్ట్ లాంచ్ భాగస్వామి నెట్‌వర్క్ యాక్సెస్ అమరిక ద్వారా 4 జి -యూజ్-ఎ-సర్వీస్‌గా అందించబడింది. ఇది బిఎస్ ఎన్ ఎల్ సిమ్‌లతో అనుకూలమైన 4 జి పరికరాల్లో చివరి-మైలు రేడియో కవరేజీని అందిస్తుంది.

బిఎస్ ఎన్ ఎల్ దేశవ్యాప్తంగా 4 జి రోల్‌అవుట్ను పూర్తి చేయడానికి ఉద్దేశించబడింది. ఇది స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నిర్మించారు. బిఎస్ఎన్ఎల్ గతంలో తన 4 జి విస్తరణలో రూ.25,000 కోట్లు పెట్టుబడి పెట్టింది. 1 లక్ష మొబైల్ టవర్లను ఏర్పాటు చేసింది. ఈ ప్రాజెక్టులో ఎక్కువ భాగం టిసిఎస్, సి-డాట్ నేతృత్వంలోని కన్సార్టియంకు లభించింది. తన టెలికాం నెట్‌వర్క్‌ను మరింత పెంచడానికి కంపెనీ అదనంగా రూ.47,000 కోట్లు పెట్టుబడి పెట్టాలని యోచిస్తోంది.

బిఎస్ ఎన్ ఎల్ 'ఫ్రీడమ్ ఆఫర్' అనే అద్భుతమైన కొత్త ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీని ధర కేవలం 1 రూ.1. ఈ ఆఫర్‌తో కొత్త కస్టమర్లు ఒక నెల పాటు గొప్ప ప్రయోజనాలను పొందవచ్చు. కేవలం 1 రూ.తో వినియోగదారులు ప్రతిరోజూ 2జిబి హై-స్పీడ్ డేటా, భారతదేశంలోని ఏ ఫోన్‌కైనా అపరిమిత కాల్, ప్రతిరోజూ 100 ఉచిత టెక్ట్స్ సందేశాలను పొందుతారు.

ఈ ప్రత్యేక ఆఫర్ ఆగస్టు 1 నుండి ఆగస్టు 31 వరకు పరిమిత కాలం వరకు అందుబాటులో ఉంటుంది. భారతదేశంలోని అన్ని ప్రాంతాలలోని కొత్త కస్టమర్లకు అందుబాటులో ఉంటుంది. ఈ డీల్‌లో చేరడానికి మీరు కేవలం 1 రూపాయలకు కొత్త బిఎస్ ఎన్ ఎల్ సిమ్ కార్డ్‌ను కొనుగోలు చేయాలి. ఈ ఆఫర్ మొదటిసారి బిఎస్ ఎన్ ఎల్ లో సైన్ అప్ చేస్తున్న వారికి మాత్రమే. అంటే కొత్త సిమ్ కొనుగోలు చేస్తున్నవారికి. ఈ బెనిఫిట్స్ 30 రోజుల వరకు అందుబాటలో ఉంటాయి.

ఈ సరికొత్త ఆఫర్ భారత టెలికాం చరిత్రలో అతి తక్కువ ధర గల ప్రీపెయిడ్ ప్లాన్‌లలో ఒకటిగా నిలుస్తుంది. అంతే కాదు%ౕ% బీఎస్ఎన్ఎల్ తన 4జి నెట్‌వర్క్ మౌలిక సదుపాయాలను విస్తరించడానికి వేగవంతమైన చర్యలు చేపడుతోంది.

## రోజుకు జస్ట్ రూ. 2తో రూ. 15 లక్షలు పొందే ఛాన్స్

**-పోస్టాఫీస్ పథకం ఓ వరం**




కుటుంబానికి ఆర్థిక భద్రత ఎంతో అవసరం. ఆపదలు చెప్పి రావు కదా. నేడు పొదుపు చేసే ప్రతి రూపాయి ఆర్థిక అత్యవసర పరిస్థితుల్లో ఆదుకుంటుంది. అప్పుల ఊబిలో చిక్కుకోకుండా కాపాడుతుంది. అందుకే చాలా మంది జీవిత బీమా పాలసీలు, ప్రమాద బీమా పాలసీలను తీసుకుంటున్నారు. అయితే కొందరు ప్రీమియం ఎక్కువ కట్టాల్సి వస్తుందేమో అని పాలసీ తీసుకునేందుకు వెనకాడుతుంటారు. ఇలాంటి వారికోసం పోస్టాఫీస్ అద్భుతమైన ప్రమాద బీమా స్కీమ్ ను అందిస్తోంది. రోజుకు కేవలం రూ. 2 పొదుపు చేస్తే చాలు.. రూ. 15 లక్షల ప్రమాద బీమా పొందొచ్చు. మరి దీనికి అర్హులు ఎవరు? ఆ వివరాలు ఇప్పుడు చూద్దాం.

**రూ.755 ప్రీమియం పాలసీ**

హెల్త్ ప్లస్ పాలసీ కింద తపాలా శాఖ అందిస్తున్న ప్రీమియం పాలసీ. కేవలం రూ.755 సంవత్సరానికి చెల్లిస్తే చాలు, రూ.15 లక్షల కవరేజి లభిస్తుంది. నెలకు కేవలం రూ.62 చెల్లిస్తే సరిపోతుంది. అంటే దాదాపు రోజుకు రూ. 2 అన్నమాట. ఈ ప్రీమియం ద్వారా ప్రమాదం జరిగిన సందర్భంలో మరణం, శాశ్వత వైకల్యం వంటి సందర్భాల్లో పూర్తి కవరేజి పొందే ఛాన్స్ ఉంటుంది. పిల్లల వివాహాల కోసం కవరేజీ అందుకోవచ్చు. అలాగే యాక్సిడెంటల్ మెడికల్ రీయింబర్స్‌మెంట్ రూ. లక్ష, ఎముకలు విరిగిన సమయాల్లో రూ. 25 వేల వరకు లబ్ధి పొందే అవకాశం ఉంటుంది. పాలసీ దారు ఒకవేళ ఆసుపత్రిలో చేరితే వైద్య ఖర్చుల కోసం లక్ష రూపాయలు ఇస్తారు. ఆసుపత్రిలో, సాధారణ చికిత్స సమయంలో రోజుకు రూ.1000, ఐసీయూలో ఉంటే రోజుకు రూ.2 వేలు చెల్లిస్తారు. పాలసీదారు చేయి, కాలు విరిగిపోతే, బీమా కవరేజ్ కింద రూ.25,000 చెల్లిస్తారు. రోజుకు రూ. 1.50తో రూ. 10 లక్షల బీమా పొందొచ్చు. ఏడాదికి రూ. 549 ప్రీమియంతో అకాల మరణాలకు రూ.10 లక్షలు అందిస్తోంది. 18-65 ఏళ్ల వయసున్న వారు ఎవరైనా పోస్టాఫీస్ ప్రమాద బీమా పాలసీ తీసుకోవచ్చు. ఈ పాలసీలకు సంబంధించిన పూర్తి సమాచారం కోసం దగ్గర్లోని పోస్టాఫీస్ బ్రాంచ్ ను సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చు.

## పాపులర్ అవుతున్న వార్షిక టోల్ పాస్

**మొదటి రోజే 1.4 లక్షల మంది కొనుగోలు**

**ప్రతిసారి రీఛార్జ్, డబ్బులు చెల్లించే ఇబ్బంది ఉండదు.**




ఏడాది పాటు సుమారు200 ట్రిప్పులు టోల్ గేటు వద్ద ఆగకుండా వెళ్లవచ్చు వార్షికంగా తీసుకోవడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా దేశంలో రహదారులపై ప్రయాణం మరింత సులభం అయ్యింది. ఇప్పుడు టోల్ ప్లాజా గుండా వెళ్లాలంటే మరింత చౌకగా మారింది. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఇటీవల వార్షిక టోల్ ప్లాన్‌ను ప్రారంభించింది. ఈ విధానానికి దేశ వ్యాప్తంగా మంచి స్పందన వస్తోంది.దేశవ్యాప్తంగా ఉన్న దాదాపు 1,150 టోల్ ప్లాజాల వద్ద ఇది ఆగస్ట్ 15 నుంచి అమలులోకి వచ్చింది. మొదటి రోజే సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది ఈ వార్షిక టోల్ పాస్ కొనుగోలు చేసి, యాక్టివేట్ చేశారు. అలాగే 1.39 లక్షల టోల్ లావాదేవీలు కూడా నమోదయ్యాయి. తాజాగా కేంద్రం తీసుకువచ్చిన వార్షిక ప్లాన్ ఎంత పాపులర్ అయ్యిందో ఇట్టే తెలిసిపోతుంది.ఈ క్రమంలో రాజ్‌మార్గ్‌యాత్ర యాప్‌ని ఒక్కసారిగా 25 వేల మంది వరకు యూజర్లు వినియోగించినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఈ పాస్ ఉన్నవాళ్లకి టోల్ ఫీజు జీరో అని చెప్పే ఎ ఎం ఎస్ లు కూడా వస్తున్నాయి. దీని సమస్యల పరిష్కారం కోసం ప్రతి టోల్ ప్లాజాలో ఎన్ మెచ్ ఏఐ వార్షిక పాస్ ద్వారా ప్రతిసారి రీఛార్జ్, డబ్బులు చెల్లించే ఇబ్బంది ఉండదు. ఏడాది పాటు సుమారు200 ట్రిప్పులు టోల్ వదకద ఆగకుండా వెళ్లవచ్చు. వార్షికంగా తీసుకోవడం వల్ల పెద్ద మొత్తంలో డబ్బులు ఆదా అవుతాయి. ఒకే సారి చెల్లించి ఏడాది పాటు టెన్షన్ లేకుండా ప్రయాణించవచ్చు. ఇండియాలో ప్రస్తుతం 8 కోట్లకు పైగా ఫాస్ట్ ట్యాగ్ యూజర్లు ఉన్నారు. టోల్ గేట్ల వద్ద 98 శాతం వరకు డిజిటల్ ట్రాన్సాక్షన్లు జరుగుతున్నాయి. ఈ విధానం వల్ల టోల్ గేట్ల వద్ద వాహనాలు వేగంగా ముందుకు సాగుతున్నాయి.

## ఎస్ బిఐ పర్సనల్ లోన్ కొత్త స్కీమ్

**వడ్డీ 90పైసలు, రూ.50లక్షల బీమా - తక్కువ వడ్డీకే పర్సనల్ లోన్- పైగా అదిరిపోయే బెనిఫిట్స్ కూడా!**

దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్పెషల్ పర్సనల్ లోన్ స్కీమ్'ను ప్రవేశపెట్టింది. ఎస్‌బీఐలో శాలరీ అకౌంట్స్ ఉన్న అగ్నివీరుల కోసమే ఈ ప్రత్యేక పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ స్కీమ్ ద్వారా అగ్నివీరులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.4 లక్షల వరకు రుణాలు ఇస్తుంది. పైగా ప్రాసెసింగ్ ఫీజులను పూర్తిగా మాఫీ చేస్తుంది. ఇక రీపేమెంట్ వ్యవధి- 'అగ్నిపత్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్' వ్యవధితో సమానంగా ఉంటుంది.

**తక్కువ వడ్డీ రేటుకే రుణాలు**

ఎస్‌బీఐ ఈ పథకం కింద 2025 సెప్టెంబర్ 30 వరకు అగ్నివీరులకు కేవలం 10.50 శాతం ఫ్లాట్ వడ్డీ రేటుకే వ్యక్తిగత రుణాలు అందించనుంది.ఎస్‌బీఐ ఈ స్కీమ్‌ను తన 'డిఫెన్స్ శాలరీ ప్యాకేజ్' ఆధారంగా అందిస్తోంది. దీని ద్వారా 'డిఫెన్స్ పర్సనల్'కు జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఉచిత అంతర్జాతీయ గోల్డ్ డెబిట్ కార్డులు, దేశవ్యాప్తంగా ఎస్‌బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత ఏటీఎం




లావాదేవీలు, డెబిట్ కార్డుల వార్షిక నిర్వహణ ఛార్జీల మాఫీ అందిస్తోంది. వీటితో పాటు రూ.50 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా, రూ.1 కోటి విమాన ప్రమాద బీమా, రూ.50 లక్షల వరకు శాశ్వత వైకల్య కవరేజ్ మొదలైన ప్రయోజనాలను అందిస్తోంది.మన దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్‌బీఐకు- 2025 జూన్ నాటికి రూ.54.73 లక్షల కోట్ల డిపాజిట్ బేస్ ఉంది. అలాగే రూ.42.54 లక్షల కోట్ల అడ్వాన్స్‌లు ఉన్నాయి. భారత్‌లో దీనికి ఏకంగా 22,980 శాఖలు (బ్రాంచ్‌లు), 62,200 ఏటీఎంలు/ ఏడీడబ్ల్యూఎంలు, 76,800 కంటే ఎక్కువ బీసీ అవుట్‌లెట్‌లు ఉన్నాయి.

**అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ఇలా!**

ప్రభుత్వం 2022 జూన్ 15న అగ్నిపథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా పురుష, స్త్రీ అభ్యర్థులను అగ్నివీరులుగా నియమించుకోవచ్చు. వీరు నాలుగేళ్లపాటు సైన్యంలో సేవలు అందిస్తారు. 17.5 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సున్న యువతీయ-ువకులు అగ్నివీర్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.అగ్నివీరులుగా ఎంపికైన వారికి మొదటి సంవత్సరం ప్రతి నెలా రూ.30,000, రెండో ఏడాది రూ.33,000, మూడో సంవత్సరం రూ.36,500, నాలుగో ఏట రూ.40,000 చెల్లిస్తారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి గానూ సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి పోగవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జమ చేస్తుంది. రెండూ కలిసి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీ జతచేసి అగ్నివీరునికి అందిస్తారు. అయితే వీరికి పింఛను, గ్రాట్యుటీ వర్తించవు. ఎక్స్ సర్వీస్‌మెన్‌గానూ పరిగణించరు. కరవు భత్యం, మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ), పీఎఫ్ కూడా ఉండవు.

## జియోలో బెస్ట్ ప్లాన్.. కేవలం రూ.895 ప్లాన్‌తో 11 నెలల వ్యాలిడిటీ..

**కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ వంటి అవసరమైన అన్ని ప్రయోజనాలు-మిగిలిన సంస్థలకన్నా తక్కువకే ప్లాన్లు**

జియో తన వినియోగదారుల కోసం చాలా ప్లాన్‌లను కలిగి ఉంది. కస్టమర్ల సౌలభ్యం కోసం జియో తన రీఛార్జ్ ప్లాన్‌లను అనేక వర్గాలుగా విభజించింది. జియో ఇలాంటి అనేక ప్రీపెయిడ్ ప్లాన్‌లను కలిగి ఉంది. వీటిలో మీరు చాలా తక్కువ ధరకు అపరిమిత కాలింగ్, డేటా ప్రయోజనాలను పొందుతారు.

**జియో రూ. 900 కంటే తక్కువ ప్లాన్:**

ఇలాంటి యాక్సిడెంట్ మీరెప్పుడైనా చూశారా? సీసీటీవీలో రికార్డ్!

జియో ఈ ప్లాన్ దాదాపు ఒక సంవత్సరం చెల్లుబాటును అందిస్తుంది. దీని ధర రూ. 900 కంటే తక్కువ. ప్లాన్ ధర రూ. 895. ఈ ప్లాన్ రోజువారీ ఖర్చు కేవలం రూ. 2.66. అంటే మీరు రోజుకు రూ. 3 కంటే తక్కువ ఖర్చు చేయడం ద్వారా డేటా, %ూమీా%, కాల్స్ పొందవచ్చు.24 జిబి డేటాతో 336 రోజుల సర్వీస్ (28 రోజులకు 2జిబి %దీ%). ఇందులో 28 రోజులకు 50 ఎస్ఎంఎస్ లు, జియోటివి, జియో సినిమా మరియు జియో క్లౌడ్ లకు ఉచిత యాక్సెస్




కూడా ఉంటుంది . ఈ ప్లాన్ అరుదుగా రీఛార్జ్‌లను ఇష్టపడే, ప్రధానంగా కాలింగ్, ప్రాథమిక డేటా వినియోగంపై ఆధారపడే వినియోగదారుల కోసం రూపొందించింది.

**ఉచిత ఓటిటి తో జియో ప్లాన్స్:**

అనేక టెలికాం కంపెనీలు తమ ప్లాన్లలో ఉచిత ఓటిటి ప్రయోజనాన్ని అందిస్తున్నాయి. రిలయన్స్ జియో కూడా అలాంటి అనేక రీఛార్జ్ టారిఫ్‌లను అందిస్తోంది. మీరు నెట్‌ఫ్లిక్స్ నుండి అమెజాన్ ప్రైమ్, జియో హాట్‌స్టార్ వరకు ప్రతిదానికీ యాక్సెస్ పొందవచ్చు.

**జియో రూ.198 ప్లాన్**

ఇది జియో అత్యంత చౌకైన ప్లాన్. ఇది రోజుకు 2 బిజి డేటాతో వస్తుంది. ఈ ప్లాన్ కేవలం 14 రోజుల చెల్లుబాటుతో వస్తుంది. ఈ ప్లాన్ రోజుకు 2 జిబి డేటా, రోజుకు 100 ఎస్ఎంఎస్ లతో పాటు అపరిమిత కాల్స్ తో వస్తుంది. ఈ ప్లాన్ జియో టీవీ, జియో ఏఐ క్లౌడ్ లకు యాక్సెస్ అందిస్తుంది. ఈ ప్లాన్ అపరిమిత 5%+% డేటాతో వస్తుంది.

**రూ.200 లోపు జియో, ఎయిర్‌టెల్, విఐ బెస్ట్ ప్లాన్స్**

మీరు ప్రతి నెలా మొబైల్ రీఛార్జ్ కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయకూడదనుకుంటే కాలింగ్, డేటా, ఎస్ఎంఎస్ వంటి అవసరమైన అన్ని ప్రయోజనాలను కూడా పొందాలనుకుంటే ఈ ప్లాన్స్ గురించి తెలుసుకోండి. జియో, ఏయిర్ టెల్ , వి రూ. 200 కంటే తక్కువ ధరకే ఇటువంటి ప్రీపెయిడ్ ప్లాన్‌లను అందిస్తున్నాయి. ఇవి అపరిమిత కాలింగ్, రోజువారీ డేటా, ఎస్ఎంఎస్ , అనేక అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. తద్వారా మీరు మీ బడ్జెట్‌లో ఉత్తమ ఎంపికను ఎంచుకోవచ్చు.

## ఇకపై జీఎస్టీలో రెండే శ్లాబు రేట్లు!

**జీఎస్టీలో 5 శాతం, 18 శాతం శ్లాబ్‌లే ఉంటాయా? -పలువస్తువుల ధరలు తగ్గుతాయని అంచనా**

అగ్రరాజ్యం అమెరికా దిగుమతి సుంకాల బాదుడు నేపథ్యంలో దేశీయంగా వస్తు, సేవల వినియోగాన్ని పెంచాలని భారత సర్కారు నిర్ణయించింది. నిత్యావసరాలపై జీఎస్టీని తగ్గిస్తామని ప్రధాని మోదీ ప్రకటించారు. ఇందుకోసం వస్తు,సేవల పన్ను (జీఎస్టీ) వ్యవస్థలో సమూల సంస్కరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇకపై సింపుల్‌గా 'స్టాండర్డ్' (5 శాతం), 'మెరిట్' (18 శాతం) అనే రెండు జీఎస్టీ శ్లాబ్‌లతో సరిపెట్టాలని యోచిస్తోంది. దేశంలో విక్రయమయ్యే 7 వస్తువులపై మాత్రం 40 శాతం జీఎస్టీని విధించాలని భావిస్తోంది. 12 శాతం జీఎస్టీ శ్లాబ్‌ను తొలగిస్తారని, అందులోని 99 శాతం వస్తు,సేవలను 5 శాతం శ్లాబ్‌లోకి చేరుస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి. 28 శాతం శ్లాబ్‌లోని 90 శాతం వస్తు,సేవలను 18 శాతం శ్లాబ్‌లోకి తీసుకొస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈ అంశాలపై సెప్టెంబరులో జరగనున్న జీఎస్టీ మండలి సమావేశాల్లో కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఇంతకీ జీఎస్టీ 2.0 వల్ల ఎవరికి లాభం? ఏయే వస్తు, సేవల ధరలు దిగొస్తాయి? తెలుసుకుందాం.

**జీఎస్టీ శ్లాబ్‌లలో జరిగే మార్పు ఇదేనా?**

ఈ ఏడాది అక్టోబరు 20న భారతీయులు జరుపుబోయే దీపావళి పండుగ చాలా స్పెషల్. ఎందుకంటే అప్పటికల్లా దిద్దుబాటు చేసిన సమర్థమైన జీఎస్టీ వ్యవస్థ అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. పేద, మధ్యతరగతి వర్గాలు నిత్యం వినియోగించే వస్తు,సేవలపై భారీ జీఎస్టీ బాదుడు లేని రీతిలో ఆ వ్యవస్థ ఉండనుంది. ఫలితంగా అరకొర ఆదాయాలు/వేతనాలు కలిగిన కోట్లాది కుటుంబాలపై ఆర్థిక వెలుగులు ప్రసరించనున్నాయి. వాళ్లు చౌక రేట్లకు నిత్యావసరాలను కొనే అవకాశం దక్కుతుంది. జీఎస్టీలో 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబ్‌లే మిగులుతాయని, మిగతా శ్లాబ్‌లను తొలగిస్తారని సంబంధిత వర్గాలు అంటున్నాయి. పొగాకు వంటి 7 వస్తువులకు మాత్రం 40 శాతం జీఎస్టీ వర్తిస్తుందని చెబుతున్నారు. ఈ లెక్కన 12 శాతం జీఎస్టీ శ్లాబ్, 28 శాతం జీఎస్టీ శ్లాబ్ అంతర్ధానం కానున్నాయి. 12 శాతం జీఎస్టీలోని చాలా వరకు వస్తువులు 5 శాతం శ్లాబ్‌లోకి, 28 శాతం జీఎస్టీలోని చాలావరకు వస్తువులు 18 శాతం శ్లాబ్‌లోకి వచ్చి చేరొచ్చని అంచనా




వేస్తున్నారు.

**3 అంశాల ప్రాతిపదికన జీఎస్టీ సంస్కరణలు**

క్షేంద్ర సర్కారు చేయబోతున్న జీఎస్టీ సంస్కరణలకు 3 అంశాలు ప్రాతిపదికలుగా నిలుస్తున్నాయని ఆర్థిక నిపుణులు అంటున్నారు. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు, జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ, జన జీవన సౌలభ్యాన్ని పెంచడం అనే అంశాల ప్రాతిపదికన జీఎస్టీ వ్యవస్థను ప్రక్షాళన చేయ-ుబోతున్నారు. 'ఆత్మ నిర్భర్ భారత్' లక్ష్యానికి ఊతమిచ్చేలా ఈ సంస్కరణలు ఉంటాయని పరిశీలకులు అంచనా వేస్తున్నారు.

1. జీఎస్టీలో నిర్మాణాత్మక సంస్కరణలు : నిర్మాణాత్మక సంస్కరణల్లో భాగంగా ప్రస్తుత జీఎస్టీ వ్యవస్థలో ప్రాథమిక మార్పులు చేస్తారు. దీర్ఘకాలంలో ఆర్థిక వ్యవస్థ పనితీరును, సామర్థ్యాన్ని మెరుగుపర్చడమే వీటి లక్ష్యం. దేశంలోని వివిధ వస్తు,సేవల మార్కెట్లు ఎలా పనిచేస్తాయి? వాటిలో వ్యాపారాల నియంత్రణ ఎలా జరుగుతుంది? ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వం పాత్ర ఎలా ఉంటుంది? అనే అంశాలు దీని పరిధిలోకి వస్తాయి. దీంతోపాటు పలు రంగాల్లో ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్‌ను కూడా దిద్దుబాటు చేస్తారు. వీటితో ముడిపడిన కేటగిరీలను సవ్యంగా, సక్రమంగా వర్గీకరిస్తారు. ముడి సరుకులు, సేవలపై విధించే 'ఇన్‌పుట్ ట్యాక్స్ రేటు' అనేది వస్త్రాల వంటి ఫినిష్డ్ ఉత్పత్తులపై విధించే 'ఔట్ పుట్ ట్యాక్స్ రేటు' కంటే ఎక్కువగా ఉంటే ఇన్వర్టెడ్ డ్యూటీ స్ట్రక్చర్ ఏర్పడినట్టుగా భావిస్తారు.

2. జీఎస్టీ రేట్ల హేతుబద్ధీకరణ : దేశంలోని సామాన్య ప్రజలు ఎక్కువగా వినియోగించే వస్తు,సేవలపై పన్నులను తగ్గించనున్నారు. దీనివల్ల ఆయా వస్తు,సేవలు ఉండే కేటగిరీల జీఎస్టీ శ్లాబ్ రేట్లు తగ్గుతాయి. ఫలితంగా ఆయా వస్తు,సేవల మార్కెట్ రేట్లలో స్థిరత్వం వస్తుంది.

3. జన జీవన సౌలభ్యం : జీఎస్టీ రేట్లను తగ్గించడం వల్ల దేశంలోని జన జీవన సౌలభ్యం పెరుగుతుంది. వారు తక్కువ రేట్లకే నిత్యావసరాలను పొందుతారు. ఫలితంగా దేశంలోని వస్తు, ఉత్పత్తుల వినియోగ మార్కెట్ బాగా విస్తరిస్తుంది. దీంతోపాటు దేశంలో స్టార్టప్‌ల ఏర్పాటుకు అవసరమైన రిజిస్ట్రేషన్ ప్రక్రియను సరళతరం చేస్తారు. ప్రీ-ఫిల్డ్ రిటర్నుల దాఖలును అనుమతిస్తారు. వాటికి త్వరితగతిన రీఫండ్ అందే ఏర్పాట్లు చేస్తారు.

జీఎస్టీ సంస్కరణలతో ఎవరికి లాభం ?

సమాజంలోని అన్ని వర్గాల వారు జీఎస్టీ సంస్కరణలతో లబ్ధి పొందుతారు. ప్రత్యేకించి పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. వారి కొనుగోలు శక్తి పెరుగుతుంది.

నిత్యావసర వస్తు, ఉత్పత్తుల తయారీ, విక్రయ మార్కెట్ జోరును అందుకుంటుంది.

దేశంలోని చిన్న, మధ్యతరహా వ్యాపారాలకు, ఎంఎస్ఎంఈలకు, స్టార్టప్‌లకు ప్రోత్సాహకర వాతావరణం ఏర్పడుతుంది.కొత్త స్టార్టప్‌ల ఏర్పాటు ప్రక్రియ మరింత సులభతరం అవుతుంది.అన్ని రకాల వ్యాపార సంస్థలు రిటర్న్‌లను సమర్పించే ప్రక్రియ సులభతరం అవుతుంది.

వాటికి ఆటోమేటెడ్ పద్ధతుల్లో రీఫండ్ వేగంగా అందుతుంది. మాన్యువల్ అవాంతరాలు దూరం అవుతాయి.వ్యాపారాల్లో ఉత్పత్తి ప్రక్రియకు సంబంధించిన ముడి సరుకులు, మూలధన సరుకులకు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వర్తిస్తుంది. వ్యాపార సంస్థలు జీఎస్టీ పోర్టల్ ద్వారా దీని రీఫండ్ కోసం అప్లై చేసుకోవచ్చు. జీఎస్టీ సంస్కరణలు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌కు సంబంధించి ప్రభుత్వం చేయాల్సిన రీఫండ్ బకాయిలను తగ్గిస్తాయి.


**ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై జీఎస్టీ తగ్గింపు ?**

ఆరోగ్య బీమా, జీవిత బీమా పాలసీలపై ప్రస్తుతం విధిస్తున్న 18 శాతం జీఎస్టీని 5 శాతానికి తగ్గిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి.

దీనివల్ల దేశ ప్రజలు చౌకగా ఆరోగ్య బీమా పాలసీలను పొందేందుకు మార్గం సుగమం అవుతుంది. ఫలితంగా ఎంతో ఖరీదైన అత్యవసర వైద్యసేవలు ప్రతీ ఒక్కరికీ చేరువ అవుతాయి. పర్యవసానంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ప్రజా వైద్య వ్యయాల భారం తగ్గిపోతుంది. దేశంలోని బీమా రంగం రాకెట్ వేగంతో పురోగమించేందుకు ఈ సంస్కరణ బాటలు వేస్తుంది. భారత్‌లోని వాహన, రియల్ ఎస్టేట్, హెూటల్స్, టూరిజం రంగాలు కూడా తమకు ఇదే విధమైన ఊరట లభిస్తుందనే ఆశాభావంతో ఉన్నాయి.

## యూపీఐ యూజర్లకు అలర్ట్..

**అక్టోబర్ 1 నుంచి 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ తెరమరుగు**



యూపీఐ యాప్స్‌లో కనిపించే 'మనీ రిక్వెస్ట్' ఆప్షన్ త్వరలో కనుమరుగుకానుంది. అక్టోబర్ 1 నుంచి ఈ ఫీచర్ యూపీఐలో అందుబాటులో ఉండదు. ఈ ఫీచర్ ద్వారా ఎలాంటి లావాదేవీలను ప్రోసెస్ చేయొద్దని ఆర్బీఐ బ్యాంకులను ఇప్పటికే ఆదేశించింది. ఈ ఫీచర్ కారణంగా పలువురు సైబర్ మోసాల బారిన పడ్డ ఘటనలు వెలుగు చూడటంతో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

**ఏమిటీ ఫీచర్..**

వాస్తవానికి సదుద్దేశంతోనే ఈ ఫీచర్‌ను ప్రారంభించారు. ఫ్రెండ్స్, లేదా సహోద్యోగులను డబ్బులు అడగాల్సిన సందర్భాల్లో మర్యాదగా ఓ చిన్న రిక్వెస్ట్‌ను ఈ ఫీచర్ ద్వారా పంపించొచ్చు. నేరుగా డబ్బులు ఇవ్వాలని అడగడం మొహమాటం అనుకుంటే ఈ ఫిచర్‌తో అవతలి వారికి సున్నితంగా డబ్బుల విషయాన్ని గుర్తు చేయొచ్చు.యూపీఐ సేవలు మరింతగా విస్తృతమయ్యేందుకు ఉద్దేశించిన ఈ ఫీచర్‌ను మోసగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుని డబ్బులు దండుకోవడం ప్రారంభించారు. అమాయకులను టార్గెట్ చేస్తూ మనీ రిక్వెస్టులను పంపించేవారు. ఈ ఫీచర్‌పై అంతగా అవగాహన లేని వారందరూ తెలియక స్క్రీన్‌పై స్వైప్ చేసే సరికి డబ్బులు బదిలీ అయిపోయేవి. మోసం జరిగినట్టు తెలిశాక లబోదిబోమనడం మినహా మరో మార్గం ఉండేది కాదు.ఈ నేపథ్యంలో యూపీఐకి మనీ రిక్వెస్ట్ ఫీచర్ భద్రతాపరంగా ఓ బలహీనమైన ఆప్షన్‌గా మారింది. దీన్ని సరిదిద్దకపోతే మరిన్ని సమస్యలు వచ్చే అవకాశం ఉండటంతో రంగంలోకి దిగిన ఆర్బీఐ ఈ ఫీచర్‌కు ఫుల్ స్టాప్ పెట్టేందుకు నిర్ణయించింది. ఈ మేరకు బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, యూపీఐ యాప్స్‌కు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. వ్యక్తుల మధ్య నేరుగా బదిలీలకు (పీ2పీ) ఉద్దేశించిన మనీ రిక్వెస్ట్ ద్వారా ఎటువంటి లావాదేవీలను అక్టోబర్ 1 నుంచి అనుమతించొద్దని పేర్కొంది.

**యూజర్లపై ప్రభావం ఎంత..**

ఈ ఫీచర్ తెరమరుగైనా యూజర్లపై పెద్దగా ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. ఇకపై డబ్బు ట్రాన్స్‌ఫర్స్ అన్నీ యూపీఐ ఐడీ లేదా ఫోన్ నెంబర్ ద్వారానే చేయాల్సి ఉంటుంది. అంటే.. యూపీఐలోని ఇతర ఫీచర్‌లు అన్నీ యథాతథంగా కొనసాగుతాయి. క్యూఆర్ కోడ్స్, డెలివరీ యాప్స్, యూపీఐ ఐడీ ద్వారా ఎప్పటిలాగే చెల్లింపులు చేసుకోవచ్చు.

## డియర్ ట్రేడర్స్.. జీరోధా కొత్త ఫీచర్..

**ఇకపై వాట్సాప్‌లో కైట్ బ్యాకప్ సర్వీస్!**





దేశంలోని ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ సంస్థ జీరోధా తన వినియోగదారుల కోసం కైట్ బ్యాకప్ అనే ప్రత్యేక ఎమర్జెన్సీ మోడ్‌ను ప్రారంభించింది. ఇది వాట్సాప్ ద్వారా పనిచేస్తుంది. ప్రధాన ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్ కైట్‌లో సాంకేతిక సమస్యలు లేదా అవుటేజ్ ఎదురైనప్పుడు, ఈ సదుపాయం ద్వారా ట్రేడర్లు తమ పొజిషన్లను క్లోజ్ చేయడం, పెండింగ్ ఆర్డర్లను రద్దు చేయడం చేయగలరు.ఆన్‌లైన్ ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు స్టాక్ ఎక్స్ఛేంజీలతో లీజ్ లైన్ల ద్వారా కనెక్ట్ కావడం నుంచి.. పలు క్లౌడ్ ఇంకా ఫిజికల్ డేటా సెంటర్లలో ఆపరేట్ అవ్వడం వరకు, అనేక సాంకేతిక వ్యవస్థలపై ఆధారపడతాయి. ఈ చైన్‌లో ఏ చిన్న లోపం వచ్చినా సేవలు అంతరాయం కలుగుతాయి. అందువల్ల బ్యాకప్ సిస్టమ్స్ చాలా కీలకం. ఇకపోతే, భారతీ-య మార్కెట్ నిబంధనలు బ్రోకర్లకు విస్తృతమైన బ్యాకప్ సిస్టమ్స్ ఉంచడం తప్పనిసరి చేస్తాయి. అయితే, కైట్ బ్యాకప్ ఈ నియమాలకు మించి వినియోగదారులకు అదనపు రక్షణను ఇస్తుందని జీరోధా చెబుతోంది. ఇది అమెజాన్ %ూాబౌ% (అమెజాన్ ఎడబ్ల్యుఎస్), క్లౌడ్‌ఫ్లేర్ వంటి ప్రధాన హెూస్టింగ్ భాగస్వాముల నుండి అలాగే కైట్ వెబ్, మొబైల్ యాప్ నుండి పూర్తిగా స్వతంత్రంగా పనిచేస్తుంది. ఇక ఈ కొత్త సదుపాయంపై జీరోధా సహ వ్యవస్థాపకుడు నితిన్ కమత్ మాట్లాడుతూ.. ట్రేడింగ్ ప్లాట్‌ఫారమ్‌లు చాలా క్లిష్టమైనవి. ఎక్స్ఛేంజ్ కనెక్షన్ నుంచి క్లౌడ్ సర్వర్‌వరకు ఏ చిన్న లోపం వచ్చినా సమస్యలు వస్తాయి. మేము ఎన్నో భద్రతా చర్యలు తీసుకున్నప్పటికీ, ఇంకా అప్రమత్తంగానే ఉంటాము. అందుకే వాట్సప్ ద్వారా పూర్తిగా స్వతంత్రంగా పనిచేసే ఈ కొత్త ఎమర్జెన్సీ మోడ్‌ను రూపొందించామని తెలిపారు. అలాగే, మార్కెట్ అవర్స్‌లో ఏదైనా పెద్ద సాంకేతిక లోపం వల్ల కైట్ వెబ్, మొబైల్ యాప్ రెండూ పనిచేయకపోతే ఈ మోడ్ ద్వారా ఆర్డర్లు రద్దు చేయడం, పొజిషన్లు క్లోజ్ చేయడం సాధ్యమవుతుందని చెప్పారు.

ఇక ఈ కైట్ బ్యాకప్ ఎలా ఉపయోగించాలి? అనే కదా మీ ప్రశ్న.. లాగండి అక్కడికి వస్తున్నాం.. ఈ కింద తెలిపిన సూచనలను పాటిస్తే సులువుగా మీరు ఈ సేవలను **పొందవచ్చు. మరి అవేంటంటే..**

1. మొదట o91 99644 52020 అనే నెంబర్ ను మీ ఫోన్ కాంటాక్ట్స్‌లో సేవ్ చేయండి. 2. ఆ తర్వాత ఆ నెంబర్ తో వాట్సాప్ చాట్ ను ప్రారంభించండి.. ఈ నంబర్‌కి "హాయ్" అని పంపండి. 3. ఆ తర్వాత అక్కడ ప్రాంప్ట్ వచ్చినప్పుడు మీ జెరోధా యూజర్ ఐడి, పాన్ డీటెయిల్స్ ఇవ్వండి. 4. దానితో మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ కు ఎస్ఎంఎస్ ద్వారా వచ్చిన ఓటీపీ ను నమోదు చేసి ప్రాసెస్ పూర్తి చేయండి.ఈ సేవకు ఎలాంటి అదనపు ఖర్చు లేదు. అనుకోని సాంకేతిక సమస్యల సమయంలో వినియోగదారులకు సేవలను కలిగించడమే ఈ సదుపాయం ఉద్దేశమని కమత్ తెలిపారు.

## గోల్డ్ ధరలు మళ్లీ తగ్గినయ్

**నేడు తులం గోల్డ్ ధర రూ. 60 తగ్గింది-కిలో సిల్వర్ ధర రూ. 100 పెరిగింది**




గోల్డ్ కొనాలనుకునే వారికి బిగ్ రిలీఫ్. గత కొన్ని రోజులుగా పసిడి ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. నేడు మళ్లీ బంగారం ధరలు తగ్గాయి. నేడు తులం గోల్డ్ ధర రూ. 60 తగ్గింది. కిలో సిల్వర్ ధర రూ. 100 పెరిగింది. హైదరాబాద్ లో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.10,118, 22 క్యారెట్ల బంగారం ధర (1 గ్రాము) రూ.9,275 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 50 తగ్గింది. దీంతో రూ.92,750 వద్ద అమ్ముడవుతోంది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 60 తగ్గింది. దీంతో రూ. 1,01,180 వద్ద ట్రేడ్ అవుతోంది. విజయవాడ, విశాఖ పట్నంలో కూడా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 92,900 వద్దకు చేరింది. 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,01,330 వద్ద ట్రేడ్ అవుతోంది. హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో ఈ రోజు కిలో వెండి ధర రూ. 1,26,200 వద్ద అమ్ముడవుతోంది. ఢిల్లీలో కిలో సిల్వర్ ధర రూ. 1,16,200 వద్ద ట్రేడ్ అవుతోంది.


## వినియోగదారులకు స్విగ్గీ షాక్

**భారీగా ప్లాట్‌ఫారమ్ ఫీజు పెంపు!**

భారత ఆన్‌లైన్ ఫుడ్ ఆర్డరింగ్ అండ్ డెలివరీ సంస్థ స్విగ్గీ కొన్ని ప్రాంతాల్లో ప్లాట్‌ఫారమ్ ఫీజును 17% పెంచి రూ.14 గా నిర్ణయించింది. అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఈ నిర్ణయం అమలు చేస్తోందని సమాచారం. ఈ పెంపు తాత్కాలికం మాత్రమేనని, పండుగ సీజన్‌లో పెరిగిన డిమాండ్ కారణంగా తీసుకున్న చర్య అని సంస్థ తెలిపింది. 2023లో మొదట ఈ ఫీజు కేవలం రూ.2 మాత్రమే ఉండగా, ఇప్పుడు అది 600% పెరిగింది. మరోవైపు, జొమాటో మాత్రం తన ప్లాట్‌ఫారమ్ ఫీజును రూ.10 వద్ద స్థిరంగా ఉంచింది. 2024 చివరి నుండి ఫుడ్ డెలివరీ, క్విక్ కామర్స్ రంగంలో ప్లాట్‌ఫారమ్ లేదా హ్యాండ్లింగ్ ఫీజులు క్రమంగా పెరుగుతున్నాయి. ప్రస్తుతం చాలా సంస్థలు ఒక్కో ఆర్డర్‌పై రూ.9 నుంచి 15 వసూలు చేస్తున్నాయి. ఇది సగటు ఆర్డర్ విలువలో 1 నుండి 3 శాతం వరకూ ఉంటుంది. ఈ ఫీజులు వినియోగదారుడు ప్రాంతాన్ని బట్టి మారుతాయి. గతంలో కస్టమర్లను ఆకర్షించడానికి భారీగా ఖర్చు చేసిన ఈ సంస్థలు, ఇప్పుడు లాభాలను పెంచుకోవడానికి ఫీజుల పెంపుపై దృష్టి పెట్టాయి.



ప్రతీకారం ద్వారా పగ నిర్మూలనం కాదు రాజాజీ



అందానికీ, కళ్ళకీ అవినాభావ సంబంధం ఉంటుంది - ప్రేంచంద్



ఇతరులతో పంచుకున్నప్పుడూ తరగకుండా పెరిగేది ప్రేమ ఒక్కటే - రికార్డో హక్.

# న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం

- రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టు గడువుపై కేంద్రం స్పందన - సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు అందజేత
- సభలు ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి గడువు విధించొద్దు
- ఇప్పటికే గడువు నిర్దేశించిన జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్లతో కూడిన ధర్మాసనం
- లోపాలుంటే రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలన్న కేంద్రం



న్యూఢిల్లీః శాసనసభలు ఆమోదించిన బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు వారిని నిర్దేశించవచ్చా అనే అంశంపై తమ అభిప్రాయాలు తెలియజేయాలని సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. దీనిపై కేంద్రం ప్రభుత్వం స్పందిస్తూ సుప్రీంకోర్టుకు లిఖిత పూర్వక వివరాలు పంపించినట్లు తెలుస్తోంది. ఆ వివరాలు తాజాగా బయటకు వచ్చాయి. అందులో రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టుకు ఉండదని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.

శాసనసభలు ఆమోదించిన బిల్లులను క్లియర్ చేయడానికి రాష్ట్రపతి, గవర్నర్లపై గడువు విధించవద్దని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. ఇది మునుపటి సుప్రీంకోర్టు ఆదేశానికి భిన్నంగా ఉంది. శాసనసభ ఆమోదించిన బిల్లులపై నిర్ణయం తీసుకోవడానికి రాష్ట్రపతికి మూడు నెలల గడువు, గవర్నర్లకు ఒక నెల గడువును ఏప్రిల్లో న్యాయమూర్తులు జేబీ పార్దివాలా, ఆర్ మహదేవన్లతో కూడిన ధర్మాసనం నిర్దేశించింది.

అయితే ఈ సందర్భంగా బిల్లులను గవర్నర్లు, రాష్ట్రపతి నిర్దిష్ట గడువులోగా ఆమోదించాలంటూ కోర్టులు నిర్దేశించవచ్చా అనే విషయంపై అభిప్రాయాలను సుప్రీం కోర్టుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తెలియజేయాలని అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. ఈ అంశంపై కేంద్రం సుప్రీం కోర్టుకు లిఖితపూర్వక వివరాలు సమర్పించిందని ఎన్డీటీవీ పేర్కొంది. రాష్ట్రపతి, గవర్నర్ల ఆమోదానికి గడువు విధించే అధికారం కోర్టులకు లేదని కేంద్రం తెలిపింది. కొన్ని విషయాల్లో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే రాజ్యాంగపరంగా గందరగోళం తలెత్తే అవకాశం ఉందని స్పష్టం చేసింది. బిల్లుల ఆమోద ప్రక్రియ అమలులో కొన్ని పరిమిత సమస్యలు ఉన్నప్పటికీ.. గడువు విధించడం వల్ల రాష్ట్రపతి, గవర్నర్లు పదవిని తగ్గించినట్టుగా అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా లిఖితపూర్వక వివరాల్లో పేర్కొన్నారు. గవర్నర్, రాష్ట్రపతి కార్యాలయాలు ప్రజాస్వామ్య పాలన యొక్క ఉన్నత ఆదర్శాలను సూచిస్తాయని చెప్పారు. ఏవైనా లోపాలు ఉంటే అనవసరమైన న్యాయ జోక్యాల ద్వారా కాకుండా రాజ్యాంగ యంత్రాంగాల ద్వారా సరిదిద్దుకోవాలని ఈ మేరకు కేంద్రం పేర్కొంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 200 ప్రకారం.. గవర్నర్ శాసనసభ సమర్పించిన బిల్లులకు ఆమోదం తెలియజేయవచ్చు. రాష్ట్రపతి పరిశీలనకు వాయిదా వేయవచ్చు లేదా రిజర్వ్ చేయవచ్చు. పునఃపరిశీలన కోసం దానిని సభకు తిరిగి పంపవచ్చు, కానీ మళ్ళీ ఆమోదం పొందితే, గవర్నర్ సమ్మతిని నిలిపివేయకూడదు. రాజ్యాంగానికి రాష్ట్ర విధాన సూత్రాలకు విరుద్ధంగా, జాతీయ ప్రాముఖ్యత కలిగిన బిల్లును రాష్ట్రపతి పరిశీలనకు రిజర్వ్ చేయడాన్ని కూడా గవర్నర్ ఎంచుకోవచ్చు.

**అసలేం జరిగిందంటే?**

తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆమోదించకుండా తన వద్ద ఉంచుకోవడం సరికాదని కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది. ఈ క్రమంలోనే 415 పేజీల తీర్పును వెలువరించిన సర్వోన్నత న్యాయస్థానం, రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో లేకుంటే తిప్పి పంపించడమో చేయాలని సూచించింది. ఒకవేళ బిల్లులను వెనక్కి తిప్పి పంపితే ఎందుకు ఎలా చేశారనే కారణాలు కూడా చెప్పాలని వ్యాఖ్యానించింది. అంతే కాకుండా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సుప్రీంకోర్టును ఆశ్రయించవచ్చని రాష్ట్రాలకు చెప్పింది. గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని పేర్కొంది. రాజ్యాంగ అధికరణం 142 ద్వారా అలాంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని తెలిపింది.

అయితే ఈ అంశంలో గవర్నర్తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించడంపై భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము స్పందించారు. రాజ్యాంగంలోని 143(1) అధికరణం ద్వారా సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకొని 14 కీలక ప్రశ్నలను సుప్రీంకోర్టును అడిగారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని ప్రశ్నించారు. అనంతరం దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం గడువు విధింపుపై అభిప్రాయాలు తెలియజేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

గడువుపై గతంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్పందించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధన లేనప్పుడు సుప్రీం కోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని అడిగారు. జూలైలో భారత ప్రధాన న్యాయమూర్తి బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేసింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లిఖితపూర్వక వాదనలను సమర్పించాలని ఆదేశించింది

## ఓట్ల చోరీపై 'లాపతా ఓటు' వీడియో

### విడుదల చేసిన రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు' (ఓట్లు కోల్పోయిన) అనే టైటిల్తో వీడియోను ఎక్స్లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్లో ఓ వ్యక్తి తన ఓటు చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియో ముగుస్తుంది.

దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్లో పోస్టు చేస్తూ.. "ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే " అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు.ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్ను ప్రారంభించింది.

## జెలెన్స్కీతో ట్రంప్ ఫోన్ కాల్..

### సోమవారం మరో భేటీ



వాషింగ్టన్ : ఉక్రెయిన్తో కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలకడంలో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధ్యక్షుడు పుతిన్ అలాస్కాలో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ , యూరోపియన్ నేతలతో ట్రంప్ ఫోన్లో మాట్లాడారు. ఈ క్రమంలోనే సోమవారం జెలెన్స్కీ, ట్రంప్ వాషింగ్టన్లో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. వైట్హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ ఈ విషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం విమానంలో తిరుగు ప్రయాణం చేస్తూ.. ట్రంప్ ఈ కాల్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్స్కీ ఎక్స్ వేదికలో ధ్రువీకరించారు. ట్రంప్తో గంటన్నరకు పైగా ఫోన్లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామనే విషయాన్ని పునరుద్ఘాటించానని చెప్పారు. పుతిన్తో సమావేశంలో చర్చించుకున్న ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు పేర్కొన్నారు.

త్రైపాక్షిక సమావేశంపై ట్రంప్ చేసిన ప్రతిపాదనకు తాను మద్దతిస్తున్నట్లు వెల్లడించారు. కీలక అంశాలపై చర్చించుకునేందుకు అది మంచి వేదిక అవుతుందన్నారు. పరిస్థితులను చక్కదిద్దే బలం అమెరికాకు ఉందని ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. సోమవారం వాషింగ్టన్ డీసీలో ట్రంప్తో సమావేశం కానున్నట్లు పేర్కొన్నారు. యుద్ధాన్ని నిలువరించే అన్ని విషయాలపై అక్కడ చర్చిస్తానన్నారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్స్కీ కృతజ్ఞతలు తెలిపారు. అలాస్కా వేదికగా ట్రంప్, పుతిన్లు భేటీ అయ్యి రెండున్నర గంటలకు పైగా చర్చించారు. అయినప్పటికీ ఎలాంటి ఒప్పందం కుదరలేదు. అయితే, చర్చలు సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ సమావేశం అనంతరం ట్రంప్ ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ.. ఒప్పందంపై నిర్ణయం జెలెన్స్కీ చేతుల్లోనే ఉందన్నారు. డీల్ కుదుర్చుకోవాలని తాను సూచిస్తానన్నారు.



# డిజిటల్ అక్షరాస్యతలో కేరళ ఫస్ట్

- దేశంలోనే తొలి పూర్తి స్థాయిలో విజయం అందుకున్న రాష్ట్రం
- ఇప్పటికే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగా పేరు
- 21న అధికారికంగా ప్రకటించనున్న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్
- డిజి కేరళం- ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయి
- యూట్యూబ్, సోషల్ మీడియా వాడకం ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాకింగ్ ఆపరేషన్స్ పై శిక్షణ

తిరువనంతపురం : దేశంలోనే వందశాతం అక్షరాస్యత కలిగిన రాష్ట్రం కేరళ మరో అరుదైన ఘనత సాధించింది. త్వరలోనే వందశాతం డిజిటల్ అక్షరాస్యత కలిగిన రాష్ట్రంగాను అవతరించనుంది. దీనిని ఆగస్టు 21న కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిరువనంతపురములో అధికారికంగా ప్రకటించనున్నారు. డిజి కేరళం– ఫుల్ డిజిటల్ లిటరసీ ప్రాజెక్ట్ ఆధారంగా ఈ మైలురాయిని అందుకుంది. వయసు, విద్య, ఆర్థిక స్థితి సంబంధం లేకుండా ప్రతి ఒక్క పౌరుడికి డిజిటల్ టెక్నాలజీ ప్రయోజనాలు అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

తిరువనంతపురంలోని పుల్లంపుర పంచాయితీ ఆదర్శంతో ఈ ప్రాజెక్టు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టింది కేరళ. ఇది దేశంలోనే తొలి పూర్తి స్థాయి డిజిటల్ అక్షరాస్యత కలిగిన గ్రామంగా ఖ్యాతి గడించింది. దీనిని ఆదర్శంగా తీసుకుని 2022లో ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా చేసింది. ప్రభుత్వ డిజిటల్ సేవలు, ఆన్లైన్ పేమెంట్లు, అధికారిక పత్రాలైన వివిధ సర్టిఫికెట్లు సులభంగా అందించేలా ఇది కృషి చేస్తుంది. ప్రభుత్వ సేవలన్నీ డిజిటల్గా అందించడంతో ఏ ఒక్క పౌరుడు వెనుకబడకూడదని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించుకుంది.

అమలులో భాగంగా 14 ఏళ్లు పైబడిన వారిలో డిజిటల్ పరిజ్ఞానం లేనివారిని గుర్తించింది. ఆ తర్వాత వారికి డిజిటల్ శిక్షణ ఇచ్చారు. ఇందులో స్మార్ట్ఫోన్ వినియోగంతో పాటు ఇంటర్నెట్ బ్రౌజింగ్, వీడియో, ఆడియో కాల్స్ చేయడం, ఫొటోలు, వీడియోలు డౌన్ లోడ్ చేయడం నేర్పించారు. దీంతో పాటు యూట్యూబ్, సోషల్ మీడియా వాడకంతో పాటు ప్రభుత్వ ఈ సేవలు, బేసిక్ బ్యాకింగ్ ఆపరేషన్స్ ఎలా చేయాలో శిక్షణ ఇచ్చారు.

83లక్షల కుటుంబాల్లోని 1.5కోట్ల ప్రజలను సర్వే చేశారు

ఇందులో 21,88,398 మందిని డిజిటల్ నిరాక్షరాస్యులుగా గుర్తించారు.

అందులో 21,87,966 మందికి ట్రైనింగ్ ఇచ్చారు.

21,8,667 (99.98శాతం) మంది దాదాపు విజయవంతంగా డిజిటల్ అక్షరాస్యత పరీక్షను పాస్ అయ్యారు.

తొలి టెస్ట్లో పాస్ కాని వారికి మరోసారి శిక్షణ ఇచ్చి పరీక్ష పెట్టారు.

ఈ పరీక్షను ఆర్థిక, స్టాటిస్టికల్ అఫైర్స్ శాఖ ఆధ్వర్యంలో పారదర్శకంగా నిర్వహించారు.

ఇందుకోసం మొబైల్ అపికేషన్తో పాటు వెబ్సైట్ను అభివృద్ధి చేశారు.

## ఆర్ ఎస్ ఎస్ ని ప్రశంసించడమంటే

# స్వాతంత్ర్య స్ఫూర్తిని అవమానించడమే

### ఎర్రకోటలో ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం పై ప్రతిపక్షాలు ఫైర్



న్యూఢిల్లీ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్ను ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహాస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్ఎస్ఎస్కు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు. ఆ సంస్థకు చెందిన వీడీ సావార్కర్పైనా దర్యాప్తు జరిగిందని, అలాంటి వారికి క్రెడిట్ ఇవ్వడం చారిత్రక తప్పిదమన్నారు.

"బ్రిటిష్ వారికి సేవ చేసినవారిని కీర్తించేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపిక చేసుకోవడం సమరయోధులను అవమానించడమే. ఇలాంటి చర్యల వల్ల మతతత్వ సంస్థ అయిన ఆర్ఎస్ఎస్కు క్లీన్చిట్ ఇవ్వలేవు. ముఖ్యంగా ఆర్ఎస్ఎస్ను కొనియాడేందుకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ఎంపికచేసుకుని ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు." అని విజయన్ అన్నారు.

మరోవైపు ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్ను ప్రశంసించడం ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల్ని అవమానించారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ తెలిపారు. మహాత్మ గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆరెస్సెస్ మతపరమైన అల్లర్లు సృష్టించే సంస్థగా చరిత్రలో నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

**మోదీపై కాంగ్రెస్ ఫైర్**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆరెస్సెస్)ను ప్రశంసించడం ఆందోళనకరమని శుక్రవారం కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇది దేశ రాజ్యాంగ, లౌకిక గణతంత్ర స్ఫూరికి విరుద్ధమని దుయ్యబట్టింది. బీజేపీ నిర్దేశించుకున్న పదవీ విరమణ వయోపరిమితి 75 ఏళ్లకు సమీపిస్తున్న మోదీ, ఆరెస్సెస్ను సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన సోషల్ మీడియా పోస్టు రాసుకొచ్చారు. ప్రధాని ఈ రోజు బాగా అలసిపోయారని, త్వరలోనే ఆయన విశ్రమిస్తారని తెలిపారు.

ఇదే అంశంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ సైతం ప్రధాని మోదీపై విరుచుకపడ్డారు. ఆర్ఎస్ఎస్కు ఎలాంటి చరిత్ర లేదని, చాలా కాలం పాటు కనీసం భారత జెండాను సైతం ఎగరవేయలేదని ఆరోపించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్ఎస్ఎస్కు ఎలాంటి చరిత్ర లేదు. కానీ కాంగ్రెస్కు ఘన చరిత్ర ఉంది. మనందరికి తెలుసు సుదీర్ఘ కాలం పాటు ఆర్ఎస్ఎస్ భారత జాతీయ జెండాను కూడా ఎగరవేయలేదు. చాలా ఏళ్ల తర్వాత వాజ్పేయీ ఈ అంశంపై ముందడుగు వేశారు. ఇది ఆ పార్టీ ఎజెండా దీనిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయను. కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటుంది." అని శివకుమార్ అన్నారు.

**ప్రధాని మోదీ ఏం అన్నారంటే?**

79వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఎర్రకోటపై ప్రసంగించిన ప్రధాని మోదీ, ఆర్ఎస్ఎస్పై ప్రశంసించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్కు 100 పూర్తయ్యాయని అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ అయిన ఆర్ఎస్ఎస్, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

## భారత్ కు శుభాంశు శుక్లా

### ప్రధాని మోడీతో భేటీ అయ్యే అవకాశం..!




న్యూఢిల్లీ : యాక్సియం–4 మిషన్ తో భారత రోదసి చరిత్రలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు వ్యోమగామి శుభాంశు శుక్లా ). ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన భారత్ కు పయనమయ్యారు. రాగానే ప్రధాని తో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. యాక్సియం–4 మిషన్ విజయవంతం తర్వాత తొలిసారి భారత్కు వస్తున్నానంటూ శుక్లా పోస్టు ద్వారా తెలిపారు. స్వదేశానికి తిరిగి వచ్చేందుకు విమానంలో కూర్చున్నప్పుడు భావోద్వేగానికి గురైనట్లు తెలిపారు. మిషన్ కోసం గతేడాది నుంచి తన స్నేహితులు, కుటుంబ సభ్యులకు దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. ఇది తనను ఎంతో బాధించిందన్నారు. వారిని కలిసి తన అనుభవాలను పంచుకునేందుకు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాను విమానంలో కూర్చొన్న ఫొటోను పంచుకున్నారు. ఆదివారం భారత్కు రానున్న శుక్లా.. సోమవారం మోదీతో భేటీ అయ్యే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఈనెల 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవంలో కూడా శుక్లా పాల్గొంటారని వెల్లడించాయి.

ఇటీవల నిర్వహించిన యాక్సియం–4 మిషన్ ప్రయోగం విజయవంతమైంది. రోదసిలో 18 రోజులు గడిపి మానవాళికి ప్రయోజనం కలిగించే పలు ప్రయోగాలను నిర్వహించిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం జులై 15న భూమికి తిరిగి వచ్చింది.

# 'దేశ విభజనకు ఆ ముగ్గురే కారణం'

### 'విభజన గాయాల స్మారక దినం' గురించి పాఠం - ఎన్సి ఆర్ టి కొత్త పాఠంపై కాంగ్రెస్ విమర్శలు




న్యూఢిల్లీ : భారతదేశ విభజనను గుర్తుచేస్తూ ప్రత్యేక మాడ్యూల్ను విడుదల చేసిన ఎన్సిఆర్టి విభజనకు మహ్మద్ అలీ జిన్నా, అప్పటి వైస్రాయ్ మౌంట్బాటన్తో పాటు కాంగ్రెస్పార్టీని బాధ్యులుగా పేర్కొంది. 1940 లాహోర్ ముస్లిం లీగ్ సమావేశంలో హిందూ, ముస్లింలు భిన్న మత, సామాజిక ఆచారాలు కల్గి ఉన్నారంటూ జిన్నా రెచ్చగొట్టినట్లు మాడ్యూల్లో వివరించింది. విభజనకు జిన్నా డిమాండ్ చేయగా, కాంగ్రెస్ పార్టీ దాన్ని ఆమోదించిందని, బాటన్ అమలుచేశారని తెలిపింది. తన డిమాండ్ నిజమవుతుందని పాకిస్థాన్ను చూస్తానని అనుకోలేదని స్వయంగా జిన్నానే చెప్పారని తెలిపింది. విభజనను అనివార్యమైన చేదు ఔషధంగా సర్దార్ పటేల్, తప్పు కానీ తప్పనిసరి అని నెహ్రూ అభివర్ణించారని పేర్కొంది. విభజన తర్వాత కశ్మీర్ కొత్త సమస్యగా ఉద్భవించి, భారత విదేశాంగ విధానానికి ఆటంకం కలిగిస్తోందని వివరించింది. భారత్పై ఒత్తిడి తెచ్చేందుకు కొన్నిదేశాలు కశ్మీర్ అంశంలో పాక్కు మద్దతిస్తుంటాయని తెలిపింది. ఈ క్రమంలోనే 1947లో జరిగిన భారత్ పాకిస్థాన్ విభజన సమయంలో ప్రజల బాధ, బాధితుల వేదనలను గుర్తు చేసుకుంటూ ఏటా ఆగస్టు 14న కేంద్ర ప్రభుత్వం నిర్వహించే 'విభజన గాయాల స్మారక దినం' గురించి ఇందులో ప్రస్తావించారు. 6 నుంచి 8 తరగతి విద్యార్థులకు ఒకటి, 9 నుంచి 12 తరగుతుల విధ్యార్థులకు మరొక మాడ్యుల్ను రూపొందించింది. ఇవి రెండూ ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటాయని చెప్పింది. కానీ రెగ్యులర్ పుస్తకాల్లో కాకుండా సప్లిమెంటరీగా ఉంటాయని తెలిపింది. ముఖ్యంగా ప్రాజెక్టులు, పోస్టర్లు, చర్చలు, వాదనల కోసం వినియోగించుకోవాలని సూచించింది. ఈ రెండు మాడ్యుల్ల కూడా మొదట ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశం ఉంటుంది.

**వక్రీకరిస్తున్నారని మండిపడిన కాంగ్రెస్**

మరోవైపు ఈ మాడ్యూల్పై మండిపడ్డ కాంగ్రెస్, చరిత్రలో జరిగిన అసలు నిజాలు తెలియకుండా వక్రీకరిస్తున్నారని మండిపడింది. దేశంలో లౌకికవాదాన్ని నిర్మూలించాలని చూస్తున్న ఆరెస్సెస్ ఈ దేశానికి ప్రమాదకరమని కాంగ్రెస్ నేత పవన్ ఖేరా విమర్శించారు. అంతకుముందు గతేడాది 9 నుంచి 12వ తరగతులకు సంబంధించిన సిలబస్లో అనేక అంశాలను %చీజఖు=%  తొలగించింది. ఈ చర్యలను కూడా అప్పట్లో కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. విద్యార్థులకు అసలైన చరిత్ర గురించి చెప్పకుండా, సిలబస్ను కాషాయీకరణ చేస్తున్నారంటూ విమర్శించింది.

## వచ్చే ఐదేళ్లలో కోటి ఉద్యోగాలిస్తాం.. నితీష్ హామీ


పట్నాః త్వరలోనే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈసారి ఎన్డీఏ కూటమి–ఇండియా కూటమి మధ్య హోరాహోరీ ఫైటింగ్ సాగేలా ఉంది. మరోసారి అధికారం కోసం ఎన్డీఏ కూటమి ప్రయత్నిస్తుంటే%ౌ% ఈసారి ఎలాగైనా అధికారాన్ని చేజిక్కించుకోవాలని ఇండియా కూటమి భావిస్తోంది. ఇలా ఇరు పక్షాలు ప్రణాళికలు రచిస్తున్నాయి.

తాజాగా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ఎక్స్ ట్విట్టర్లో కీలక ప్రకటన చేశారు. వచ్చే ఐదేళ్ల నాటికి యువతకు కోటి ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీని కూడా ప్రకటించారు. రాష్ట్రంలో పరిశ్రమలను స్థాపించే వ్యవస్థాపకులకు సహాయపడతామని తెలిపారు. పరిశ్రమలను ప్రోత్సహించేందుకు, యువత భవిష్యత్ను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ అందించాలని నిర్ణయం తీసుకున్నట్లుగా నితీష్ కుమార్ పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు..

# చర్చలే ఉత్తమ మార్గం

### అమెరికా అధ్యక్షుడు ట్రంప్




వాషింగ్టన్ : ఉక్రెయిన్ యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ , రష్యా అధినేత పుతిన్ లు అలాస్కా వేదికగా భేటీ అయిన విషయం తెలిసిందే. ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ.. చర్చలు సానుకూలంగా సాగినట్లు ఇరునేతలు ప్రకటించారు. ఈ క్రమంలోనే 'ట్రూత్ సోషల్' వేదికగా ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా పేర్కొన్నారు. కాల్పుల విరమణ నిలబడే అవకాశాలు తక్కువేనన్నారు. అదేవిధంగా జెలెన్స్కీ అమెరికా పర్యటనను ధ్రువీకరించారు.

"అలాస్కాలో ఇదొక గొప్ప, విజయవంతమైన రోజు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో సమావేశం చాలా బాగా జరిగింది. అదేవిధంగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, నాటో సెక్రటరీ జనరల్, ఇతర ఐరోపా నేతలతో ఫోన్లో వేర్వేరుగా మాట్లాడాను. నేరుగా శాంతి ఒప్పందానికి వెళ్లడమే యుద్ధాన్ని ముగించేందుకు ఉత్తమ మార్గంగా ఓ నిర్ణయానికి వచ్చాం. కాల్పుల విరమణ తరచూ ఉల్లంఘనలకు గురయ్యే అవకాశం ఉంది. జెలెన్స్కీ సోమవారం ఓవల్ కార్యాలయానికి రానున్నారు. అన్ని సవ్యంగా సాగితే.. పుతిన్తో సమావేశాన్ని షెడ్యూల్ చేస్తాం. తద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది" అని ట్రంప్ రాసుకొచ్చారు.


దాదాపు ఐదేళ్ల విరామం అనంతరం ట్రంప్, పుతిన్ల మధ్య జరిగిన ఈ సమావేశాన్ని ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనించాయి. భేటీలో అనేక అంశాలు చర్చకు వచ్చాయని ట్రంప్ తెలిపారు. ఈ చర్చల్లో ఎంతో పురోగతి ఉందన్నారు. అయితే కొన్ని సమస్యలను పరిష్కరించుకోవాల్సి ఉందని వెల్లడించారు. తుది ఒప్పందం మాత్రం కుదరలేదన్నారు. అన్ని విషయాలను పరిష్కరించుకొని అధికారికంగా అగ్రిమెంట్పై సంతకం చేసే వరకు ఒప్పందం జరగదన్నారు. 2022లో తాను అధ్యక్షుడిగా ఉండి ఉంటే ఉక్రెయిన్ యుద్ధం జరిగేదే కాదని ట్రంప్ పదే పదే చేసిన వ్యాఖ్యలపై తాజా భేటీలో పుతిన్ స్పందించారు. ఆ విషయాన్ని ధ్రువీకరిస్తున్నట్లు చెప్పారు.



ప్రతి పరిస్థితిలో నవ్వడం నేర్చుకోండి. మీ బలం మరియు సామర్థ్యాన్ని నిరూపించుకోవడానికి ఇది ఒక అవకాశంగా చూడండి - జో బ్రౌన్, సంగీతకారుడు



చిరునవ్వు అనేది అన్ని అస్పష్టతలకు ఎంపిక చేయబడిన వాహనం - హెర్మన్ మెల్విల్లే



చిరునవ్వు ధరించండి మరియు స్నేహితుడిని కలిగి ఉండండి. - జార్జ్ ఎలియట్

# ఎవరా ఎమ్మెల్యేలు..? ఇంత నిర్లక్ష్యమా ? నాకు నివేదిక ఇవ్వండి..!

- కొందరు ఎమ్మెల్యేల పనితీరుపై చంద్రబాబు సీరియస్
- నామినేటెడ్ పోస్టుల జాబితా ఇవ్వటంలో జాప్యం ఎందుకు?
- సెటిల్మెంట్లు, రేషన్ మాఫియా, భూ కబ్జాల్లో ఎందుకు తల దూరుస్తున్నారు?
- సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమానికి దూరంగా ఉన్న ఎమ్మెల్యేలు ఎవరు?
- పార్టీ కార్యక్రమాలకు కొందరు దూరంగా ఉంటున్నారా?
- రాష్ట్ర తెదేపా చీఫ్ ను ఆదేశించిన చంద్రబాబు
- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో సీనియర్ ఎమ్మెల్యేల తీరుపై సీఎం అసంతృప్తి



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీ ఎమ్మెల్యేల పని తీరుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొంతమందిపై అసహనం, మరికొందరిపై ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాష్ట్రంలో 2024. ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అధినేతలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారాలోకేష్ లు ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నారు. అయితే కూటమి ప్రభుత్వంలోని ఎమ్మెల్యేల పనితీరు అధినేతలకు తలనొప్పిగా మారుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనితీరు మార్చుకోవాలని చెప్పినా కూడా కొంతమంది ఎమ్మెల్యేలు పెడచెవిన పెడుతున్నారు. ఎమ్మెల్యేలు నియోజకవర్గంలోని ప్రతి ఇంటి గడప కచ్చితంగా తొక్కాలని ఎమ్మెల్యేలను ఆదేశిస్తూ సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అయితే ఈ కార్యక్రమంలో ఎక్కువమంది ఎమ్మెల్యేలు పాల్గొనడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది సీనియర్ ఎమ్మెల్యేలు ఇంటింటికి వెళ్లకుండా గ్రామాల్లోని సెంటర్లలోకి స్థానిక ప్రజలను పిలిచి మాట్లాడి పంపిస్తున్నట్లు తెలిసింది. అంతేకాదు అవినీతి, అక్రమాలు, మట్టి దందా, రేషన్ దందాలు పెరిగిపోయాయని విమర్శ వస్తోంది. సీనియర్ ఎమ్మెల్యేలు ప్రభుత్వ నిర్ణయాలను సరిగా పట్టించుకోవటం లేదనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. ఇక ఈ మూడు పార్టీల్లో ఉన్న ద్వితీయ శ్రేణి నాయకుల పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. కూటమి సర్కార్ అధికారంలోకి రావడానికి ఏ ద్వితీయ శ్రేణి నాయకులు అయితే కష్టపడ్డారో వారిని తెదేపా ఎమ్మెల్యేలు సరిగా పట్టించుకోవటం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా ఈమధ్య ఒక ప్రధానమైన విషయం వెలుగు చూస్తోంది.

**నామినేటెడ్ పదవులపై పట్టించుకోవటం లేదు**

రాష్ట్రంలో ద్వితీయ శ్రేణి నాయకులకు, పార్టీ కోసం కష్టపడిన నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ నిర్ణయించారు. అయితే ఐ ఆ నియోజకవర్గాల్లో పార్టీకి కష్టపడిన నేతల పేర్లను అధిష్టానానికి పంపించడంలో కొంతమంది ఎమ్మెల్యేలు పూర్తిగా పెడచెవిన పెడుతున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై ఇప్పటికే ముఖ్యమంత్రి కి తెలిసి ఆయన సీరియస్ గా కొంతమంది ఎమ్మెల్యేలకు చెప్పినట్లు కూడా తెలిసింది. అయినా ఎమ్మెల్యేల్లో ఎలాంటి మార్పు రాలేదు. ఇప్పటికే చాలామంది ఎమ్మెల్యేలు నామినేటెడ్ పోస్టులకి సంబంధించి జాబితాను పార్టీ అధిష్టాన వర్గానికి అందించలేదు. గత రెండు రోజుల క్రితం ప్రకటించిన నామినేటెడ్ పదవుల వ్యవహారంలో ఒక వివాదం కూడా వినిపిస్తోంది. దీనిపై సీఎం చాలా సీరియస్ గా ఉన్నారు. దీనిపై తనకు సమగ్ర నివేదిక అందించాలని రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును సీఎం ఆదేశించినట్లు తెలుస్తోంది.

**ఎవరా ఎమ్మెల్యేలు..**

పార్టీ నిర్ణయాలకు భిన్నంగా, పెడసేన పెట్టడం, పార్టీ పిలుపు ఇచ్చిన కార్యక్రమాలకు దూరంగా ఉండటం, సెటిల్ మెంట్ల వ్యవహారంలో తల దూర్చటం, భూ కబ్జాలో ప్రమేయం ఉన్నట్టు ఆరోపణలుఎదుర్కొంటున్న ఎమ్మెల్యేల వివరాలు తనకు అందించాలని సీఎం చంద్రబాబు. పార్టీ రాష్ట్ర చీఫ్ పల్లా శ్రీనివాసరావుకు బాధ్యతలుఅప్పగించారు. ఇలాంటి వ్యవహారాల్లో తల దూర్చిన ఎమ్మెల్యేల తీరును మొగ్గ దశలోనే తుంచేయాలని చంద్రబాబు డిసైడ్ అయ్యారు. నాకు ఆ ఎమ్మెల్యేల వివరాలు పంపాలని ఆదేశించినట్లు కూడా తెలిసింది. దీనిపై ఏపీ టీడీపీ చీఫ్ పల్లా శ్రీనివాస్ ఎమ్మెల్యేల జాబితాతో నివేదికను రూపొందించే పనిలో ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం సుమారు 70 మంది ఎమ్మెల్యేలు.. చంద్రబాబు చెప్పిన మేరకు. నడుచుకోలేదని నిర్ధారణకి వచ్చినట్లు సమాచారం. గుంటూరు , పల్నాడు జిల్లాల్లో ఎమ్మెల్యేలు అధికంగా ఉన్నట్లు సమాచారం. దీనిపై ప్రాథమిక నివేదికలో ఎమ్మెల్యేల వివరాలు పొందుపరిచి రహస్యంగా ఉంచినట్లు తెలిసింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో కొంతమంది సీనియర్ ఎమ్మెల్యేలు కూడా గాడి తప్పారని తెదేపా చీఫ్ ప్రాథమికంగా సీఎం చంద్రబాబు నాయుడికి చెప్పినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై చంద్రబాబు అగ్గిమీద గుగ్గిలంలా మండిపడుతున్నట్లు ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. వీరిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది.

**అసలెందుకు ఇలా చేస్తున్నారు**

అసలు ఎందుకు ఇలా చేస్తున్నారంటూ మాట వినక, దారి తప్పిన వారి నుంచి వివరణ కూడా తీసుకోవాలని చంద్రబాబు భావిస్తున్నట్టు తెలుస్తోంది. తాజాగా 31 మందికి నామినేటెడ్ పదవులు ఇచ్చారు. వీటిలో మూడు జనసేనకు ఇచ్చారు.. రెండు బీజేపీకి అప్పగించారు. మిగిలిన వాటిని టీడీపీ నేతలకు అప్పగించారు. అయితే.. వీరిలోనూ.. ఒకటి బహుజన జేఏసీ నేత. ఇచ్చారు. మిగిలిన వారిలో సగం మందిని స్వయంగా సీఎం చంద్రబాబు ఎంపిక చేసుకున్నారు. అయితే.. వాస్తవానికి.. ముందుగానే అంటే.. రెండు మాసాల కిందటే నామినేటెడ్ పదవుల భర్తీ విషయాన్ని ఆయన ఎమ్మెల్యేలకు..ఎంపీలకు కూడా చెప్పారు పార్టీపరంగా గత ఎన్నికల్లో మనకు ఉపయోగపడిన వారి పేర్లను తనకు ఇవ్వాలని.. నామినేటెడ్ పదవుల కట్టబెట్టే వ్యవహారం తేలుస్తానని చెప్పారు. దీనికి ఎమ్మెల్యేలు ఓకే అన్నారు. అయితే మెజార్టీ మంది ఎమ్మెల్యేలు సహకరించకపోవడంతో తాజాగా ఇచ్చిన 31 మందికి మాత్రమే నామినేటెడ్ పదవులు ఇచ్చారు. చంద్రబాబు సుమారు 150 నుంచి 200 మందికి నామినేటెడ్ పదవులు ఇవ్వాలని భావించారు.. చాలామంది ఎమ్మెల్యేలు దీనికి సహకరించకుండా వ్యవహరిస్తున్నట్టు చంద్రబాబు గుర్తించారు. ఇక కొన్ని నియోజకవర్గాల్లో జనసేన, బీజేపీ నేతలను తెదేపా ఎమ్మెల్యేలు కలుపుకొని పోవటం లేదనే విమర్శలు కూడా ఆయా పార్టీల అధినేతల దగ్గర నుంచి చంద్రబాబుకు అందినట్లు సమాచారం. కానీ, ఎమ్మెల్యేల నుంచి సరైన స్పందన రాలేదు. ఫలితం గా తానే రంగంలోకి దిగి సగం మందిని ఎంపిక చేసుకున్నారు. మిగిలిన వారిని మాత్రం 12 మంది ఎమ్మెల్యే లు సిఫారసు చేసిన వారికి ఇచ్చారు. మరి మిగిలిన ఎమ్మెల్యేల సంగతి ఏంటి? అని చంద్రబాబు ప్రశ్నిస్తున్నారు. నియోజకవర్గ స్థాయిలో పార్టీ కోసం ఎవరు పనిచేశారు? ఎంత మంది పార్టీ కోసం కష్టపడ్డారు? అనే విషయాలను ఎమ్మెల్యేలు ఒడబోసి సిఫార్సు చేయాలి. తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉంది. అయితే.. నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు.. కొందరు నాయకులను ఎంపిక చేసేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రాలేదు. నియోజకవర్గంలో అధికార కేంద్రాలను పెంచుకోవడం ఇష్టం లేనివారు.. అసలు ఈ విషయాన్ని పక్కన పెట్టారు. మరికొందరు తమ వారు-%-% అయితే.. సిఫార్సు చేస్తామని మొండిగా వ్యవహరించారు. దీంతో 200 పదవు లు కాస్తా.. 31కి తగ్గిపోయాయి. వీటిలోనూ.. కేవలం 25 మాత్రమే టీడీపీ భర్తీ చేసింది. దీంతో చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. మరో విషయం కూడా గుర్తించాలి తెదేపా పార్టీ ఎమ్మెల్యేలు పంపుతున్న జాబితాలో నిబంధనల మేరకు జనసేన, బీజేపీ వారి పేర్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని కూడా చంద్రబాబు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గ స్థాయిలో పార్టీ కోసం ఎవరు పనిచేశారు? ఎంత మంది పార్టీ కోసం కష్టపడ్డారు? అనే విషయాలను ఎమ్మెల్యేలు ఒడబోసి సిఫార్సు చేయాలి. తద్వారా పార్టీ బలోపేతానికి కృషి చేయాల్సి ఉంది. అయితే.. నామినేటెడ్ పదవులు ఇచ్చేందుకు.. కొందరు నాయకులను ఎంపిక చేసేందుకు ఎమ్మెల్యేలు ముందుకు రాలేదు. నియోజకవర్గంలో అధికార కేంద్రాలను పెంచుకోవడం ఇష్టం లేనివారు.. అసలు ఈ విషయాన్ని పక్కన పెట్టారు. మరికొందరు తమ వారు అయితేనే.. సిఫార్సు చేస్తామని మొండిగా వ్యవహరించారు. దీంతో 200 పదవు లు కాస్తా.. 31కి తగ్గిపోయాయి. వీటిలోనూ.. కేవలం 25 మాత్రమే టీడీపీ భర్తీ చేసింది. దీంతో చంద్రబాబు ఆగ్రహంతో ఉన్నారు. మరి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోచూడాలి.

## ఏపీ పర్యాటక ప్రదేశాలకు డిజిటల్ మీడియాలో విస్తృత ప్రచారం

### పర్యాటకులను ఆకర్షించేలా ఏపీటీడీసీ వినూత్న ఆలోచన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి: ప్రపంచ స్థాయిలో గుర్తించదగిన అద్భుతమైన పర్యాటక, చారిత్రాత్మక, వారసత్వ సంపదకు ప్రతీకగా నిలిచిన ప్రదేశాలను ఏపీలో ఉన్నాయని తెలుపుతూ పర్యాటకులను ఆకర్షించేలా డిజిటల్ ప్లాట్ ఫాం వేదికగా ఏపీటీడీసీ విస్తృత ప్రచారం చేస్తోంది. వీడియోల్లో కృష్ణా జిల్లా మచిలీపట్నం సమీపంలోని పెదన కలంకారీ ప్రత్యేకత, బాపట్ల జిల్లాలోని ప్రాచీన భట్టిప్రోలు బౌద్ధ స్తూపం, శాసనాల గొప్పతనం, పరిణామ క్రమం, గుంటూరు జిల్లా మంగళగిరి చేనేత వస్త్రాల విశిష్టత, పానకాల లక్ష్మీ నరసింహస్వామి, ఉండవల్లి గుహాల ప్రాశస్త్యం తెలిపేవిధంగా రూపొందించిన వీడియోలు పర్యాటకులను ఆకర్షించేవిగా ఉన్నాయి. అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించేలా రూపొందించిన వీడియోలను ప్రతి ఒక్కరూ వీటిని లైక్ చేసి షేర్ చేసి మన ప్రాంతాల ప్రత్యేకతను ప్రపంచానికి తెలపాల్సిన అవసరం ఉందని పేర్కొంది. కలంకారికి పెదన కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తోందని, అలనాటి కలంకారీ వస్త్రాలు ఇక్కడ ప్రధానాకర్షణ అని, సహజ రంగులతో కూడిన అద్దకం ఇక్కడి ప్రత్యేకత అని భారతీయ హస్తకళల్లో ప్రాచీనమైన కలంకారీ చిత్రకళను, కళాకారుల నైపుణ్యాన్ని వివరిస్తూ ఏపీటీడీసీ రూపొందించిన వీడియో ఆకర్షిస్తోంది. జాతీయ స్థాయిలో పేరున్న మంగళగిరి చేనేత, ప్యాబ్రిక్ ఉత్పత్తుల గొప్పతనాన్ని, పానకాల లక్ష్మీ నర్సింహస్వామి దేవాలయ ప్రాశస్త్యాన్ని వీడియోలో వివరించింది. చీరల అల్లిక, నిజామ్ డిజైన్ బోర్డర్, నాణ్యతగల రంగుల అద్దకం తదితర అంశాలతో ఇక్కడి చేనేతకు జాతీయ స్థాయిలో అరుదైన జీఐ గుర్తింపు లభించిందని, మానవ కృషి, సహనం, కళా నైపుణ్యం కలిసి తయారయ్యే ఆ చీరలు కేవలం వస్త్రాలు మాత్రమే కావు భూషణాలని, భావోద్వేగానికి ప్రతీకని, వారసత్వ గుర్తింపుగా నిలుస్తుందని వివరించింది. పురావస్తు ఆధారాల ప్రకారం భట్టిప్రోలు స్తూప నిర్మాణం క్రీ.పూ. 3వ శతాబ్దంలోనే జరిగిందని, తెలుగులో లభ్యమయ్యే తొలి శాసనాలుగా భట్టిప్రోలు శాసనాలు పేరొందని చెబుతోంది. గుంటూరు జిల్లా ఉండవల్లిలో ఉలితో చెక్కిన సౌందర్యం ఉండవల్లి గుహలయాలు తప్పక సందర్శించాల్సిన ప్రాంతమని పేర్కొంది. విజయవాడకు సమీపంలోని ఈ ప్రాంతంలో విష్ణుకుండినుల కాలానికి చెందిన దేవతా మూర్తులైన బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులకు సంబంధించిన ఆలయాలతో పాటు 20 అడుగుల ఏక శిలా 'అనంత పద్మనాభ స్వామి' విగ్రహం చూపరులను ఆకట్టుకుంటోందని వీడియోలో పేర్కొంది. జాతీయ ప్రాముఖ్యత కలిగిన కేంద్ర రక్షిత స్మారక కట్టడాలలో ఇది ఒకటని ఏపీటీడీసీ విస్తృత ప్రచారం చేస్తోంది.

# సూపర్ సిక్స్ సూపర్ ఫ్లాప్

- మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హర్షనీయం
- సూపర్ సిక్స్ పథకాల్లో కోతలు, అన్నీ వాతలే
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి విమర్శ



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అనే హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయడం హర్షనీయం అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డాక్టర్ తులసి రెడ్డి అన్నారు. కానీ అదే సమయంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పడంలో వాస్తవం లేదని ఆయన శనివారం వ్యాఖ్యానించారు. కూటమి అధికారంలోకి వచ్చి 14 నెలలు దాటిపోయింది .ఇప్పటికి కూడా సూపర్ సిక్స్ హామీల్లో ప్రధానమైన హామీ యువతకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ. 3 వేలు ఇస్తామని చెప్పిన హామీని ఇంతవరకు నెరవేర్చలేదన్నారు. రూ.3 వేలు కాదు కదా మూడు రూపాయలు కూడా ఇవ్వలేదని మర్చిపోయారు. నిరుద్యోగ యువతను కూటమి నమ్మించి మోసగించారని చెప్పారు.. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి వాళ్లకు మొండి చేయి చూపించారన్నారు. ఈ విషయాన్ని కూటమి నేతలు మేనిఫెస్టోలో పెట్టారని కూడా ఆయన గుర్తు చేశారు .14 నెలలు గడిచినా ఇప్పటివరకు ఈ పథకం అమలుపై అతీగతీ లేదని విమర్శించారు. ఆ విధంగా ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,ముస్లిం మైనార్టీలను కూటమి ప్రభుత్వం దగా చేసిందని ఆయన మండిపడ్డారు.. ఆడబిడ్డ నిధి కింద 19 ఏళ్ల59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి మహిళకు నెలకు రూ.1500 ఆర్థిక సహాయం చేస్తామని కూటమి తన ఎన్నికల మేనిఫెస్టోలో సూపర్ సిక్స్ లో చెప్పింది ఏమైం దాటినా . ఇంతవరకు పైసా ఆర్థిక సహాయం చేయలేదన్నారు. అదే విధంగా ఆడబిడ్డలను నమ్మించి మోసం చేసిందని కూటమి ప్రభుత్వం పై విమర్శలు గుప్పించారు. తల్లికి వందనం పథకం కింద స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15 వేలు ఇస్తామని చెప్పి అందులో రూ.2 వేలు కోత పెట్టి రూ. 13 వేలు మాత్రమే ఇచ్చారని ఆయన విమర్శించారు. అది కూడా 2024-25 విద్యా సంవత్సరానికి ఒక్క పైసా కూడా ఇవ్వలేదు .ఏడాదికి రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేలు ఇస్తామని మేనిఫెస్టోలో , సూపర్ సిక్స్ హామీలో చెప్పి ప్రస్తుతం రూ.6 వేలు కోత విధించి రూ. 14 వేలు మాత్రమే ఇస్తా అంటున్నారని తులసి రెడ్డి విమర్శించారు. అందులో కూడా 2024-25 ఆర్థిక సంవత్సరానికి పైసా కూడా ఇవ్వలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పినట్లు సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదు. అది పాక్షికంగా మాత్రమే అమలవుతోందని తులసి రెడ్డి కూటమి నేతలకు చురకలు వేశారు.

## గౌతు లచ్చన్న పోరాట పటిమను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి - పల్లా

- తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలు
- నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నేతలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వాతంత్ర్య సమర యోధుడు, తెలుగు ప్రజల పోరాట యోధుడు గౌతు లచ్చన్న జయంతి వేడుకలు శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాల వేసి ఆయనకు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం సర్దార్ గౌతు లచ్చన్న రాష్ట్రవ్యాప్తంగా కూటమి నేతల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతం నుంచి వచ్చిన గౌతు లచ్చన్న నాడు ఈ దేశం కోసం ఆ రోజు ఉన్న పరిస్థితుల బట్టి ఆ పాలకులను ఎదిరించి భారిస సంకెళ్ల నుంచి విముక్తి కలిగించాలనే ఉద్దేశ్యంతో జాతి గౌరవించే విధంగా ఆయన చేసిన పోరాటాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఎవరైతే దేశం కోసం.. సమాజం కోసం పోరాటం చేస్తారో.. వారు ఎప్పటికి చరిత్రలో నిలిచిపోతారన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సర్దార్ గౌతు లచ్చన్న సేవలను గుర్తించి భవిష్యత్తు తరాలకు వారి పోరాటాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రవ్యాప్తంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలను నిర్వహించాలని తెలిపారు. ఘనంగా స్వాతంత్ర్య ఉద్యమంలోనే కాకుండా స్వాతంత్ర్యం అనంతరం వెనుకబడిన వర్గాల హక్కుల కోసం కూడా జీవితాంతం పోరాడిన నాయకుడని గుర్తుచేశారు. ఆయన త్యాగస్ఫూర్తి, ప్రజాసంకల్పం నేటి తరాలకు ఆదర్శమని అన్నారు. గౌతు లచ్చన్న ఆశయాలు, ఆయన కలల సమాజం సాధనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పల్లా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు గారు, తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు గారు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, తాళ్ల వెంకటేష్ యాదవ్, పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# ఆటో డ్రైవర్ల పరిస్థితిపై సీఎం ఆరా..!

- ఉచిత బస్సు ప్రభావం వారిపై పడే అవకాశం..
- ఆదుకునేందుకు చర్యలు తీసుకోనున్న ప్రభుత్వం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : ఏపీలో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ అయిన ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకం స్త్రీశక్తి పథకాన్ని ఈనెల 15వ తేదీ నుండి ప్రభుత్వం ప్రారంభించింది.. దీంతో శుక్రవారం సాయంత్రం నుండి మహిళలు ఉత్సాహంగా ఆర్టీసీ బస్సుల్లో ఎక్కి ఉచిత ప్రయాణం కండక్టర్లు మహిళలకు రాయితీతో కూడిన ఉచిత టికెట్లు అందజేసి అనందం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 2.5 కోట్లకు మంది మహిళలకు ప్రయోజనం ఉంటుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. గత ఏడాది నుంచి ఈ ఏడాది ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించిన డేటాను సేకరించి ప్రభుత్వం ఈ అంచనాకు వచ్చినట్టు తెలుస్తోంది. ఐదు రకాల బస్సుల్లో మహిళలకు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించింది. అయితే ఈ పథకం అమలు వల్ల ఆటోడ్రైవర్లపై మాత్రం భారీ దెబ్బ పడే అవకాశం కూడా ఉందని ప్రభుత్వం గుర్తించింది. ఇప్పటికే రాష్ట్రంలో ఆటో డ్రైవర్ల పరిస్థితి దయనీయంగా మారింది. అంతకంతకూ పెరిగిపోతున్న వ్యక్తిగత వాహనాల కారణంగా ఆటోల్లో ప్రయాణించే వారి సంఖ్య తగ్గుతూ వస్తోంది. దీనికి తోడు నిరుద్యోగులు కూడా ఉపాధి అవకాశాలు సన్నగిల్లిపోవడంతో ఆటోల సంఖ్య కూడా భారీగా పెరిగినట్టు గుర్తించింది. ఇలాంటి సమయంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళల్లు ఉచిత ప్రయాణానికి అనుమతిస్తూ ప్రభుత్వం స్త్రీశక్తి పథకాన్ని తీసుకొస్తుండటంతో ఇక ఆటో డ్రైవర్లకు మరిన్ని కష్టాలు తప్పేలా లేవు. దీంతో వారంతా ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ మేరకు పరిహారం కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు రాష్ట్రంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెడుతున్న నేపథ్యంలో దీని వల్ల ఉపాధి కోల్పోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఆటో డ్రైవర్లకు మెరుగైన పరిహారం అందించేందుకు వీలుగా కొత్త పథకానికి రూపకల్పన చేసేలా వారికి దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే అమల్లో ఉన్న కేంద్ర ప్రభుత్వ పథకాలతో కలిపి ఆటో డ్రైవర్లకు పరిహారం అందించే పథకానికి రూపకల్పన చేయనున్నట్లు సమాచారం. అయితే ఇవాళ ఉచిత బస్సు పథకం ప్రారంభిస్తున్నా ఇప్పటివరకూ ఆటో డ్రైవర్లకు అందించే పరిహారం పై ప్రభుత్వం అధికారికంగా ప్రకటన చేయకపోవడంతో వారిలో ఆందోళన పెరుగుతోంది. ఇప్పటికే గిరాకీలు లేక ఇబ్బందులు పడుతున్న తమపై ఉచిత బస్సు పథకం పిడుగుపాటు కాబోతోందనే చర్చ జరుగుతోంది. దీంతో ప్రభుత్వం వెంటనే స్పందించి తమను కూడా ఆదుకోవాలని వివిధ నగరాలు, పట్టణాల్లో ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ మహిళలు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణ పథకం ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు ప్రకటన కోసం ఆటోడ్రైవర్లు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇదిలా ఉండగా ప్రభుత్వం మాత్రం ఆటో డ్రైవర్లను ఏదో విధంగా ఆదుకోవాలనే ఆలోచనలో ఉంది. దీనికి సంబంధించి మరో రెండు రోజుల్లో ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించే అవకాశం ఉందని చెబుతున్నారు. తక్షణమే ప్రభుత్వం ఆటోడ్రైవర్లకు సంబంధించి నిర్ణయం రాకపోతే వారిలో మరింత నిరుత్సాహం ఏర్పడే అవకాశం ఉంది.

## కరెంటు బిల్లుల మోత - సంక్షేమ పథకాలలో కోత ?



ఏలూరు, సూర్య బ్యూరో : అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని కూటమి నేతలు ఎన్నికల ప్రచారంలో చెప్పిన మాటలు గడప దాటాయి. ప్రతినెలా విపరీతంగా వచ్చే కరెంటు బిల్లుల మోతతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడి పోతున్నారు. ఎక్కడ సంక్షేమ పథకాలు ఆగిపోతాయో అని ఆందోళన చెందుతున్నారు. ఒకవైపున అధిక కరెంటు చార్జీలు చెల్లించలేక, మరోవైపున సంక్షేమ పథకాలు ఆగిపోతాయేమో అనే భయాందోళనల మధ్య కొత్తగా స్మార్ట్ మీటర్ల గోల వచ్చి పడింది. గతంలో వందలలో ఉన్న బిల్లు వేల రూపాయలకు మారింది. ఉదాహరణకు ఒక బిల్లు పరిశీలిస్తే నెలలో వచ్చిన కరెంటు బిల్లు 1313.15 రూపాయలు కాగా, రకరకాల చార్జీల భారం మోపి మొత్తం 1906 రూపాయలుగా బిల్లు వచ్చింది. ఈ విధంగా అందరికీ అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇందులో ఫిక్స్ చార్జీలు 115, కస్టమర్ చార్జీలు 45, ఈడీ చార్జీలు 173, ఈ డి ఎస్ టి 2.87, ఎఫ్ పి పి సి ఏ చార్జీలు అంటూ మూడు రకాలుగా భారం మోపారు. అదనంగా 58.33 రూపాయలు,83 రూపాయలు,115.36 రూపాయలు బిల్లు వేశారు. మొత్తం 196 రూపాయలు చెల్లించాలని బిల్ కలెక్టర్ బిల్లు ఇచ్చి వెళ్లారు. ఈ బిల్లు ఒక ఉదాహరణ మాత్రమే అని చెప్పవచ్చు. కానీ గతంలో వచ్చే బిల్లు కన్నా ఈ మధ్యకాలంలో వస్తున్న బిల్లులు అధిక మోతతో ప్రజలను ఓ క్రిందికిపైకి చేస్తున్నాయి. మరోవైపున 300 యూనిట్లు దాటితే, వాటికి చెల్లించాల్సిన కరెంటు చార్జీలు ఎక్కువగా ఉంటే తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు, రేషన్ కార్డు, పెన్షన్ లు ఆగిపోతున్నాయి. దీనికి తోడు మళ్లీ రాష్ట్ర ప్రజలపై మరో 12 వేల కోట్ల రూపాయల అదనపు భారం ప్రభుత్వం విధించబోతుందంటూ వామపక్షాలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఇక స్మార్ట్ మీటర్లపై ప్రజలు ఆందోళన చెందవద్దని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. స్మార్ట్ మీటర్ల పై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయా జిల్లా ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సీఎండి ఆదేశాలిస్తున్నారు. సెల్ఫోన్ కు ముందుగా రీఛార్జ్ చేసుకున్నట్లుగానే స్మార్ట్ మీటర్లకు ముందుగా నగదు చెల్లించాలనే విధానంలో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో నిత్యవసర సరుకులు నింగినంటుతున్నాయి. బియ్యం, కూరగాయల ధరలు, వంట నూనెలు, కందిపప్పు, పంచదార, టీ పొడి వంటి సరుకులు, వంట గ్యాస్ ధరతో పాటు విలువలు పాలు, పెరుగు కూడా రకరకాల అధిక ధరలకు లభిస్తున్నాయి. ఈ పరిస్థితుల లో వచ్చే అధిక కరెంటు బిల్లులతో, కుటుంబానికి నెలకు వచ్చే చాలీచాలని ఆదాయంతో జీవన గమ్యాన్ని చేరుకోలేక సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. కనుక ప్రభుత్వం విద్యుత్ చార్జీల మోత తగ్గించాలని, అసలు బిల్లుతో పాటు సర్ చార్జీల భారాన్ని తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా మళ్లీ అదనంగా 12 వేల కోట్ల రూపాయల అదనపు చార్జీల భారం వేయవద్దని ప్రజలు కోరుతున్నారు.

## సీఎం భద్రతా అధికారి ఎస్పీ చెన్నుపాటి భద్రయ్యకు

### రాష్ట్రపతి ప్రతిష్టాత్మక అవార్డు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో : పోలీసు శాఖలో విశిష్టమైన సేవలు అందించి, భద్రతా విధుల్లో అద్భుత ప్రతిభ చాటిన ఎస్పీ చెన్నుపాటి భద్రయ్యకు రాష్ట్రపతి ప్రతిష్టాత్మక పోలీస్ మెడల్ లభించింది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కేంద్ర హోంశాఖ శౌర్య సేవా పతకాలను ప్రధానం చేయగా, రాష్ట్రానికి చెందిన ఇద్దరు అధికారుల్లో భద్రయ్య ఒకరు. గత పదేళ్లలో ఎనిమిది సంవత్సరాలు వరుసగా అత్యున్నత సేవలకుగాను గుర్తింపు పొందిన ఆయన, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యక్తిగత భద్రతా ముఖ్య అధికారి హోదాలో కొనసాగుతున్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి మండలం బొమ్మనంపాడు గ్రామంలో సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన భద్రయ్య స్వయం కృషితో అంచెలంచెలుగా ఎదిగారు. ఈయన తల్లిదండ్రులు ఆదెయ్య, అలివేలమ్మలకు నలుగురు కుమారులు, కుమార్తె సంతానం కాగా భద్రయ్య అందరికంటే చిన్నవాడు. స్వయంకృషితో ఎదిగిన భద్రయ్య 1991లో పోలీసు శాఖలో చేరి, సున్నితమైన, సంక్లిష్టమైన విధులను సమర్థవంతంగా నిర్వహించారు. ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగంలో కీలక బాధ్యతలు, పుష్కరాలు, రాజధాని అమరావతి శంకుస్థాపన, అంతర్జాతీయ సదస్సులు, బాంబు నిర్వీర్యం వంటి విభాగాల్లో ప్రతిభ చాటారు. అమెరికా, యుపి రాష్ట్రాల్లో ప్రత్యేక శిక్షణ పొందిన ఆయన, ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్లో చాంపియన్గా నిలిచి, రెండు బంగారు పతకాలు గెలుచుకున్నారు. భద్రయ్య గౌరవానికి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, సహచర అధికారులు అభినందనలు తెలియజేశారు.

# ప్రజలతో నేరుగా 'బాబు' సంబంధాలు

- గతానికి భిన్నంగా మారిన వైఖరి
- ఎన్డీఏ కూటమి ఐక్యతను వెల్లడించే ప్రయత్నం
- కేంద్రంతోనూ సన్నిహిత సంబంధాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలతో నేరుగా సంబంధాలు పెంచుకుంటున్నారు. కొత్త పథకం ప్రారంభ సమయంలో ప్రజలతో మమేకం అవుతున్నారు. వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. సహనంగా వ్యవహరిస్తున్నారు. అవసరమైతే వెంటనే సాయం చేస్తున్నారు. ఇటీవలనే ఆయనలో ఈ మార్పు కనపడుతున్నది. తాజాగా, కూటమి ప్రభుత్వానికి ప్రజలకు చేరువగా ఉండేది చెప్పడానికి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నమిది. ఇది చాలా వరకు సఫలీకృతమైంది. గతానికి భిన్నంగా చంద్రబాబు వ్యవహార శైలి మారడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. ఆయనతో సన్నిహితంగా ఉండే కొంత మందికి కూడా ఇది ఆశ్చర్యకరమైన విషయమే. ఎందుకంటే చంద్రబాబుతో మాట్లాడే ఆయన్ను మెప్పించి పనులు చేయించుకోవడం కష్టమైన పనే. ఆయన అధికారంలో ఉన్నా లేక పోయినా ఆయన వైఖరి ఒకే రీతిలో ఉంటుంది. ఎదుట వ్యక్తి చెప్పిన విషయం విననిదే మీదే వెంటనే నిర్ణయం ప్రకటించరు. ఆ అంశంపైన పూర్తి వివరాలు సేకరించిన తరువాతనే నిర్ణయం తీసుకుంటారు. వివిధ అంశాలపై అధికారులతో చర్చించిన సమయంలోనూ ఇదే వైఖరితో ఉంటారు. ఇది ఆయన నైజం. అయితే, అనుభవంగా ఆయనలో సానుకూల దోరణి ఎక్కువగా కనపడుతోంది. కొత్త పథకాల ప్రారంభ సమయంలోనూ, జిల్లాల పర్యటనలకు వెళ్లిన సమయంలో ప్రజలకు ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. వారి అభిప్రాయాలు తెలుసుకుంటున్నారు. వీరితో అన్ని వర్గాలు ఉండే విధంగా ఆయన చూసుకుంటున్నారు. కొన్ని సమయాల్లో లబ్ధిదారులు, మరి కొన్ని సమయాల్లో మహిళలు, పూజారులు, దేశీవృత్తి కార్మికులు వంటి విభిన్న వర్గాలు, సాంప్రదాయాలు కలిగిన వ్యక్తులతో మాట్లాడుతున్నారు. ఈ ప్రయత్నాల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేరువగా ఉందని చెప్పడానికి ఆయన చేస్తున్న ప్రయత్నమే. ఆయనే కాదు. కూటమి ప్రభుత్వంలోని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కుమారుడు లోకేష్ కూడా ప్రజల పట్ల సానుకూలంగా ఉండే విధంగా చూస్తున్నారు. ఆగస్టు 15న ఉచిత బస్ పథకం ప్రారంభ సమయంలో కొందరు మహిళలు చంద్రబాబుకు హారతి ఇస్తుంటే.. తన వెనుకనే ఉన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ముందు వరుసకు పిలిపించి, ఆయనకు మహిళలు హారతి ఇచ్చే విధంగా చేశారు. బస్ లోనూ మహిళలతో ఉనతోపాటు పవన్, లోకేష్ లు కలిసి మాట్లాడే విధంగానూ, వారికి చేరువయ్యే విధంగా చూసుకున్నారు. తన నివాసం నుంచి బస్ స్టేషన్ వరకు చేసిన ఈ యాత్ర సాధారణ ప్రజ ప్రయాణాన్ని ప్రతిబింబించేలా రూపొందించుకున్నారు. బస్సులో ఉప ముఖ్యమంత్రి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రయాణించడం ద్వారా ఎన్డీఏ కూటమి ఐక్యతను చాటి చెప్పారు. వాస్తవంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు ఈ కార్యక్రమంలో నామ మాత్రంగా ఉన్నప్పటికీ, బీజేపీకి కూడా అంతే ప్రాధాన్యత ఉండేలా చంద్రబాబు చూసుకున్నారు. బస్సులోని మహిళలు నాయకులతో ఒకరి తరువాత ఒకరు ముచ్చటించారు. ఈ సందర్భంగా వారి అభిప్రాయాలు నాయకులు తెలుసుకోవడం వంటివి ఈ యాత్రను సాధారణ ప్రచార కార్యక్రమం కంటే ఎక్కువగా ప్రజలతో నేరుగా సంబంధాలు పెంచుకునే అవకాశంగా మార్చాయి. ఆయన ఎప్పుడూ పథకాలను ప్రారంభించేటప్పుడు సాంకేతికత, సామాజిక సందేశం (మహిళలకు ప్రాధాన్యత) కలిపి చేస్తారు. ఇది ప్రభుత్వం ప్రజలకు దగ్గరవుతున్నట్లు చూపించేందుకు కాక, మీడియా దృష్టిని ఆకర్షించడంలో సఫలమైంది.

# కాక రేపుతున్న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక




## కాంగ్రెస్‌లో తీవ్ర మవుతున్న ఆశావాహులు
## సానుభూతితో గెలుస్తామన్న ధీమాలో బిఆర్ఎస్
## కూటమి అభ్యర్థిని నిలబెట్టే ఆలోచనలో బిజేపి
## కాంగ్రెస్‌లో బీసీ అభ్యర్థిగా నవీన్ యాదవ్‌కు ఛాన్స్


**తెలంగాణలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అన్ని పార్టీల మధ్య కాక రేపుతుంది. నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా అన్ని పార్టీలు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాయి. ఇప్పటి నుంచే అస్త్ర శస్త్రాలు సిద్ధం చేసుకుంటున్నాయి. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో గెలిచి సత్తా చాటుకోవాలని ప్రయత్నిస్తున్నాయి. ఉప ఎన్నికల్లో గెలిచి తమ ప్రభుత్వంపై ప్రజల్లో విశ్వాసం చెక్కు చెదరలేదని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తుంది. అదే సమయంలో ప్రభుత్వంపై రెండేళ్లలోనే అసంతృప్తి పెరిగిందని, అందుకు ఉప ఎన్నికల్లో గెలిచి నిరూపించాలని బీఆర్ఎస్ పార్టీ తహతహలాడుతుంది. మరోకవైపు బీజేపీ కూడా తాము రేసులో ఉన్నామని, ఈ సారి అధికార పీఠం తమదేనని తేల్చి చెప్పేందుకు ఈ ఎన్నికను రెఫరెండంగా చూడాలని కమలనాధులు చెబుతున్నారు.**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది. మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొందిన మాగంటి గోపీనాథ్ కొన్ని నెలల క్రితం ఆరోగ్యంతో పెంచారు. దీంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ లో సైతం ఉప ఎన్నిక జరిగింది. బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన సాయన్న చనిపోయారు. అనంతరం జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ గణేష్ గెలుపొందారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన మొదటి ఉప ఎన్నికల్లో గెలుపొంది మరో ఎమ్మెల్యే పెంచుకున్నారు. త్వరలో జరగబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ రివ్యూలు ప్రారంభించింది. టిఆర్ఎస్ సిట్టింగ్ సీటును నిలుపుకోవాలని తపనతో దివంగత మాజీ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కుటుంబ సభ్యులను రంగంలోకి దింపాలని ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఒక భారతీయ జనతా పార్టీ గత ఎన్నికల్లో పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి లేదా ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పోటీలోకి దింపేందుకు ప్రయత్ని స్తున్నట్లు సమాచారం. మరోవైపు హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం నుండి ఎంపీగా పోటీ చేసిన మాధవి లత సైతం జూబ్లీహిల్స్ నుండి పోటీ చేసేందుకు ఉత్సాహం చూస్తున్నట్లు తెలిసింది. ఇక ఎంఐఎం ఇంతవరకు పోటీపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోగా మైనార్టీ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీకి సూచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

### సర్వే తర్వాతనే...



మరొక వైపు బీఆర్ఎస్ పార్టీ ఖచ్చితంగా ఈ స్థానాన్ని సొంతం చేసుకోవాలని భావిస్తుంది. తమ సిట్టింగ్ స్థానం కావడంతో తిరిగి నిలుపుకుని కేసీఆర్ కు ఉన్న ఇమేజ్ ఏమాత్రం తగ్గలేదని, అదే సమయంలో రేవంత్ సర్కార్ పై వ్యతిరేకత ప్రారంభమయిందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నేతల్లోనూ, క్యాడర్ లోనూ జోష్ నింపాలంటే ఈ ఎన్నికలో గెలవడం ముఖ్యమని భావిస్తుంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కూడా ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ లో కీలక నేతలతో భేటీ అయ్యారు. కేటీఆర్, హరీశ్ రావు, జగదీశ్వర్ రెడ్డి తదితరులతో జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. అయితే ఇద్దరు ముగ్గురు అభ్యర్థుల పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారని, సర్వేచేయించిన అనంతరం వారిలో ఒకరికి కేటాయిస్తారని అంటున్నారు.




### బీజేపీలో లాబీయింగ్...

ఇక బీజేపీ కూడా జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికపై నమ్మకం పెట్టుకుంది. ఇక్కడ తెలుగుదేశం పార్టీ ఓటుబ్యాంకుతో పాటు సినీ ప్రముఖులు ఎక్కువగా ఉండటం తమకు కలసి వచ్చే అంశంగా భావిస్తుంది. అయితే టీడీపీతో పొత్తుకు మాత్రం బీజేపీ సిద్ధపడటం లేదు. టీడీపీ, జనసేనల నుంచి లోపాయికారీ పొత్తును కుదుర్చుకుని బరిలోకి దిగి గెలవాలని బీజేపీ కూడా వ్యూహాలు రచిస్తుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్ కోసం అనేక మంది నేతలు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇది కూడా ఢిల్లీ స్థాయిలో తేలాల్సిన అంశం కావడంతో కొందరు కేంద్రమంత్రులు బండి సంజయ్ ద్వారా, మరికొందరు కిషన్ రెడ్డి ద్వారా, ఇంకొందరు రాజ్యసభ్యుడు కె.లక్ష్మణ్ ద్వారా లాబీయింగ్ మొదలుపెట్టినట్లు తెలిసింది. మొత్తం మీద జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక మూడు పార్టీల్లో హీట్ రేపుతుందని చెప్పాలి.

### అజారుద్దీన్ సంచలన ప్రకటన



తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల హడావుడితో పాటు, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాజకీయ వేడి రాజుకుంది. ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణంతో ఖాళీ అయిన స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతానని అజారుద్దీన్ ప్రకటించారు. 2023 ఎన్నికల్లో ఓటమి, 2024లో జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఆధిక్యం గురించి ఆయన గుర్తు చేశారు. పార్టీ బలంగా ఉందని, తనకే టికెట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది, ఆరు నెలల్లో ఉప ఎన్నిక నిర్వహించనున్నారు. తెలంగాణలో ఎక్కడ చూసినా ఎన్నికల గురించే చర్చ నడుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ గురించి జోరుగా ప్రచారం సాగుతుంది. త్వరలోనే వీటిని నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం రెడీ అవుతోంది. ఇక వీటితో పాటు తెలంగాణలో మరో ఉప ఎన్నిక కూడా నిర్వహించాల్సి ఉంది. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఇటీవల మరణించడంతో ఆ స్థానం ఖాళీ అయిన సంగతి తెలిసిందే. ఆరు నెలల్లోపు దీనికి ఉప ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పట్లో జూబ్లీహిల్స్ ఎన్నిక ఉండదని ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ అధికార పార్టీ సహా.. ఇతర పార్టీ నేతలు కూడా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై గురి పెట్టారు. ఆయా పార్టీలకు చెందిన పలువురు అభ్యర్థులు.. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో పోటీ చేసేది తామే అని ఎవరికి వారు ప్రకటించుకుంటున్నారు. ఇలా ఉండగా.. తాజాగా ఈ జాబితాలోకి అజారుద్దీన్ కూడా చేరారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయబోయేది తానే అని ఆయన స్వయంగా ప్రకటించుకున్నారు.

ఈక్రమంలో గురువారం నాడు అజారుద్దీన్ బంజారాహిల్స్‌లోని తన నివాసంలో మీడియాతో ముచ్చటించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పోటీ చేసేది తానే అని స్పష్టం చేశారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో .. తనకు చివరి క్షణంలో టికెట్ కేటాయించారని గుర్తు చేసుకున్నారు. అయినా సరే.. తాను తీవ్రంగా కృషి చేసి.. చాలా తక్కువ ఓట్ల తేడాతో ఓడిపోయానని తెలిపారు. అలానే 2024లో జరిగిన లోక్సభ ఎన్నికల్లో కూడా సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో.. కాంగ్రెస్ పార్టీ కి ఎక్కువ ఓట్లు వచ్చింది జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే అని తెలిపారు.

ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు తాను తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. ప్రస్తుతం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని.. రానున్న ఉప ఎన్నికలో పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందని.. తప్పకుండా విజయం సాధిస్తానని అజారుద్దీన్ ధీమా వ్యక్తం చేశారు.

### హైకమాండ్ నిర్ణయమే...



కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ ఇప్పటికే అభ్యర్థి విషయంలో స్పష్టత ఇచ్చింది. లోకల్స్ ను మాత్రమే అభ్యర్థిగా ఎంపిక చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ బహిరంగంగానే ప్రకటించారు. అంటే ఇతర నియోజకవర్గాలకు చెందిన నేతలు ఇక్కడ పోటీ చేయాలన్న ఆశలు పెట్టుకోవద్దని కూడా సున్నితంగా తెలిపినట్లయింది. అయితే గత ఎన్నికల్లో పోటీ చేసిన మాజీ క్రికెటర్ మహ్మద్ అజారుద్దీన్ తీవ్రంగానే ఢిల్లీలో తనకున్న లాబీయింగ్ తో ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే అజారుద్దీన్ ను అభ్యర్థిగా ఎంపిక చేయడం స్థానిక రాష్ట్ర నాయకత్వానికి ఇష్టం లేనట్లు కనిపిస్తుంది. అజారుద్దీన్ ప్రజలకు అందుబాటులో ఉండే నేత కాదని, అందుకే ప్రత్యామ్నాయం వైపు హస్తం పార్టీ చూస్తున్నట్లు సమాచారం. మరి హైకమాండ్ నిర్ణయం ఎలా ఉంటుందన్నది చూడాలి

**విద్య వెంకట్**
**తెలంగాణ బ్యూరో 9391618181**

### బీసీ అభ్యర్థి అయితే నవీన్ యాదవ్?



తెలంగాణ రాష్ట్రంలో బీసీ వాదం ఊపు అందుకున్న నేపథ్యంలో బీసీ కి చెందిన వి. చిన్న శ్రీశైలం యాదవ్. కుమారుడు వి. నవీన్ యాదవ్ పోటీ చేసేందుకు ఉత్సాహం చూపుతున్నారు గత ఎన్నికల్లో సైతం టికెట్ ఆశించి బంగపడ్డ వి. నవీన్ యాదవ్ కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కృషి చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అన్ని నియోజకవర్గాలు బిఆర్ఎస్ కైవసం చేసుకోవడంతో జూబ్లీహిల్స్ స్థానం కాంగ్రెస్ పరాజయం పాలైంది. అయితే వి నవీన్ యాదవ్ ఇప్పటికీ కాంగ్రెస్ లోనే కొనసాగుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో కీలక భూమిక పోషిస్తున్నారు. ఇటీవల ఢిల్లీలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్ష కార్యక్రమానికి ఆయన అవిశ్రాంతంగా శ్రమించారు. వేదిక ఏర్పాటు నుండి మీటింగ్ పూర్తయ్యేంత వరకు కష్టపడి పనిచేసిన నవీన్ యాదవ్ కాంగ్రెస్ పెద్దల నుండి శభాష్ అనిపించుకున్నారు. బీసీ ఉద్యమ నేపథ్యంలో బీసీ అభ్యర్థికి జూబ్లీహిల్స్ టికెట్ కేటాయిస్తే వి నవీన్ యాదవ్ కు ఇచ్చే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. బీసీ వాదంతో మరోసారి కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు చేసేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే గనక జరిగితే కాంగ్రెస్ పార్టీది బీసీ వాదంలో పై చేయి సాధిస్తుందని చెప్పక తప్పదు.

### కూటమి రంగంలోకి దిగే అవకాశం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి బిజెపి జనసేన కూటమి ఎదురులేని శక్తిగా అవతరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో సైతం కూటమి రంగ ప్రవేశం చేయవచ్చని చర్చలు జరుగుతున్నాయి. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అస్త్రంగా తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపి గెలిపిస్తే తెలంగాణ రాష్ట్రంలో కొత్త చరిత్ర లిఖించిన వారవుతారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమికి సారథ్యం వహిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ హైదరాబాద్ కేంద్రంగా పురుడు పోసుకుందని భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో సైతం తెలుగుదేశం పోటీ చేస్తుందని ఎన్నోసార్లు చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉప ఎన్నికని అదునగా తీసుకొని కూటమి అభ్యర్థిని రంగంలోకి దింపి గెలిపించి ఇటు కాంగ్రెస్కు అటు బిఆర్ఎస్ కు చెక్ పెట్టాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇదే గనుక జరిగితే తెలంగాణ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్లు అవుతుందని మేధావులు భావిస్తున్నారు.




# బీసీసీఐ రాజకీయాలే రోహిత్, కోహ్లి రిటైర్మెంట్లకు కారణం

**: కర్సన్ ఘావ్రీ సంచలన వ్యాఖ్యలు**



భారత టెస్టు క్రికెట్ చరిత్రలో రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ తమకంటూ కొన్ని పేజీలు లిఖించుకున్నారు. భారత క్రికెట్కు దాదాపు 16 ఏళ్ల పాటు తమ సేవలను అందించిన ఈ ఇద్దరి లెజెండరీ క్రికెటర్లకు సరైన వీడ్కోలు మాత్రం లభించింది. ఈ కోవకు చెందిన వారే టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు. వారిద్దరూ కూడి ఎటువంటి వీడ్కోలు లేకుండా తమ టెస్టు కెరీర్లను ముగించారు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లిలు వారం రోజుల వ్యవధిలో టెస్టు క్రికెట్కు రిటైర్మెంట్ ప్రకటించి అందిరికి షాకిచ్చారు. ఈ సీనియర్ ద్వయం లేకుండానే ఇంగ్లండ్కు వెళ్లిన భారత జట్టు ఐదు మ్యాచ్ల సిరీస్ను 2-2తో సమంగా ముగించింది. అయితే తాజాగా రోహిత్, కోహ్లి రిటైర్మెంట్లపై భారత మాజీ ఆల్ రౌండర్ కర్సన్ ఘావ్రీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐలో రాజకీయాల వల్లే వారిద్దరూ త్వరగా రిటైరయ్యారని ఆయన ఆరోపించాడు."వరల్డ్ క్రికెట్లో ప్రస్తుతం అత్యంత ఫిట్గా ఉండే క్రికెటర్లలో విరాట్ కోహ్లి ఒకడు. మరో మూడేళ్ల పాటు భారత జట్టు తరపున ఆడే సత్తా కోహ్లికి ఉంది. అటువంటిది ఆకస్మికంగా కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించడం వెనక కొన్ని శక్తులు ఉన్నాయని నేను అనుకుంటున్నాను. అంతేకాకుండా సుమారు 14 ఏళ్ల పాటు భారత జట్టుకు తన సేవలను అందించిన విరాట్కు బీసీసీఐ కనీసం ఫేర్వెల్ కూడా ఏర్పాటు చేయలేదు. కోహ్లి, రోహిత్ వంటి ఆటగాళ్లు ఘనమైన వీడ్కోలుకు అర్హులు. ఇది బీసీసీఐలోని అంతర్గత రాజకీయాల కారణంగా జరిగింది. దీనిని మనం అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఈ కారాణాలతోనే కోహ్లి త్వరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ కూడా కావాలనుకుంటే మరి కొన్నాళ్ల పాటు ఆడేవాడు. కానీ కొంత మంది బీసీసీఐ పెద్దలు అతడిని జట్టు నుంచి బయటకు పంపాలని చూశారు. వారు కోరుకున్న విధంగానే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించాడని" విక్కీ లాల్వానీ షోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఘావ్రీ పేర్కొన్నాడు.

## మాక్స్వెల్ మ్యాజిక్‌తో ఆసీస్ సిరీస్ విజయం

# సఫారీలపై 2-1 తేడాతో విజయం

కెయిర్న్స్ వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన నిర్ణయాత్మక మూడో టీ20లో 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్ను 2-1 తేడాతో ఆసీస్ సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 172 పరుగులు చేసింది.ప్రోటీస్ ఓపెనర్లు ఐడైన్ మార్క్రమ్(1), రికెల్టన్ త్వరగా ఔటైనప్పటికి మిడిలార్డర్లో డెవాల్డ్ బ్రెవిస్ మరోసారి మెరుపులు మెరిపించాడు. కాజాలి స్టేడియంలో బ్రెవిస్ సిక్సర్ల వర్షం కురిపించాడు. కేవలం 26 బంతులు మాత్రమే ఎదుర్కొన్న బ్రెవిస్.. 6 సిక్సు, ఒక ఫోర్ సాయంతో 53 పరుగులు చేశాడు. అతడితో పాటు వండర్ డస్సెన్(38), స్టబ్స్(25) రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో నాథన్ ఈల్లీస్ మూడు, జంపా, హాజిల్ వుడ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు.

**మ్యాక్స్వెల్ మెరుపులు..**

అనంతరం 173 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ 19.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి చేధించింది. లక్ష్య చేధనలో ఓపెనర్లు మిచెల్ మార్ష్, ట్రావిస్ హెడ్ తొలి వికెట్కు 66 పరుగులు అందించారు. అయితే సఫారీ బౌలర్లు అద్భుతమైన కమ్బ్యాక్ ఇవ్వడంతో ఆసీస్ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ సమయంలో గ్లెన్ మాక్స్వెల్ విరోచిత పోరాటం కనబరిచాడు. ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగి తమ జట్టుకు సిరీస్ విజయాన్ని అందించాడు. మాక్స్ 36 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్సతో 62 పరుగులతో ఆజేయంగా నిలిచాడు. అతడితో పాటు కెప్టెన్ మిచెల్ మార్ష్(54) సూపర్ హాఫ్ సెంచరీతో




రాణించాడు. ప్రోటీస్ బౌలర్లలో కార్బిన్ బాష్ మూడు వికెట్లు పడగొట్టగా.. రబాడ, మఫాక తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక ఇరు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ ఆగస్టు 19 నుంచి ప్రారంభం కానుంది.

# పురోగతికి బ్రేక్: భారత బ్యాడ్మింటన్ సంక్షోభంలోకి ఎందుకు?

**● గోల్డెన్ ఏజ్ ముగిసిందా? భారత బ్యాడ్మింటన్ భవిష్యత్‌పై ప్రశ్నలు! ● సైనా నుంచి సింధు వరకు - భారత బ్యాడ్మింటన్ ఎందుకు బలహీనపడింది ● పురోగతిలో ధమాల్, భారత బ్యాడ్మింటన్ గాడిలో పడుతుందా ● స్టార్స్ తగ్గారు, ప్రతిభ ఆగిపోయిందా? భారత రాకెట్ ఆటకు ఎదురైన సవాళ్లు**




వీటిలో మీకిష్టమైనదాన్ని ఎంచుకోండి లేకపోతే మీ అభిప్రాయం మేరకు మరోదాన్ని రూపొందించగలను. సరిగ్గా పదేళ్ల క్రితం సైనా నెహ్వాల్ ప్రపంచ నంబర్వన్.. ఎనిమిదేళ్ల కిందట పి.వి.సింధు ప్రపంచ నంబర్ టూ.. ఏడేళ్ల ముందు కిదాంబి శ్రీకాంత్ ప్రపంచ నంబర్వన్.. రెండేళ్ల క్రితం వరకు సాత్విక్ సాయిరాజ్- చిరాగ్ శెట్టి జోడీ ప్రపంచ నంబర్వన్!

**మరిప్పుడు..**

మహిళల సింగిల్స్లో టాప్-10లో ఒక్కరూ లేరు. సింధు 15వ స్థానమే దేశం తరపున ఉత్తమం. పురుషుల సింగిల్స్లో టాప్-10 సంగతి అటుంచింతే.. టాప్-20లో కూడా ఎవరూ కనిపించరు. లక్ష్యసేన్ 21వ ర్యాంకే అత్యుత్తమం. నిరుడు పారిస్ ఒలింపిక్స్లో ఫేవరెట్గా బరిలో దిగిన సాత్విక్- చిరాగ్ జోడీది ఇప్పుడు తొమ్మిదో స్థానం. 2024 వరకు ప్రపంచ బ్యాడ్మింటన్ను శాసించిన భారత్కు ఇప్పుడేమైంది? 2012 నుంచి 2024 వరకు పుష్కర కాలం ఓ వెలుగు వెలిగిన భారత బ్యాడ్మింటన్కు ఈ పరిస్థితి ఎందుకొచ్చింది? మన రాకెట్ మళ్లీ గాడినపడుతుందా?

**చిరాగ్, సాత్విక్**

ఈనాడు - హైదరాబాద్: దేశంలో అత్యంత ఆదరణ కలిగిన క్రీడ క్రికెట్ కాగా.. దాని తర్వాత ఎక్కువ మంది ఆడే ఆట బ్యాడ్మింటన్! వాణిజ్యపరంగానూ క్రికెట్ తర్వాతి స్థానం బ్యాడ్మింటన్దే. 2012 లండన్ ఒలింపిక్స్లో సైనా నెహ్వాల్ కాంస్య పతక ప్రదర్శనతో భారత్లో బ్యాడ్మింటన్ ఆదరణకు గట్టి పునాది పడింది. ప్రపంచ బ్యాడ్మింటన్లో తిరుగులేని చైనా క్రీడాకారిణుల ఆధిపత్యానికి తెరదించడం ద్వారా సైనా ఆటకు మరింత ఆదరణ తీసుకొచ్చింది. 2016 రియో ఒలింపిక్స్లో సింధు రజతం భారత బ్యాడ్మింటన్ను మరో స్థాయికి తీసుకెళ్లింది. సింధుకు స్పాన్సర్షిప్లు వరుసకట్టాయి. ఆటపై కాసుల వర్షం కురిసింది. దేశంలో రాకెట్ పట్టేవాళ్ల సంఖ్య గణనీయంగా పెరిగింది. 2020 టోక్యో ఒలింపిక్స్లోనూ సింధు కాంస్యంతో మెరవడం మరో ఘనత. వరుసగా మూడు ఒలింపిక్స్లో పతకాలు రావడం.. ప్రపంచ ఛాంపియన్షిప్లలో సింధుకు ఎదురులేకపోవడం.. ఆసియా, కామన్వెల్త్ క్రీడల్లో దూకుడు.. అప్పటికే శ్రీకాంత్ సంచలన ప్రదర్శనతో ప్రపంచ నంబర్వన్గా నిలవడం.. డబుల్స్లో సాత్విక్- చిరాగ్ జోడీ జోరు ప్రారంభమవడంతో క్రికెటర్లతో సమానంగా బ్యాడ్మింటన్ క్రీడాకారుల స్టార్డమ్ పెరిగిపోయింది. ఒకదశలో బ్రాండ్ ఎండార్స్మెంట్ల రోజువారీ ఆదాయంలో కోహ్లి తర్వాతి స్థానంలో సింధు నిలిచింది. పాతాళం నుంచి ఆకాశం వరకు చేరుకున్న భారత బ్యాడ్మింటన్లో 2022 థామస్ కప్ విజయం అరుదైన ఘనత. 2023 అక్టోబరులో సాత్విక్- చిరాగ్ జోడీ నంబర్వన్గా నిలవడమే భారత బ్యాడ్మింటన్లో చివరి మైలురాయి. అక్కడ్నుంచి భారత రాకెట్ది నేల చూపులే!

లక్ష్యసేన్‌జి

**నింగి నుంచి నేలకు..**


ప్రపంచ టూర్ సూపర్ టోర్నీల్లో భారత క్రీడాకారులు చివరిగా ఎప్పుడు టైటిల్ సాధించారంటే చెప్పడం కష్టం. 2012, 2016, 2020 ఒలింపిక్స్లో పతకాలతో మెరిసిన భారత క్రీడాకారులు నిరుడు పారిస్లో చేతులెత్తేశారు. అంతకుముందు నుంచే సైనా ఫామ్ కోల్పోగా.. సింధు, శ్రీకాంత్, ప్రణయ్, సాయిప్రణీత్ సహా అందరిదీ తిరోగమనమే. ఈ ఏడాది సింధు 10 టోర్నీలాడగా.. అయిదింట్లో తొలి రౌండ్లోనే ఓడింది. నాల్గింట్లో రెండో రౌండ్ చేరుకోగా.. ఇండియా ఓపెన్లో క్వార్టర్ఫైనల్ ఈ ఏడాది సింధు అత్యుత్తమ ప్రదర్శన. గత రెండేళ్లుగా శ్రీకాంత్, ప్రణయ్లు పూర్తిగా తేలిపోగా.. సాయిప్రణీత్ ఆటకు గుడ్బై చెప్పేశాడు. భవిష్యత్తు ఆశాకిరణంలా దూసుకొచ్చిన లక్ష్యసేన్ పారిస్ ఒలింపిక్స్లో కాంస్య పతక పోరులో ఓడి నాలుగో స్థానంలో నిలిచాడు. ఆ ఓటమి నుంచి ఇంకా తేరుకోలేకపోతున్న లక్ష్యసేన్.. మునుపటిలా మెరుపులు మెరిపించలేకపోతున్నాడు. ప్రియాంషు రజావత్, కిరణ్ జార్జ్ అంతర్జాతీయ ప్రమాణాల్ని అందుకోలేకపోతున్నారు. మహిళల సింగిల్స్లో ఉన్నతి హుడా, మాళవిక బాన్సోద్, ఆకర్షి కశ్యప్, అనుపమ ఉపాధ్యాయా, అష్మిత చాలిహాలది అదే పరిస్థితి. మహిళల డబుల్స్లో గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ జోడీది గాయాల సమస్య. మొత్తానికి అనతికాలంలోనే భారత బ్యాడ్మింటన్ నింగి నుంచి నేలకు దిగింది!

**అకాడమీలు పెరిగినా..**

సంధి దశను దాటలేకపోతుండటం భారత బ్యాడ్మింటన్లో ప్రధాన సమస్య. సైనా ఒలింపిక్స్లో పతకం సాధించగా సింధు దూసుకొచ్చింది. పారుపల్లి కశ్యప్, సాయి ప్రణీత్, గురుసాయిదత్ కెరీర్ ముగిసేలోపే శ్రీకాంత్, ప్రణయ్ అందుకున్నారు. సరిగ్గా అలాంటి పరిణామ క్రమమే ఇప్పుడు కొరవడింది. సింధు, శ్రీకాంత్, ప్రణయ్ల వారసత్వాన్ని అందుకునే క్రీడాకారుల లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. పురుషుల సింగిల్స్లో లక్ష్యసేన్ రూపంలో ఇంకా ఆశలు సజీవంగానే ఉన్నాయి. లక్ష్యసేన్కు ఇంకా 23 ఏళ్లే కాబట్టి మరో 5-10 ఏళ్లలో అతను ఏదైనా సాధించొచ్చు. కానీ మహిళల సింగిల్స్లోనే పరిస్థితి ఆశావహంగా లేదు. ఈ పరిస్థితికి కారణాలేంటన్నది కచ్చితంగా చెప్పలేని పరిస్థితి! సైనా, సింధు వెలుగులోకి వచ్చినప్పుడు హైదరాబాద్లో ఉన్న బ్యాడ్మింటన్ అకాడమీలను వేళ్ల మీద లెక్క పెట్టొచ్చు. ఇప్పుడు ఆ సంఖ్య వేలల్లోకి చేరుకుంది. దేశమంతటా అదే సరళి. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అకాడమీలు పెరిగినా.. ఆడేవాళ్ల సంఖ్య ఎక్కువైనా.. నాణ్యమైన క్రీడాకారులు రావట్లేదు. ఇందుకు సరైన కోచింగ్ వ్యవస్థ లేకపోవడం ఒక కారణమని చెప్పొచ్చు. 2010 నుంచి 2024 వరకు భారత బ్యాడ్మింటన్లో ఘనతలు సాధించిన క్రీడాకారులంతా (లక్ష్యసేన్ మినహా) పుల్లెల గోపీచంద్ శిష్యులే! గోపీచంద్ను మహ్మద్ ఆరిఫ్ తయారు చేయగా.. అతను సైనా, సింధు, శ్రీకాంత్, సాత్విక్తో పాటు ఎంతోమంది క్రీడాకారుల్ని అందించాడు.

**కోచ్లు కావాలి..**

దేశంలో క్రికెట్ తర్వాత అత్యధిక మంది ఆడే ఆట బ్యాడ్మింటనే అనొచ్చు. పాఠశాలల్లో, ప్రతి కాలనీలో బ్యాడ్మింటన్ కోర్టులు వెలుస్తున్నాయి. క్రికెట్లో ఒక స్టార్ రిటైరయ్యేలోపు మరికొందరు సిద్ధంగా ఉంటున్నారు. ఎలాంటి నేపథ్యం, అండ లేకపోయినా హైదరాబాద్ నుంచి మహ్మద్ సిరాజ్, తిలక్వర్మ దూసుకురాగా.. బిహార్ నుంచి 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశి వెలుగులోకి వచ్చాడు. ఇలా ఎంతోమంది ప్రతిభావంతులు భారత జట్టులోని సీనియర్లకు ఖో ఇస్తున్నారు. క్రికెట్లో వ్యక్తిగత ప్రతిభతో టీమ్ఇండియాలోకి దూసుకురావొచ్చు. కానీ.. బ్యాడ్మింటన్లో అలా ఆశించలేం. ఇక్కడ ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే అత్యుత్తమ శిక్షణ అవసరం. చిన్న వయసు నుంచి క్రమశిక్షణతో కూడిన ప్రాక్టీస్, ఫిట్నెస్ కచ్చితంగా ఉండాలి. శిక్షణ ఇచ్చేవారికి నైపుణ్యం అవసరం. అందుకే బ్యాడ్మింటన్ ఆడేవారి సంఖ్య పెరుగుతున్నా నాణ్యమైన కోచింగ్ వ్యవస్థ లేకపోవడం పెద్ద సమస్య. ప్రకాశ్ పదుకొణె, గోపీచంద్, విమల్కుమార్ లాంటి నాణ్యమైన కోచ్ల సంఖ్య చాలా తక్కువ. క్రికెట్లో అత్యంత సంపన్న బోర్డు అయిన బీసీసీఐ ప్రతిభావంతులను సానబెట్టే విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటుంది. వివిధ వయసు విభాగాల్లో విదేశీ సిరీస్లు ఆడించడం, ప్రత్యేక శిక్షణ ఇప్పించడం చేస్తోంది. భారత బ్యాడ్మింటన్ సంఘం ఈ విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరముంది. ఆటకు లభిస్తున్న ఆదరణకు తగినట్టుగా నాణ్యమైన శిక్షణ వ్యవస్థ రూపుదిద్దుకున్నప్పుడు.. మరింత మంది గోపీచంద్లు తయారైనప్పుడే సైనా, సింధు లాంటి తారల్ని చూడగలం!



# ఎఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్-2లో గోవా - రొనాల్డో జట్టు

**సెప్టెంబర్ 16 నుంచి ఆసక్తికర పోరాటం**




దిల్లీ: పోర్చుగల్ ఫుట్బాల్ సూపర్ స్టార్ క్రిస్టియానో రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నాసర్ క్లబ్ (సౌదీ అరేబియా) జట్టుతో గోవా ఎఫ్సీ పోటీపడబోతోంది. ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్-2 టోర్నీలో భాగంగా గ్రూప్-డిలో అల్ నాసర్తో పాటు గోవా కూడా బరిలో ఉంది. సెప్టెంబర్ 16న ఈ టోర్నీ ఆరంభం కానుంది. సౌదీ ప్రొ లీగ్లో మూడో స్థానంలో నిలిచిన రొనాల్డో నేతృత్వంలోని అల్ నాసర్.. ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్ ఎలైట్ టోర్నీకి అర్హత సాధించడంలో విఫలమైంది. దీంతో ఛాంపియన్స్ లీగ్-2 టోర్నీలో ఆడాల్సి వచ్చింది. గ్రూప్-డిలో అల్ నాసర్, గోవాతో పాటు అల్ జారా (ఇరాక్), ఇస్తికాల్ (తజకిస్థాన్) కూడా ఉన్నాయి. 2025 సూపర్కప్లో విజేతగా నిలవడం ద్వారా గోవా ఎఫ్సీ ఈ టోర్నీలో క్వాలిఫయింగ్లో ఆడే అవకాశాన్ని సంపాదించింది. క్వాలిఫయింగ్లో అల్ నసీబ్ను ఓడించి ప్రధాన టోర్నీకి అర్హత సాధించింది. ఈ పోటీలు ఇంట-బయట ఫార్మాట్లో జరుగుతాయి. భారత్లో జరిగే మ్యాచ్లో రొనాల్డో ఆడతాడా అనేది ఆసక్తికరం. 2021లో ఏఎఫ్సీ ఛాంపియన్స్ లీగ్లో ఆడిన గోవాకు ఈ టోర్నీలో ఆడబోతుండడం ఇది రెండోసారి. ఈ ఏడాది ఐఎస్ఎల్లో విజేతగా నిలవడం ద్వారా మోహన్ బగాన్ కూడా ఈ టోర్నీలో ఆడుతోంది. గ్రూప్-సిలో ఆ జట్టు బరిలో ఉంది. మొత్తం 32 జట్లు 8 గ్రూప్లుగా విడిపోయి పోటీపడుతున్నాయి. ప్రతి గ్రూప్లో టాప్-2 జట్లు నాకౌట్కు అర్హత సాధిస్తాయి.

# టీ20 స్క్వాడ్‌లో శ్రేయస్‌కు అవకాశముంటుందా?

**ఆసియా కప్‌కు ముందే ఉత్కంఠ**




మీ అభిరుచి ప్రకారం ఫైనల్ టైటిల్ ఎంపిక చేసుకోండి, అవసరమైతే మరిన్ని సూచించగలను. తెందూల్కర్ - అండర్సన్ ట్రోఫీలో భాగంగా ఇంగ్లాండ్, భారతజట్టుకు మధ్య అయిదు టెస్ట్ మ్యాచ్ల సిరీస్ జరిగింది. దీన్ని టీమ్ఇండియా 2-2తో సమం చేసుకుంది. ఈ టెస్ట్ సిరీస్ తర్వాత.. భారత జట్టు చూపంతా.. ఆసియా కప్ మీదే ఉంది. ఈ మెగా టోర్నీ టీ20 ఫార్మాట్లో.. యూఏఈ వేదికగా సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు జరగనుంది. ఈ సారి ఎలాగైనా ఆసియా కప్లో మెరుగైన ప్రదర్శన చేసి, రికార్డు స్థాయిలో 9వ సారి టైటిల్ను సొంతం చేసుకోవాలని టీమ్ఇండియా చూస్తోంది. భారత జట్టు చివరిగా 2023లో ఆసియా కప్ను సొంతం చేసుకుంది. అప్పటి ఫైనల్లో శ్రీలంకను 10 వికెట్ల తేడాతో ఓడించి భారత్ విజేతగా నిలిచింది.ప్రస్తుత ఆసియా కప్నకు సంబంధించి భారతజట్టును ఆగస్టు 19 లేదా 20వ తేదీల్లో ప్రకటించే అవకాశం ఉంది. అయితే శ్రేయస్ అయ్యర్కు స్క్వాడ్లో చోటు దక్కుతుందో.. లేదో తెలియని పరిస్థితి. శ్రేయస్ అయ్యర్ చివరిసారిగా డిసెంబర్ 2023లో టీ20ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. టెస్ట్ ఫార్మాట్లోనూ అతడికి యశస్వి జైస్వాల్ శుభ్మన్ గిల్ నుంచి గట్టిపోటీ ఎదురవుతోంది. దీంతో ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్.. కేవలం వన్డే మ్యాచ్లు మాత్రమే ఆడగలుగుతున్నాడు. సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో టీ20 టీమ్ అద్భుతంగా రాణిస్తోంది. దీంతో జట్టు కూర్పులో పెద్దగా మార్పులు, చేర్పులు చేసే సాహసం సెలెక్టర్లు చేసే అవకాశాలు కనిపించడం లేదు. ఈ నేపథ్యంలో.. ఈ సారి కూడా శ్రేయస్ అయ్యర్కు మొండి చేయి తప్పకపోవచ్చు. వాస్తవానికి పొట్టిఫార్మాట్లో యశస్వి జైస్వాల్, శుభ్మన్ గిల్ స్థానాల గురించే అనిశ్చితి నెలకొంది. జట్టులో ఎవరుంటారు.. ఎవరు ఉండరో.. స్పష్టంగా తెలియాలంటే.. మరి కొన్ని రోజులు నిరీక్షించాల్సిందే.శ్రేయస్ అయ్యర్ ఇప్పటి వరకు టీమ్ఇండియా తరఫున 51 టీ20 మ్యాచ్లు ఆడాడు. 1104 పరుగులు చేశాడు. ఇందులో 8 అర్ధ సెంచరీలున్నాయి. 74లి వ్యక్తిగత అత్యధిక పరుగులు. ఐపీఎల్లో 133 మ్యాచుల్లో 2798 రన్స్ చేశాడు. ఇందులో 27 హాఫ్ సెంచరీలున్నాయి. అత్యధికంగా 97లి పరుగులు చేశాడు. అలాగే 70 వన్డే మ్యాచుల్లో 2845 పరుగులు చేశాడు. ఇందులో 5 శతకాలు, 22 హాఫ్ సెంచరీలున్నాయి. 128లి వ్యక్తిగత అత్యధిక స్కోర్. సుదీర్ఘ ఫార్మాట్లో 14 మ్యాచుల్లో 1287 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, 5 హాఫ్ సెంచరీలున్నాయి.

**చిన్న వయసులో చెస్‌లో పెద్ద చరిత్ర**

# బోధనా విజయం ప్రపంచ రికార్డు

ఇవేం నచ్చకపోతే, మీ టోన్‌కి తగ్గట్టుగా మరికొన్ని టైటిల్స్ రూపొందించగలను. సాధారణంగా ఒక 10 ఏళ్ల చిన్నారి ఏం చేస్తుంది? స్కూల్కు వెళ్తుంది, ఆటలు ఆడుతుంది, టీవీ చూస్తుంది. కానీ, ఇక్కడ మనం చెప్పబోయే చిన్నారి బోధనా శివానందన్ మాత్రం తన అద్భుతమైన చెస్ ఆటతో అదరగొడుతోంది. ఇటీవల జరిగిన 2025 బ్రిటిష్ చెస్ చాంపియన్షిప్లో, ఈ 10 ఏళ్ల చిన్నారి గ్రాండ్మాస్టర్ పీటర్ వెల్స్ (వయసు 60) ను ఓడించి చెస్ ప్రపంచానికి షాక్ ఇచ్చింది. దీంతో చరిత్రలో గ్రాండ్మాస్టర్ను ఓడించిన అత్యంత చిన్న వయస్కురాలిగా తన పేరు లిఖించుకుంది.



**చెస్ ఆట ఎలా మొదలైంది? :** భారత సంతతికి చెందిన బోధనాకు చెస్ పట్ల ఆసక్తి ఎలా వచ్చిందంటే, ఆమెకు 5 ఏళ్ల వయసులో ఒక చెస్ సెట్ బహుమతిగా లభించింది. అందులో తనకు క్వీన్స్ బాగా నచ్చాయంటా. అప్పటి నుంచే తన నాన్న సహకారంతో ఆట నేర్చుకున్నట్లు బోధనా తెలిపింది. దీంతోపాటు యూట్యూబ్ వీడియోలు చూసుకుంటూ నేర్చుకుంది. ఆ తర్వాత ఆమె స్థానిక టోర్నమెంట్లలో పాల్గొనడం ప్రారంభించింది. అలా ఆమె టాలెంట్ వెలుగులోకి వచ్చింది. ఆమె తల్లిదండ్రులు భారతదేశంలోని తమిళనాడు తిరుచిరాపల్లికి చెందిన వారు కాగా, ప్రస్తుతం లండన్?లో ఉంటున్నారు.

**ప్రపంచ రికార్డు బ్రేక్ :** ఆగస్ట్ 10, 2025న లివర్పూల్లో జరిగిన బ్రిటిష్ చెస్ చాంపియన్షిప్లో చివరి రౌండ్లో గ్రాండ్మాస్టర్ పీటర్ వెల్స్ను బోధనా ఓడించింది. ఆ రోజున ఆమె వయసు 10 సంవత్సరాలు, 5 నెలలు, 3 రోజులు. అంతకుముందు అమెరికన్ చెస్ ప్లేయర్ కారిస్సా యిప్ 2019లో 10 సంవత్సరాలు, 11 నెలలు, 20 రోజుల్లో ఒక గ్రాండ్మాస్టర్ను ఓడించింది. ఇప్పుడు బోధనా ఆ రికార్డును బ్రేక్ చేసింది.

**నేర్చుకోవడమే టార్గెట్ :** బోధనా చెస్ గేమ్ గురించి తన అభిప్రాయం చాలా స్పష్టంగా చెబుతుంది. నాకు గొప్ప ప్లేయర్లతో ఆడటం ఇష్టం. ఎందుకంటే వాళ్ల దగ్గరి నుంచి నేర్చుకోగలుగుతాను. ఓడినా సరే, వాళ్లు ఎలా ఆడుతున్నారో తెలుసుకుని నేనేం తప్పు చేశానో అర్థం చేసుకుంటానని తెలిపింది. ఇది తెలిసిన అనేక మంది ఇంత చిన్న వయసులో ఈ స్థాయి స్పష్టత, నైపుణ్యం ఉండటం నిజంగా గ్రేట్ అని మెచ్చుకుంటున్నారు.

suryachitramagazine@gmail.com

# సూర్య సినిమా

## 'పరదా' గ్రేట్ థియేట్రికల్ ఎక్స్ పీరియన్స్



సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్‌తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు ఆలోచన ఎప్పుడు మొదలైంది ?**

ఈ కథ ఆలోచన నాకు ఎప్పటినుంచో ఉంది. నేను దుల్కర్‌గారితో ఒక సినిమా చేయాలి. కానీ కొన్ని కారణాల వలన సినిమా కుదరలేదు. విజయ్‌గారు సినిమా బండి సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్. ఆయన ఒక కొత్త బ్యానర్ స్టార్ట్ చేయాలని అనుకున్నారు. అప్పుడు ఆయనకి పరదా కథ చెప్పాను. ఆయన చాలా ఎక్సైట్ అయ్యారు. అనుపమ గారికి ఈ కథ చెప్పాము. కథ వినగానే అనుపమ గారు చాలా ఎమోషనల్ అయ్యారు. ఇలాంటి సినిమా నేను చేయాలని అనుకుంటున్నాను అని చెప్పారు. తర్వాత దర్శన గారు సంగీత గారు ప్రాజెక్టులకు వచ్చారు. ఈ సినిమా కోసం చాలా వర్క్ చేసాము. దాదాపు మూడేళ్లు పట్టింది మనాలి, ధర్మశాల ఇలా ఎన్నో అద్భుతమైన లొకేషన్ లో వందమంది క్రూ తో కలిసి ఈ సినిమాని షూట్ చేశాము. గౌతమ్ మేనన్ గారు రాజేంద్రప్రసాద్ గారు, రాగ్ మయూర్ ఇలా చాలా పెద్ద కాన్వాస్ ఉంది. వరకు ఇది బాహుబలి లాంటి ప్రాజెక్టు. ఈ సినిమా చూస్తున్నప్పుడు మీకు ప్రతిసారి సర్ప్రైజ్ ఎలిమెంట్స్ వస్తూనే ఉంటాయి.

**రివ్యూస్ నచ్చితేనే సినిమాకి వెళ్ళమని చెప్పారు. అంత నమ్మకం ఏమిటి?**

సినిమాకి ఆడియన్స్ న్యాయ నిర్ణేతలు. రివ్యూస్ ఎలా వచ్చిన సరే వాటిని మేము యాక్సెప్ట్ చేస్తాము. సినిమాలో ఏముందో జెన్యూన్ గా అదే చెప్తారని నమ్ముతున్నాను. రివ్యూస్ చూసే థియేటర్స్ కి రండి. మాకు సినిమా మీద పూర్తి నమ్మకం ఉంది. సినిమా చూసినవారు నచ్చితే తప్పకుండా మీ రెస్పాన్స్ ని షేర్ చేయండి. ఎక్కడ గ్రీన్ మ్యాట్ వాడకుండా రియల్ లొకేషన్ లోకి వెళ్లి షూట్ చేసినసినిమా ఇది. ప్రేక్షకులకి గ్రేట్ థియేటర్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని ప్యాషన్ తో చేసిన సినిమా. ఈ సినిమా చూసి నేను విజువల్ గా పెద్ద సినిమాలు కూడా హ్యాండిల్ చేయగలనని నమ్మకాన్ని ప్రేక్షకులు కల్పిస్తే చాలా హ్యాపీగా ఫీలౌతాను.

**రాగ్ మయూర్ మీ లక్కీ చార్మ్ నా?**

నా మూడు సినిమాల్లో తను ఉన్నాడు. శుభం లో చాలా సర్ప్రైజ్ గా తన క్యారెక్టర్ కుదిరింది. పరదా లో కూడా తన క్యారెక్టర్ చాలా అద్భుతంగా ఉంటుంది.

**ట్రైలర్‌కి ఎలాంటి రెస్పాన్స్ వచ్చింది?**

ట్రైలర్‌కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ ఉంది. ఇండస్ట్రీలో ఉన్న దాదాపు అందరూ కూడా చాలా పాజిటివ్ గా రెస్పాన్స్ రెస్పాండ్ అవుతున్నారు. ప్రస్తుతానికి నాకు అన్ని వైపుల నుంచి చాలా పాజిటివ్ గా ఉంది.

**ఈ సినిమాలో ఇంకేదో క్యారెక్టర్ ని దాస్తున్నట్లుగా అనిపిస్తుంది?**

కచ్చితంగా దాస్తున్నాం అది మీరు సినిమాలోనే చూడాలి (నవ్వుతూ)

**పరదా ప్రమోషన్స్ని చాలా యూనిక్ గా చేస్తున్నారు.. ఈ ఆలోచన ఎవరిది ?**

ఈ సినిమాని కొత్తగా ప్రమోట్ చేయాలని ఆలోచన ఎప్పటినుంచో ఉండింది. అనుపమ థియేటర్స్ కి వెళ్లి పరదా వేసుకుని రీల్స్ చేసి రిలీజ్ చేయడం, అలాగే వైజాగ్ లో ర్యాలీ చేయడం ఇవన్నీ కూడా తన భుజాన వేసుకుని నడిపిస్తుంది. సినిమా మాకు అంత నమ్మకాన్ని ఇచ్చింది. చాలా మంచి సినిమా తీశాం. జనాల్లోకి తీసుకువెళ్తే కచ్చితంగా ఆదరిస్తారు అనే నమ్మకంతో ముందుకు వెళుతున్నాం. ఇందులో అనుపమని గొప్ప పెర్ఫార్మర్ గా చూస్తారు. ఇప్పటివరకు చూసిన అనుపమ వేరు ఈ సినిమాలో చూసే అనుపమ వేరు. ఇది సినిమా చూస్తున్నప్పుడు కళ్ళల్లో నీళ్లు తిరుగుతాయి. చాలా విషయాలు రిలేట్ అవుతారు. తెలుగులో ఈ సినిమా చాలా స్పెషల్ ఫిల్మ్ అవుతుందని నమ్మకం ఉంది.

## 'కిష్కిందపురి' మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ మిస్టీరియస్ అకల్ట్ థ్రిల్లర్ 'కిష్కిందపురి'లో పవర్ ఫుల్ ఎమోషనల్ అవతార్ లో కనిపించనున్నారు. సెప్టెంబర్ 12న విడుదలకు సిద్ధమవు తున్న ఈ చిత్రానికి కౌశిక్ పెగల్లపాటి దర్శకత్వం వహిం చారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం టీజర్ విడుదలైంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రిలీజ్ చేసిన ''కిష్కిందపురి' టీజర్ మిస్టీరి యస్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అదిరిపోయింది. మొదటి షాట్ నుంచే ఓ మిస్టరీ స్టార్ట్ అవుతుంది. ఒక వింటేజ్ మాన్షన్‌లోకి వెళ్లిన ఓ అమ్మాయి ఒక్కసారిగా అదృశ్యం అవుతుంది. ఇంతలో రేడియో నుంచి ఒక మెసేజ్ ప్రసారం చేస్తుంది. ఇది కథలో పారానార్మల్ ఎనర్జీతో పాటు డిఫ రెంట్ టైమ్‌లైన్స్‌ని ప్రజెంట్ చేసింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఇంటెన్స్ రోల్‌లో అదరగొట్టారు. అనుపమరమేశ్వరన్ ఆయన లవ్ ఇంటరెస్ట్‌గా కనిపించింది. టీజర్‌లో ఈ ఇద్దరి క్యారెక్టర్లను పరిచయం చేశారు. టెక్నికల్‌గా టీజర్ అద్భుతంగా వుంది. చిన్మయ్ సలస్కర్ కెమెరా వర్క్ ఓ సస్పెన్స్, హారర్‌ని ఎలివేట్ చేసింది. చైతన్ భరద్వాజ్ ఇచ్చిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ టీజర్‌ని మరో లెవల్‌కి తీసు కెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్‌గా మనీషా ఏ దత్, ఆర్ట్ డైరెక్టర్‌గా డి. శివ కామేష్, నిరంజన్ దేవరమనే దితర్, క్రియేటివ్ హెడ్ జి. కనిష్క, కో-రైటర్‌గా దరహాస్ పాలకోలు వర్క్ చేస్తున్నారు.



## 'కన్మణి'గా ఆకట్టుకుంటున్న ప్రియాంక అరుల్ మోహన్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులంతా ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రం 'ఓజీ'. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై డీవీవీ దానయ్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సుజీత్ దర్శకత్వం వహిస్తున్నారు. పవన్ కళ్యాణ్ ఓజాస్ గంభీరగా గ్యాంగ్‌స్టర్ అవతార్‌లో కనిపించనున్న ఈ చిత్రంలో ప్రియాంక అరుల్ మోహన్ కథానాయికగా నటిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'ఓజీ' సినిమా నుంచి ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్‌ను తాజాగా చిత్ర బృందం విడుదల చేసింది. ఈ చిత్రంలో ఆమె కన్మణిని పాత్రలో అలరించనున్నారు. 'ఓజీ' రూపంలో ఓ భారీ యాక్షన్ చిత్రాన్ని వెండితెరపై చూడబోతున్నామనే హామీని ఇప్పటిదాకా విడుదలైన ప్రచార చిత్రాలు ఇచ్చాయి. తాజాగా విడుదలైన ప్రియాంక మోహన్ ఫస్ట్ లుక్ మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఒక పోస్టర్ దయ, బలం, నిశ్శబ్దాన్ని ప్రదర్శి స్తోంది. మరో పోస్టర్ ప్రశాంతత మరియు గృహ వాతావరణాన్ని సూచిస్తుంది. ఇప్పటికే విడుదలైన పవన్ కళ్యాణ్ పాత్రకు సంబం ధించిన ప్రచార చిత్రాలకు అద్భుతమైన స్పందన లభించింది. ఇప్పుడు ప్రియాంక అరుల్ మోహన్ ఫస్ట్ లుక్ కూడా కట్టిపడే స్తోంది. సుజీత్ యొక్క విస్ఫోటన కథనానికి భావోద్వేగ లోతును, ఆకర్షణను పవన్ కళ్యాణ్ మరియు ప్రియాంక అరుల్ మోహన్ జోడిస్తున్నారు. ప్రతి తుఫానుకు అవసరమైన ప్రశాంతత ప్రియాంక మోహన్ పాత్ర అని నిర్మాతలు అభివర్ణించారు. ఇటీవల విడుదలైన 'ఓజీ' మొదటి గీతం 'ఫైర్ స్టార్మ్'కు విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతాన్ని విడుదల చేయడానికి నిర్మా తలు సన్నాహాలు చేస్తున్నారు. త్వరలో ప్రోమో విడుదల కానుంది.

## ఆడియన్స్ కు అద్భుతమైన థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది-మధు షాలిని

ప్రముఖ నటి మధు శాలిని ప్రెజెంటర్‌గా రూరల్ లవ్ స్టోరీ "కన్యా కుమారి" చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. రాడికల్ పిక్చర్స్ బ్యానర్‌పై సృజన్ అట్టాడ రచన, దర్శకత్వం, నిర్మాతగా రూపొందించిన ఈ చిత్రంలో గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ ప్రధాన పాత్రల్లో నటించారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం ఆగస్టు 27న వినాయక చవితి సందర్భంగా గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రెస్ మీట్ నిర్వహించారు. మధు షాలిని మాట్లాడుతూ.. అందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు. ఈ వేడుకకు విచ్చేసి మమ్మల్ని సపోర్ట్ చేసిన ప్రవీణ్ గారికి థాంక్యూ. కన్యాకుమారి టీజర్ చూడగానే నాకు చాలా నచ్చేసింది. గీత్ చాలా అద్భుతమైన క్యారెక్టర్ లో చాలా అందంగా కనిపించారు. సృజన్ తీసిన పుస్తక విమానం సినిమా నాకు చానా నచ్చిం.ది అలాంటి



కొత్త టాలెంట్‌ని సపోర్ట్ చేయాలనిపించింది. మీ అందరూ కూడా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను. మా అమ్మ న్నాన ప్రేమ వివాహం చేసుకున్నారు. వివాహం తర్వాత మా అమ్మ ఉన్నత విద్యల్ని అభ్యసించారు. ఒకరిని ఒకరు చాలా సపోర్ట్ చేసుకున్నారు. ఈ సినిమా చూసిన తర్వాత మా అమ్మానాన్న లవ్ స్టోరీ కూడా ఇలానే స్టార్ట్ అయ్యింటుందనిపించింది. ఇది ఈ సినిమాతో నా పర్సనల్ కనెక్షన్. సృజన్ చాలా కష్టపడి పాషన్ తో ఈ సినిమా చేశారు. ఈ సినిమాని బన్నీ వాసు గారికి చూపించబోతున్నాము. ఆయనకి నచ్చాలని కోరుకుంటున్నాము. ఆయన మాకు ఇచ్చిన ధైర్యం మర్చిపోలేము. ఈ సందర్భంగా ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు. వినాయక చవితి రోజు ఈ సినిమా ప్రేక్షకులు ముందుకు వస్తుంది. మరిన్ని బ్యూటిఫుల్ ఫిలిమ్స్‌తో మీ ముందుకు రావాలని ప్రయత్నిస్తున్నాను. మీ అందరికీ సపోర్ట్ కావాలి. థాంక్యు సో మచ్'.

## భీమవరం టాకీస్ 15 చిత్రాలు ప్రారంభం



భీమవరం టాకీస్ పతాకంపై ఇప్పటికే 114 చిత్రాలను నిర్మించి ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ... ప్రపంచ సినిమా చరిత్రలోనే కనీవినీ ఎరుగని రీతిలో ఒకేసారి 15 చిత్రాలకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్‌లోని సారథి స్టూడియోలో కిక్కిరిసిన సినీ అభిమానుల సమక్షంలో జరిగిన ఈ వేడుకకు తెలుగు చిత్ర పరిశ్రమకు చెందిన అతిరథమహారథులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మురళీమోహన్, రేలంగి నరసింహారావు, సుమన్, శ్రీకాంత్, జె.డి.చక్రవర్తి, తనికెళ్ళ భరణి, 30 ఇయర్స్ పృథ్వి, అజయ్ ఘోష్, సి.కళ్యాణ్, తమ్మారెడ్డి భరద్వాజ, తుమ్మల ప్రసన్నకుమార్, చదలవాడ శ్రీనివాసరావు, భరత్ భూషణ్, వల్లూరిపల్లి రమేష్ బాబు, దర్శకుల సంఘం అధ్యక్షుడు వీరశంకర్, ప్రముఖ రచయిత, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్, కె.ఎల్.స్టూడియో అధినేత కొంతం లక్ష్మణ్, గజల్ శ్రీనివాస్, చీకటి ప్రవీణ్, ఇమ్మడి రమేష్, వంశీ రామరాజు, కె.ధర్మారావు, శ్రీమతి గిడుగు కాంతి కృష్ణ తదితర దిగ్గజాలు హాజరై రామసత్యనారాయణను అభినందించారు.

## ట్రెండింగ్‌లో 'మోతెవరి లవ్ స్టోరీ'

ఇండియాలో బిగ్గెస్ట్ ఓటీటీ సంస్థగా జీ5 టీం ప్రేక్షకులకు అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్‌ను ఇస్తోంది. తెలుగులో వరుసగా సిరీస్‌లు, సినిమాలు అందిస్తూ ఆడియెన్స్‌ను ఆశ్చర్యపరుస్తోంది. ఈక్రమంలో రీసెంట్‌గానే 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ జీ5 తన ప్రేక్షకుల్ని మెప్పించింది. ఇక ఇలాంటి అంతులేని వినోదాన్ని నెలకు కేవలం రూ.99 ల ప్లాన్‌తో వీక్షకులు



డాల్బీ అట్మాస్ ఆడియోతో 4కె నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు 2 డివైస్ లో ఆస్వాదించవచ్చు. ఈ అద్భుతమైన ఆఫర్‌ను తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం ఆడియెన్స్‌కు జీ5 ఇస్తోంది. భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా జీ5 దూసుకుపోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో జీ5 ప్రస్తుతం దుమ్ములేపేస్తోంది. ఇక జీ5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది. ఈ క్రమంలో జీ5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది.

## 'ఫైటర్ శివ' టీజర్ విడుదల

కౌండిన్య ప్రొడక్షన్స్, అరుణ గిరి ఆర్ట్స్ బ్యానర్ల మీద ఉన్నం రమేష్, నర్సింహ గౌడ్ నిర్మించిన చిత్రం 'ఫైటర్ శివ'. ప్రభాస్ నిమ్మల దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో మణికాంత్, ఐరా బన్సాల్ జంటగా నటించారు. ఈ మూవీలో సునీల్, వికాస్ వశిష్ట వంటి వారు కీలక పాత్రలను పోషించారు. ఈ క్రమంలో శనివారం (ఆగస్ట్ 16) నాడు 'ఫైటర్ శివ' టీజర్‌ను లాంచ్ చేశారు. ఈ టీజర్‌ను ప్రముఖ నిర్మాత అశ్వనీదత్ రిలీజ్ చేశారు. 'యముడుకి పోలీస్ ఉద్యోగం దొరికితే ఎలా ఉంటుందో చూపిస్తా..', 'నేను పవన్ కళ్యాణ్ లెక్క.. గెలిచే వరకు పోరాడుతా' వంటి పవర్ ఫుల్



డైలాగ్స్‌తో 'ఫైటర్ శివ' టీజర్‌ను అద్భుతంగా కట్ చేశారు. ఈ 'ఫైటర్ శివ' టీజర్‌ను గమనిస్తే ఫుల్ యాక్షన్ ఓరియెంటెడ్ మాస్ కమర్షియల్ సినిమాని చూడబోతోన్నామని అర్థం అవుతోంది. టీజర్ లాంచ్ అనంతరం.. హీరో మణికాంత్ మాట్లాడుతూ .. 'నన్ను హీరోని చేయాలని ఈ 'ఫైటర్ శివ' కోసం మా నాన్న గారు చాలా కష్టపడ్డారు. పెట్టిన ప్రతీ రూపాయిని వడ్డీతో సహా ఇండస్ట్రీ నుంచి తీసుకు వెళ్తాను. ఈ ప్రయాణం అంత సులభంగా జరగలేదు. మధ్యలో ఇరుక్కుపోయిన మమ్మల్ని రమేష్ గారు ఒడ్డుకు తీసుకు వచ్చారు. ప్రభాస్ గారికి కమర్షియల్ చిత్రాలంటేనే చాలా ఇష్టం. ఇందులోని ప్రతీ డైలాగ్ అద్భుతంగా ఉంటుంది. మా విశ్వ గారు సినిమా కోసం చాలా కష్టపడ్డారు. సురేందర్ ప్రతీ ఫ్రేమ్ అద్భుతమనే చెప్పాలి. గౌతమ్ ఇచ్చిన సంగీతం అందరినీ ఆకట్టుకుం టుంది. 'ఫైటర్ శివ' అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది' అని అన్నారు. దర్శకుడు ప్రభాస్ నిమ్మల మాట్లాడుతూ .. ' అశ్వనీదత్, సంపత్ నంది గారి వల్లే ఈ 'ఫైటర్ శివ' ఇక్కడి వరకు వచ్చింది. మా మూవీ పోస్టర్‌ను సంపత్ నంది గారు, టీజర్‌ను అశ్వనీదత్ గారు రిలీజ్ చేసినందుకు థాంక్స్. నేను ఇప్పుడు చిన్న సినిమా తీస్తున్నాను కావొచ్చు.. భవిష్యత్తులో మాత్రం నేను పెద్ద దర్శకుడిని అవుతాను.

## ఫ్రెండ్లీ ఘోస్ట్ ఫస్ట్ లుక్

సుచిన్ సినిమాస్ లిమిటెడ్ బ్యానర్ పై మాస్టర్ జియాన్స్ సమర్పణలో సత్యం రాజేష్ , రియా సచ్చదేవ్ ప్రధాన పాత్రలుగా తెరకెక్కుతున్న చిత్రం ఫ్రెండ్లీ ఘోస్ట్. సస్పెన్స్ తో పాటు కామిడికి పెద్ద పీట వేస్తూ దర్శకుడు జి.మధు సూధన్ రెడ్డి ఈ సినిమాను రూపొందించారు. ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ ను హీరో మంచు మనోజ్ విడుదల చేశారు, ఈ సందర్భంగా మంచు మనోజ్ మాట్లాడుతూ... "మంచి కాన్సెప్ట్ తో అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరించే విధంగా ఫ్రెండ్లీ ఘోస్ట్ సినిమా త్వరలో థియేటర్స్ లో రాబోతోంది. ఈ సినిమా విజయం సాధించి హీరో రాజేష్ కు నిర్మాత విశ్వనాథ్ గారికి, డైరెక్టర్ జి.మధు సూధన్ రెడ్డి గారికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నా" అన్నారు. భీమ్స్ సంగీతం అందించిన ఈ సినిమాలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు ముఖ్య పాత్రలో నటించారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ సినిమా నుండి సాంగ్స్, టీజర్, ట్రైలర్ త్వరలో రాబోతున్నాయి. ఆడియన్స్ కు తప్పకుండా ఫ్రెండ్లీ ఘోస్ట్ సినిమాను ఆదరిస్తారని నమ్మకం ఉందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.